సాహితీ ...
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
7-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 127, పేజీలు : 10+4 వెల : 6.50

సచిన్ పైలట్ కొత్తపార్టీకి సిద్ధం?
ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ స్థావరాలపై ఎన్‌ఐఎ దాడులు
5లో


సురినామ్ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్ నుంచి అవార్డు అందుకుంటున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ పురస్కారం

### అత్యున్నత 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్ ది చైన్ ఆఫ్‌ది ఎల్లోస్టార్'ను ప్రదానం చేసిన ఆ దేశ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్

**పరామరిబో,జూన్ 6:** మూడురోజులపర్యటనకుగాను సూరినేమ్ దేశంలో ఉన్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించారు. ఆదేశ అత్యుతన్న పురస్కారం 'గ్రాండ్ ఆర్డర్ ఆఫ్‌ది చెయిన్ ఆఫ్‌ది ఎల్లో స్టార్' పురస్కారం ప్రకటించారు. రాష్ట్రపతి ముర్ము ఈ అవార్డు తనకు లభించడం తనకు లభించిన గొప్ప గౌరవమని, సురినామ్ ప్రజలకు తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారం కేవలం నాకు మాత్రమే కాదని భారత్‌లోని 140 కోట్ల ప్రజలకు లభించిన గౌరవమని ఆమె అన్నారు. భారతీయ సునినామీలకు ఈ అవార్డును అంకితంచేస్తున్నట్లు తెలిపారు. రెండుదేశాలమధ్య ఉన్నతస్థాయి సంబంధాలు నెలకొల్పేందుకు ఈ వర్గం పౌరులు విశేష కృషి ≫2

## డిసెంబర్‌లోగా 'డయాఫ్రం వాల్'

### పోలవరం సత్వరపూర్తికి చర్యలు
### ప్రాజెక్టు తొలిదశ నిధుల విడుదలకు కేంద్రం అంగీకారం
### 48 గేట్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు
### నిర్వాసితుల తరలింపునకు చర్యలు
### ప్రాజెక్టును సందర్శించిన సిఎం జగన్


మంగళవారం పోలవరం ప్రాజెక్టును సందర్శించిన సిఎం జగన్. చిత్రంలో మంత్రులు అంబటి,వేణుగోపాలకృష్ణ తదితరులు

**పోలవరం, జూన్ 6 ప్రభాతవార్త:** దెబ్బతిన్న డయాఫ్రం వాల్ త్వరతగతిన పూర్తిచేయడం వలన మెయిన్ డ్యాం పనులు చురుగ్గా కొనసాగించడానికి అవకాశం ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పోలవరం భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ఉదయం 10.30గంటలకు హెలికాప్టర్‌లో చేరుకున్నారు. అక్కడ నుండి స్పిల్ వే, స్పిల్ ఛానల్,ఎగువ, దిగువ కాపర్ డ్యాం, ధయాఫ్రమ్ వాల్‌కు చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు కార్యలయంలో ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. అనంతరం ప్రాజెక్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్ని పూర్తిస్థాయిలో రాబట్టుకోవడంతో పాటు వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ సీజన్లో డయాఫ్రమ్ వాల్ పనులు డిసెంబర్ నాటికి పూర్తి చెయ్యడానికి కార్యాచరణతో ముందుకు వెళ్లామని ముఖ్యమంత్రికి చెప్పారు. పోలవరం తొలిదశను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను ఇచ్చేందుకు కేంద్రం అంగీకారం తెలిపిందని అధికారులు అయనకు తెలిపారు. 12,911.15 కోట్లు ఇచ్చేందుకు ఆమోదం తెలుపుతూ కేంద్ర ఆర్థిక శాఖమెమోరాండం కేంద్రజలవనురులశాఖ వెల్లడించిందని చెప్పారు. ముఖ్యమంత్రి కేద్ర ప్రభుత్వంతో నిరంతరాయంగా సంప్రదింపులు చర్చలు జరపడంవలన ఇది సాధ్యమైందన్నారు. గైడ్‌వాల్‌లో చిన్న సమస్యను విపత్తుమాదిరిగా చూపిస్తున్నారని, ప్రాజెక్టులో ఇలాంటివి సహజంగా వస్తాయన్నారు. వాటిని గమనించుకుంటూ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు సాగుతాం అన్నారు. ప్రాజెక్టులో ఇలాంటి ఒక చిన్న సమస్యను విపత్తుగా చూపించే దౌర్భాగ్యమైన మీడియా మన రాష్ట్రంలో ఉందన్నారు. ఎర్త్‌కమ్ రాక్ ఫిల్ డ్యామ్ నిర్మాణానికి కీలకమైన డయాఫ్రంవాల్ దారుణంగా దెబ్బతింది. దీని వల్ల ప్రాజెక్టు ఆలస్యంకావడమే కాదా, దీని వల్ల 2000 వేల కోట్లు ఖర్చు అవ్వడంలేదా ఇది కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టులో స్పిల్‌వే కాంక్రీట్ పూర్తి, 48 గేట్లు పూర్తి స్థాయిలో పెట్టారు. రివర్ సూయిజ్ గేట్లు ఎగువ, దిగువ కాపర్ డ్యాం, పవర్ హౌస్‌లో సొరంగాలు తవ్వకం, అప్రోచ్ ఛానల్ దాదాపు పూర్తి, ఈసీ ఆర్‌ఎఫ్ డ్యాంలో దెబ్బతిన్న గ్యాప్ 1 ప్రాంతంలో ఇసుక నింపు కార్యక్రమం పూర్తి, ఆప్రాంతంలో వైబ్రో కాంపాక్షన్, ఈసీ ఆర్ ఎఫ్ గ్యాప్ 2 ప్రాంతంలో ఇసుక రవణా పూర్తిగా జరిగాయని తెలిపారు. నిర్వాసిత కుటుంబాల్లో 1258 కుటుంబాలను ఇప్పటికే తరలించామని అధికారులు సీఎంకు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్వాసిత కుటుంబాలకు ఏర్పాటు చేసిన పునరావాస కాలనీల్లో సామాజిక సౌకర్యాల ≫2

## సంక్షేమం అందరి సొంతం

### ఆయా పథకాల అమలుపై కలెక్టర్లు, ఆర్డీఓల పర్యవేక్షణ ఉండాలి: సిఎం జగన్

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్లు. ఆర్డీవోలు. తహసీల్దార్, గ్రామ సచివాలయ సిబ్బంది కచ్చితంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పథకాలు లబ్దిదారులకు అందుతున్నది, లేదనే అంశంపై ఎప్పటికప్పుడు తనకు నివేదికలు ఉండాలంటున్నారు. పథకాలు ప్రయోజనం ఎంత వరకు లబ్దిదారులకు లభిస్తోందనే దానిపై సమాచారం అందివ్వాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా లభించిన వివరాలను అనుసరించి సంక్షేమ పథకాల అమలు విషయంలో అధికారులతో సీఎం జగన్మోహనరెడ్డి సమీక్షలు నిర్వహిస్తున్నారు. అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. కేంద్రం నుంచి వచ్చిన డబ్బుకన్నా రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి అధికంగా ఖర్చు చేసామన్నారు. నిధులకు ఇబ్బంది లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులపైన కుడా దృష్టి పెడుతున్నామన్నారు. కలెక్టర్లు ఈ పనులపై దృష్టి పెట్టాలన్నారు. రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు. సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు. విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలుచేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. గ్రామ సచివాలయాలు రైతుభరోసా కేంద్రాలు, విలేజీ క్లినిక్కులు, బీఎంసీయూలు, డిజిటల్ లైబ్రరీలు పనులు చురుగ్గా సాగాలన్నారు. ఈ నిర్మాణ పనులు ఉపాధి హామీ పరిధిలో జరగాలన్నారు. గత ప్రభుత్వం ఉపాధి పథకం పరిధిలో బిల్లులు బకాయిలు పెట్టిందన్నారు. వాటిని మన ప్రభుత్వం ఇవాల్సి వస్తోందన్నారు. అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ. క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు, రాష్ట్రంలో అన్ని బోధనాస్పత్రు(టీచింగ్ హాస్పిటల్స్)లో పిల్లల వైద్యచికిత్సను అందించేందుకు ప్రత్యేకంగా వార్డులు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. పిల్లలకు అత్యుత్తమ వైద్యం అందించే విధంగా వాటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జాతీయ ప్రమాణాలను అనుసరించి పీడియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ వైద్యకేంద్రాలను పరిశీలించి అవకాశం ఉన్న చోట పిల్లలకు చికిత్సను అందించాలన్నారు. థర్డ్‌వేవ్ వచ్చినా రాకున్నా వస్తుందనుకునే మందులను ముందే తెచ్చుకోవాలన్నారు. అప్పటికప్పుడు మందులు కావాలంటే దొరకవన్నారు. ముందుగానే కావాల్సిన నాణ్యమైన మందులను తెచ్చుకోవాలన్నారు. డాక్టర్లను గుర్తించాలన్నారు, అవసరమైతే వారిని రిక్రూట్ చేయించాలన్నారు. జిల్లా కలెక్టర్లు, సంబంధిత జాయింట్ కలెక్టర్లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణను కలిగివుండాలన్నారు. ఇవన్ని సక్రమంగా చేసుకుని ముందుకు వెళ్తే, మనం ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోగలమన్నారు. అందుకు సన్నద్ధంగా ఉంటామనే దీమా, ఆత్మవిశ్వాసంతో ఉండాలనాన్నరు. పిల్లలకు వైద్యం అందించాల్సిన ఆస్పత్రులను ముందుగానే ఎంపానల్ కోసం గుర్తించాలన్నారు. ప్రైవేటు టీచింగ్ ఆస్పత్రులకు కుడా థర్డ్‌వేవ్‌పై సమాచారం ఇచ్చి సనన్ధం చేయాలన్నారు. ఆస్పత్రుల వారిగా ఏర్పాటు చేయదలిచిన ఆక్సీజన జనరేషన్ ప్లాంట్లపై కుడా దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. వీటికి సంబంధించి జరుగుతున్న పనులపై తనకు ఎప్పటికప్పుడు నివేదించాలన్నారు. ప్రతి నెల చివరి శుక్ర, శనివారాలు ≫2


నుజ్జు నుజ్జు అయిన తుఫాన్ వ్యాను

## కర్ణాటకలో ఘోర ప్రమాదం

### ఐదుగురు నంద్యాల వాసుల దుర్మరణం

**వెలుగోడు,జూన్ 6,ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాలో మంగళవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా వాసులు అయిదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 13 మందికి తీవ్రగాయాలు కాగా అందులో ఇద్దరి పరిస్థితి విష మంగా ఉంది. నంద్యాల జిల్లా వెలుగోడు, బండిఆత్మకూరు మండలాలకు చెందిన రెండు కుటుంబాల వారు కర్ణాటక రాష్ట్రంలోని కలుబుగిరి దర్గాలో జరిగే ఉరుసుకు సోమవారం సాయంత్రం తుఫాన్‌జీపులో బయలుదేరారు. మంగళవారం తెల్లవారుజామున నిలబడి ఉన్న లారీని ఢీకొనడడంతో జీపులో ఉన్న మునీం(40), న్యాయమతున్(40), రమిజాబీ ≫2

## ఒడిశా ఘటనపై రంగంలోకి సిబిఐ

### రైలు ప్రమాదం వెనుక కుట్ర కోణంపై దర్యాప్తు


ఒడిశాలోని బాలాసోర్ ప్రాంతంలో జరిగిన ప్రమాద ఘటన దృశ్యం(ఫైల్)

**భువనేశ్వర్, జూన్ 6:** యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ మొదలుపెట్టింది. మంగళవారం ఉదయం 10 మంది సిబిఐ అధికారుల బృందం బాలాసోర్‌లోని ప్రమాదస్థలికి చేరుకుంది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి ఘటనకు గల కారణాలపై దర్యాప్తు ప్రారంభించింది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, వాంగ్మూలాలను సిబిఐ పరిశీలించింది. రైలు దుర్ఘటనపై ఒడిశా పోలీసులు ఇప్పటికే కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. కాగా ఈ ఘటనలో కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు వ్యక్తమైన విషయం విదితమే. రైళ్లు సురక్షితంగా నడవడంలో అత్యంత కీలకమైన 'ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థ'లో మార్పులు చేయడం వల్లే ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లు రైల్వే శాఖ ప్రాథమిక నివేదికలో వెల్లడించింది. అయితే ఇది ఉద్దేశపూర్వకమేనా? ప్రమాదం వెనుక కుట్ర ఏమైనా ఉందా? అనే ప్రశ్నలు తలెత్తాయి. విధ్వంసక చర్యకు పాల్పడేందుకే కొందరు వ్యక్తులు ఇంటర్‌లాకింగ్ వ్యవస్థలో మార్పు చేసి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఎవరో వ్యవస్థలో జోక్యం చేసుకోనిదే మెయిన్‌లైన్‌కు ఖాయం ≫2

## పవన్ వారాహి యాత్ర 14 నుంచి ప్రారంభం

### వచ్చే ఎన్నికల్లో జగన్‌ను గద్దె దించుతాం: నాదెండ్ల



**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ పార్టీ కనుమరుగు కావడం తథ్యమని జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేసారు. తమ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వారాహిపై యాత్ర ప్రారంభిస్తున్నారంటేనే వైకాంగ్రెస్ నేతల్లో కలవరం ప్రారంభమైందన్నారు. డబ్బుల కోసం పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించారని ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ వారాహి యాత్రను జూన్14వ తేదిన కత్తిపూడి జంక్షన్ నుంచి ప్రారంభిస్తారని స్పష్టం చేసారు. అన్నవరం సత్యదేవుని సన్నిదిలో పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పత్తిపాడు నుంచి పర్యటన మొదలుపెడతామని చెప్పారు. ఇప్పటికే తాము కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పత్రాలను ఆవిష్కరించామన్నారు. ఒక్కో నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ వారాహి యాత్ర రెండు రోజుల పాటు జరుగుతుందన్నారు. ఈ యాత్రలో పవన్ కల్యాణ్ అన్ని వర్గాల ప్రజలను కలిసేలా ప్రణాళిక రచించినటు వెల్లడించారు. ఒక్కో నియోజకవర్గంలో రెండు రోజుల పాటు పవన్ వారాహి యాత్ర కొనసాగనుందన్నారు. ప్రతి రోజు ఉదయం బస చేసిన ప్రాంతంలో స్థానిక సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు. వీటి పరిష్కారానికి అక్కడి నుంచే ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేస్తారన్నారు. ప్రతి నియోజకవర్గంలోను జనవాణి కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. గతంలో రెండు వేలు అర్జీలను తాము అధికారులకు పంపామన్నారు. మేధావి వర్గంతో సమావేశాలు ఉంటాయన్నారు. ఈ యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్, వైసీపీ పాలనలో జరుగుతున్న అరాచకాలను, ప్రజలకు జరిగిన నష్టాలను తెలియచేస్తారని నాదెండ్ల మనోహర్ తెలిపారు. పోలవరం ప్రాజెక్టు జగనన్న పాపం పథకంగా మారిందని ఆరోపించారు. కేంద్రం రూ.17,140 కోట్లు నిధులను ఎత్తుతగ్గింపు ప్రతిపాదికన మాత్రమే విడుదల చేసిందని తెలిపారు. సీఎం జగన్ ఇప్పుడే హడావిడిగా పోలవరం పర్యటనకు ఎందుకు వెళ్తున్నారో చెప్పాలనే డిమాండ్ చేసారు. 14 వేల మంది నిర్వాసితులకు ఏ విధంగా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. రిటైనింగ్ వాల్ డ్యామేజీకి కారణం ఏమిటని అన్నారు. అవినీతా, నాణ్యతాలోపమా? అని నాదెం ≫2

## నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులు

### బెజవాడలో ఆందోళన చేపట్టిన విద్యార్థినులు
### కేసు నమోదు చేసిన టు టౌన్ పోలీసులు

**విజయవాడ క్రైం,జూన్ 6,ప్రభాతవార్త:** కళాశాల ప్రిన్సిపాల్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడంటూ నర్సింగ్ విద్యార్థినులు తమకున్యాయం చేయాలని డిమాండుతో రోడ్డుపై బైఠాయించారు. నిందితునిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. దీంతో టు టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వారి నుండి వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ పారా మెడికల్ అండ్ అలైడ్ హెల్త్ సైన్సెన్ ≫2

## 'నైరుతి' మరింత జాప్యం

### 15 తర్వాతే రుతు పవనాల రాక

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** దేశంలోకి నైరుతి రుతుపవనాల రాక మరింత జాప్యం కానుంది. వాతావరణ మార్పుల కారణంగా జూన్ మొదటి వారం అయినా రుతుపవనాలు ఇంత వరకూ కేరళను తాక లేదు. అండమాన్ సమీపంలోనే సముద్రంపై నిలకడగా నిలిచిపోయాయి. అండమాన్ నికోబార్ దీవులను దాటి ప్రస్తుతం బంగాళాఖాతంలో కొంత మేర ముందుకు వచ్చిన నైరుతి రుతుపవాలు అక్కడే ఆగిపోయాయి. అరేబియా సముద్రంలో లక్షల దీవులను తాకిన అవి ముందుకు జరగడం లేదు. గత సంవత్సరం జూన్ 1వ తేదీన కేరళను తాకి వర్షాలు మొదలైనా ఈ ఏడాది ఆ తేదీకి కనీసం శ్రీలంకను కూడా దాటలేదని చెబుతుననఖనరు. ఎల్‌నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల రాక ఆలస్యం అవుతోందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మరో మూడు రోజుల తర్వాతే కేరళ తీరాన్ని నైరుతి రుతుపవనాలు తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. దీంతో తెలంగాణలోకి ఈ నెల 15వ తేదీ తర్వాతే నైరుతి పలుకరించనుందని, అప్పటి వరకూ వర్షాలు పడే అవకాశాలు కన్పించడం లేదని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా రుతుపవనాల ఆలస్యంతో దేశంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ సంవత్సరం వానాకాలంలో వర్షపాతం 5 శాతం వరకూ తగ్గే అవవకాశాలు కన్పిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. రుతుపవనాల మదగమనానికి ఎల్‌నినో ప్రభావం ఉండొచ్చని అంచనా వేస్తోంది. పసిఫిక్ మహా సముద్రంలోని పెరు, ఈక్వెడార్‌ల సముద్ర జలాలు సాధారనం కన్నా 7 డిగ్రీలు అదనంగా వేడెక్కి వీచే గాలుల్లో ఒత్తిడి అత్యధికమైందని తెలిపింది. దీని ప్రభావం భారత్ సమీపసముద్రజలాలపైనా పడుతోందని ≫2

## రాష్ట్ర ప్రభుత్వానికి మరో రూ.3 వేల కోట్ల అప్పు

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మరో సారి అప్పును తీసుకుని వచ్చింది. తాజాగా రూ.3వేల కోట్లు రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చింది. ఈ మొత్తాన్ని వచ్చే 20 యేళ్ళ పాటు వివిధ వడ్డీ శాతాలతో చెల్లించనుంది. ఎఫ్‌బిఆర్‌బీఎం పరిమితిలో కేవలం 65 రోజుల వ్యవధిలోనే రూ.18,500కోట్లునే ఏపీ ప్రభుత్వం అప్పుగా తీసుకోవడం గమనించదగిన అంశంగా గుర్తించాలి. ప్రభుత్వం తాజాగా తీసుకుని వచ్చిన రూ.3వేల కోట్లతో రూ.1000 కోట్లును 14 సంవత్సరాలకు 7.36శాతం వడ్డీతో, మరో రూ.500కోట్లను 19 సంవత్సరాలకు 7.33 శాతం వడ్డీతో చెల్లించనున్నది. మరో వైపు రాష్ట్రంలో నేటికి ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లు పూర్తి స్థాయిలో పడని పరిస్థితి. ఈ రూ.3వేల కోట్లు ఖజనాలో జమ అయితే పూర్తి స్థాయిలో వేతనాలు, పెన్షన్లు చెల్లించే అవకాశం ఉందని తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇటీవల రెవెన్యూలోటు బకాయిలను రూ.10వేల కోట్లు కేటాయించింది. ఈ విషయంలో సిఎం జగన్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అమిత్‌షాలను కలుసుకుని, నిధుల విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## 'ఆదిపురుష్' ప్రిరిలీజ్‌లో గందరగోళం
3లో



మంగళవారం పోలవరం ప్రాజెక్టు వద్ద ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న సీఎం జగన్

# డిసెంబర్‌లోగా 'డయాఫ్రం వాల్'

≫ ల్నీ కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం నిర్వాసితులను తరలించాలని తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలవరం మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలని సీఎం ఆదేశించారు. పోలవరంలో మంచి బ్రిడ్జిని నిర్మించాలన్నారు. పర్యాటకులు ఉండేందుకు మంచి సదుపాయాలతో అక్కడ హోటళ్లను ఏర్పాటు కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, కార్మూరి నాగేశ్వరరావు, తెల్లం బాలరాజు, ఆళ్లనాని, తలారి వెంకట్రావు, రాజా ఎలిజా, నాగులపల్లి ధనలక్ష్మి, వాసుదేవరావు, కొణగిరి శ్రీధర్, మర్గాని భరత్, ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉన్నారు.

# రాష్ట్రపతి ముర్ముకు సురినామ్ పురస్కారం

≫ చేసారన్నారు. సురినామ్ దేశానికి భారత్ ఓవర్సీస్ సిటిజెన్‌షిప్ ఆఫ్ ఇండియా అర్హత నిబంధనలు సడలించిందని, ఒకప్పటి కార్మికుల నాల్గవతరం నుంచి ఆరో తరం వరకూ కార్డును పొందేవిధంగా పొడిగించిందని రాష్ట్రపతి అన్నారు. సురినామ్ అధ్యక్షుడు చంద్రికా పెర్సాద్ సంతోఖీని కలిసి చర్చలు జరిపారు. రెండువైపుల ప్రతినిధిబృందం చర్చలు కూడా నడిచాయి. భారత్ సురినామ్ దేశాలమధ్య భావసారూప్యత ఎక్కువ ఉందని, ఈదేశ పర్యటన తాను స్వస్థలంలో ఉన్నట్లుగా ఉందని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఈసందర్భంగా సురినామ్ ప్రధాన చంద్రప్రసాద్ మాట్లాడుతూ భారత సంస్కృతి సాంప్రదాయాలకుఉన్న సురినామ్‌లో రాష్ట్రపతి పర్యటనను వేడుకగా నిర్వహించుకుంటున్నామన్నారు. రెండుదేశాలమధ్య ఒకే తరహా సంస్కృతి సాంప్రదాయాలుండటమే ఇందుకు కారణమని సంతోఖీ చెప్పారు.

# ఒడిశా ఘటనపై రంగంలోకి సిబిఐ

≫ చేసిన రూటును లాప్ లైనుకు మార్చడం సాధ్యంకాదని రైల్వే అధికారి ఒకరు తెల్పి చెప్పారు. అం దుకే సిబిఐ దర్యాప్తునకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. సిబిఐ దర్యాప్తు తర్వాతే అసలు వాస్తవాలు బయటకు రానున్నట్లు ఆయన తెలిపారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 278కి పెరిగినట్లు ఒడిశా ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో సగానికి పైగా మృతదేహాలను గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించగా, ఇంకా 101 మృతదేహాలు ఎవరివనేది తెలియరాలేదు. ఈ మృతదేహాలను గుర్తించేందుకు వారి బంధువులెవరూ రావట్లేదు. దీంతో మృతదేహాలను భద్రపరచడం అధికారులకు, ఆసుపత్రి వర్గాలకు సవాలుగా మారింది. ఈ నేపథ్యంలో మృతదేహాలను గుర్తించేందుకు ఒడిశా ప్రభుత్వంతో కలిసి భారతీయ రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మృతుల ఫొటోలను ప్రత్యేక వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఆ వెబ్‌సైట్‌ల ద్వారా తమ వారి ఆచూకీ గుర్తించవచ్చుని భారతీయ రైల్వే ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# సంక్షేమం అందరి సొంతం

≫ సిటిజన్ అవుట్‌రీచ్ కార్యక్రమం జరుగుతుందన్నారు, అధికారులు క్షేత్ర స్థాయి పర్యటన విషయంలో కచ్చితంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు. పేదల ఇళ్ల నిర్మాణ పురోగతితో సహా ఆయా పథకాలకు సంబంధించి గత నివేదికలతో ఆయన తాజా నివేదికలను బేరీజు వేస్తున్నారు. పనులు వేగవంతంగా జరగాలని ఆదేశిస్తున్నారు, ఇళ్లకోసం, నివేశన స్థలాల కోసం దాఖలయ్యే ప్రతి అర్జీని పరిష్కరించేందుకు అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కరించే క్రమంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. గ్రామసచివాలయ వ్యవస్థ మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన కలిగిఉండాలన్నారు. ఇళ్ల నిర్మాణం వేగవంతంగా జరిపించాలన్నారు. ఇప్పటికే బిలో బేస్‌మెంట్ లెవల్ ఇళ్లను ఆ పై స్థాయికి తీసుకుని వచ్చే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు వారానికి ఒక పర్యాయం ఇళ్ల నిర్మాణంపై సమీక్ష చేయాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తే నే అక్కడి సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికీ ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెల్లల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. అప్పటికే ఆ స్కీం సంపూర్ణంగా ముగిసినట్లు అవుతుందన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లో ఇంటి పట్టా అందాలన్నారు. నిర్ణీత సమయంలోగా ఇంటిపట్టా అందించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. దరఖాస్తు చేసిన 90 రోజుల్లోగా ఇంటి పట్టా అందించాలన్నారు. ఇది ప్రభుత్వ కృతనిశ్చయంగా వెల్లడించారు. ఈ విషయంలో అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలన్నారు. పట్టణాల్లో తక్కువ ధరకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళ కేటాయిస్తున్నామన్నారు. ఇందుకోసం పట్టణాలు నగరాల్లో 100 నుంచి 150 ఎకరాల స్థలం సేకరించాలన్నారు. ఒకే కుటుంబానికి ఒక ప్లాటు వంతున ఎంఐజీ -1లో 150 గజాలు, ఎంఐజీ-2లో 200గజాలు, ఎంఐజీ-3లో 240 గజాలు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయాలు, కాల్ సెంటర్లు, వెబ్ అప్లికేషన్, మొబైల్ యాప్, ప్రజా దర్బార్ల ద్వారాగాని వినతులు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. వెబ్‌లింకు ద్వారా 1902 కాల్‌సెంటర్ లేని పక్షంలో గ్రామ సచివాలయాల ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. నవరత్నాల్లో ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. నవరత్న పథకాల సోషల్ ఆడిట్ సమయంలోనే అర్హులైన వారి పేర్లు రాలేదని గుర్తించిన వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అయినప్పటికీ ఏవరైనా అర్హులు మిగిలిపోతే పథకం అమలు చేసిన తేది నుంచి నెల రోజుల పాటు వారు దరఖాస్తును చేసుకునే అవకాశం ఇవ్వాలన్నారు. తరువాత నెల్లో వెరిఫికేషన్ చేయాలన్నారు. వాటిని వెంటనే పరిష్కరించి, మూడు నెల్లల్లో వారికి నిధుల విడుదల చేయాలన్నారు. ఇళ్ళ స్థలాల కేటాయింపు, ఇళ్ల నిర్మాణం ఒక నిరంతర ప్రక్రియగా జరగాలన్నారు. నాడు, నేడు పనులకు సంబంధించి నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దేశించిన లక్ష్యంలోగా పనులు పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ లోగాని, ఇతరత్రా ఏ విషయంలోనైనా సమస్యలు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అప్పటికప్పుడు వాటిని పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుందామన్నారు..

# 'నైరుతి' మరింత జాప్యం

≫ పేర్కొంది. గత మూడు సంవత్సరాలుగా భారత దేశంలోకి రుతుపవనాలు నిర్ణీత తేదీల్లో జూన్ తొలి వారంలోనే దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో రుతుపవనాలు విస్తరణతో తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు పడుతుంటాయి. అయితే ఈ ఏడాది రెండు రాష్ట్రాల్లో ఎండలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. తెలంగాణలోని పలు జిల్లాల్లోనూ వర్షాల పరిస్థితి ఈ ఏడాది సమస్యాత్మకం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి.

తెలంగాణలో జూన్ మొదటి వారంలో ఇలా వడగాలులు వీయడం అత్యంత అరుదని వాతావరణ విభాగం అధికారులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది వానాకాలం ఒకింత జాప్యం అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని అంచనా వేసింది.



మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ అయిన జర్మన్ మంత్రి బోరిస్ పిస్టోరియస్

# నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వేధింపులు

≫ ఉంది. సదరు కళాశాలకు వైఎస్ఆర్ జిల్లా బద్వేలుకు చెందిన బసిరెడ్డి రవీంద్రరెడ్డి ప్రిన్సిపాల్-చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఇందులో భద్రాచలం, తిరువూరు, విస్సన్నపేట, నూజివీడుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన 80కి పైగా విద్యార్థినులు నర్సింగ్ కోర్సు చదువుకుంటున్నారు. వీరంతా అక్కడే హాస్టల్ ఉంటూ చదవుకుంటున్నారు. వీరిలో ఫస్ట్ ఇయర్ చదివే పలువురు విద్యార్థినులు ప్రిన్సిపాల్‌పై లైంగిక ఆరోపణలు చేస్తూ నిరసన తెలియచేశారు. రవీంద్రరెడ్డి తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. ఈ ఆందోళనకు పిఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ నాయకులు మద్దతు తెలుపుతూ ఆందోళనలో పాల్గొనడంతో వాతావరణం వేడెక్కింది. నిందితునిపై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాత్రి 11 గంటల సమయంలో క్లాసులు ఉన్నాయని ప్రిన్సిపాల్ తమను పిల్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, తమను అసభ్యకరంగా మాట్లాడటమే కాక, తమ శరీర అవయాలను తాకుతున్నాడని ఆరోపించారు. తాము అనారోగ్యానికి గురైనా తమ కుటుంబ సభ్యులు అనారోగ్యానికి గురైనా కూడా వారితో మాట్లాడే అవకాశం ఇచ్చేవాడు కాదని వాపోయారు. ఫిర్యాదు తీసుకున్న టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# చంద్రబాబు ఇంటి జప్తు కేసు 16కు వాయిదా

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నేత చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ ఇంటి జప్తు అంశంలో ఏపీసీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను ఈ నెల 16వ తేదీకి ఏసీబీ వాయిదా వేసింది. ఈ కేసులో జప్తుకు అనుమతినిస్తూ ఈ దశలో నిర్ణయం తీసుకోలేమని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. అటాచ్‌మెంట్‌కు అనుమతించాలంటే ప్రాథమిక ఆధారాలు ఉన్నాయా, లేదా అనే విషయాన్ని అందుకోసం అభ్యర్థించిన అధికారిని విచారించాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తి స్పష్టం చేసారు. మే18న నోటీసు జారీ చేసినం దున లింగమనేని రమేష్‌కు కేసు దస్త్రాలు ఇవ్వాలని సీఐడీని ఏసీబీ కోర్టు ఆదేశించింది. కేసు తదపరి విచారణ ఈ నెల 16కి వాయిదా పడింది, అటాచ్‌మెంట్ వ్యవహారంలో విచారణ జరిపే అధికారి ఏసీబీ కోర్టుకు ఉందని న్యాయమూర్తి స్పష్టం చేసారు. నిజానికి ఈ కేసులో కోర్టు తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని భావించారు. కేసులో వాద, ప్రతివాదనల అనంతరం కోర్టు ఇందుకు సంబంధించ జప్తు కోసం పిటిషన్ చేసిన అధికారిని తాము విచారించాల్సిన అవసరముందని స్పష్టతను ఇచ్చారు.

# పవన్ వారాహి యాత్ర 14 నుంచి ప్రారంభం

≫ ద్ల అడిగారు. ఎట్టిపరిస్థితుల్లో తమ పార్టీ విపక్షాల నడుమ ఐక్య తను కుదుర్చి, వచ్చే ఎన్నికల్లో పొత్తులతో కలసి పోటీకి సిద్ధం చేస్తుందన్నారు. జగన్‌ను సీఎంను గద్దె నుంచి దించుతామన్నారు.

# కర్ణాటకలో ఘోర ప్రమాదం

≫ (50), ముద్దత్‌షీర్(12), సుమ్మియా (13) అక్కడికక్కడే మృతి చెందారు. సోహెల్, అనాస్, అనీఫాల పరిస్థితి విషమంగా ఉన్నట్లుగా వైద్యులు తెలిపారు. మరో 15మందికి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు నిర్వహిసున్నారు. వెలుగోడు, బండి ఆత్మకూరు గ్రామాలలో మృతుల కుటుంబాలు భాధలు వర్ణనాతీతం. సంఘటన ప్రాంతంలో సైదాపూర్ పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తరలించి కేసు నమోదు చేశారు,

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:06/06/23

| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 259195 | 1st Prize Rs.100000/- 279567 |
| 2nd Prize Rs.7000/- 17117 | 2nd Prize Rs.7000/- 12507 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06058 18144 26338 29540 43625 | 03095 05348 13649 25004 30224 |
| 46306 54259 59867 77106 97288 | 50005 57724 61465 86484 98198 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0016 0194 1547 2564 5195 5927 6496 | 0188 0191 0939 1739 2113 3712 4966 |
| 6626 7695 7949 | 6212 6524 9031 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1392 1826 2778 5881 6030 6429 6843 | 0134 1143 2359 2450 2988 4378 4474 |
| 7400 8786 9201 | 5080 6019 6070 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1876 2772 4414 6367 7738 9001 | 0048 2000 3562 4817 6386 7523 9174 |
| 0064 1883 3033 4461 6406 7853 9021 | 0182 2342 3673 4831 6478 7737 9209 |
| 0115 1917 3148 4822 6460 7974 9273 | 0226 2437 3742 4852 6553 7828 9249 |
| 0272 1935 3266 5090 6467 7994 9364 | 0251 2448 3977 5109 6608 7922 9259 |
| 0434 2055 3283 5166 6516 8108 9718 | 0462 2456 4108 5210 6698 7992 9264 |
| 0483 2078 3311 5308 6654 8171 9791 | 0745 2527 4124 5312 7011 8047 9563 |
| 0671 2214 3435 5580 6709 8252 9833 | 0762 2722 4192 5365 7013 8086 9600 |
| 1215 2222 3599 5607 7019 8267 9836 | 1118 2763 4210 5440 7018 8173 9690 |
| 1277 2245 3642 5671 7034 8288 9848 | 1198 2791 4256 5560 7069 8347 9800 |
| 1432 2287 3648 5752 7056 8320 9937 | 1359 2792 4278 5610 7097 8455 9912 |
| 1473 2318 3749 5754 7186 8388 | 1381 3175 4375 5671 7102 8584 |
| 1523 2341 3772 5936 7334 8489 | 1464 3224 4449 5775 7143 8745 |
| 1636 2533 3942 6128 7382 8703 | 1530 3251 4484 5811 7224 8817 |
| 1744 2622 3953 6174 7562 8743 | 1752 3469 4498 6020 7245 8898 |
| 1782 2651 4256 6213 7609 8773 | 1999 3540 4549 6044 7471 8982 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:06/06/23

| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 697548 | 1st Prize Rs.100000/- 788411 |
| 2nd Prize Rs.7000/- 30752 | 2nd Prize Rs.7000/- 02153 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03070 07368 22302 31747 32836 | 20664 26836 34285 43414 57809 |
| 60447 62246 70653 73354 92568 | 62727 70734 72245 86133 92746 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0478 3338 5130 5336 5393 5731 8021 | 2123 2175 2773 3033 4161 4988 7340 |
| 8270 8291 9289 | 7520 7810 7875 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0629 3501 3571 4142 4806 6186 6613 | 0982 2428 2616 2766 4606 6402 7501 |
| 7722 8332 8560 | 7571 7913 8564 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1603 3063 4123 5266 7225 8948 | 0030 1408 2539 3890 6021 7841 9636 |
| 0152 1718 3077 4131 5637 7306 8961 | 0210 1452 2585 4003 6025 7898 9642 |
| 0188 1752 3225 4229 5968 7577 9336 | 0245 1699 2593 4147 6107 8296 9706 |
| 0215 2274 3234 4246 5969 7623 9442 | 0344 1755 2803 4248 6248 8360 9717 |
| 0262 2276 3259 4300 6045 7893 9570 | 0570 1801 2833 4280 6349 8409 9778 |
| 0319 2330 3282 4340 6222 7896 9600 | 0598 1869 2876 4413 6573 8559 9930 |
| 0387 2413 3469 4567 6238 7929 9635 | 0603 1911 2898 4466 6613 8569 9962 |
| 0621 2453 3814 4596 6618 7947 9651 | 0689 2107 2927 4471 6651 8585 9979 |
| 0788 2622 3825 4710 6622 7999 9809 | 0752 2190 3125 4670 6668 8633 9994 |
| 0846 2708 3845 4847 6828 8541 9980 | 0785 2191 3324 4919 7061 8683 9996 |
| 1046 2758 3897 5031 6860 8634 | 0804 2257 3404 5010 7165 8990 |
| 1103 2811 3923 5061 6956 8799 | 0870 2374 3524 5093 7223 9109 |
| 1354 2987 3993 5092 7196 8818 | 0970 2500 3653 5227 7506 9386 |
| 1361 3018 3994 5170 7203 8841 | 1093 2503 3690 5359 7662 9511 |
| 1375 3021 4018 5181 7214 8919 | 1191 2521 3884 5759 7791 9607 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:06/06/23

| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.100000/- 359182 | 1st Prize Rs.50000/- 175826 |
| 2nd Prize Rs.7000/- 90456 | 2nd Prize Rs.7000/- 39741 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11159 13631 30931 33521 56060 | 04000 12332 28463 33538 40420 |
| 75698 77774 77835 92508 93357 | 48146 54393 55729 95719 96830 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0266 1048 2768 3305 6796 7759 7830 | 0350 1042 1938 4508 4753 5076 6181 |
| 7983 9248 9943 | 6561 7269 9200 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0798 3289 4159 4920 5773 6216 6218 | 2781 3045 4455 4607 5179 5364 6674 |
| 6419 8903 9114 | 6973 7730 7742 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0178 1497 2805 4246 5691 7065 8892 | 0094 1937 2946 5079 6149 7088 8919 |
| 0215 1519 2885 4422 5693 7129 9075 | 0106 1939 3294 5143 6154 7259 8934 |
| 0277 1597 2970 4443 5708 7202 9103 | 0189 2000 3403 5189 6169 7328 8946 |
| 0286 1673 3002 4738 5761 7308 9265 | 0304 2084 3521 5393 6217 7359 9090 |
| 0322 1952 3010 4757 6285 7442 9626 | 0400 2113 3671 5470 6242 7539 9181 |
| 0335 1990 3251 4832 6387 7445 9654 | 0447 2175 3794 5493 6322 7626 9241 |
| 0487 1999 3257 5051 6440 7453 9735 | 0768 2321 3854 5695 6386 7709 9602 |
| 0714 2119 3312 5252 6470 7527 9852 | 0898 2385 3996 5709 6469 7934 9679 |
| 0849 2149 3391 5301 6563 7741 9907 | 0983 2406 4061 5748 6474 7981 9737 |
| 0964 2187 3490 5392 6590 8273 9995 | 1443 2468 4509 5841 6642 8003 9838 |
| 0979 2198 3786 5397 6832 8576 | 1579 2607 4544 5846 6800 8234 |
| 1019 2213 3866 5399 6849 8589 | 1594 2619 4557 5924 6805 8298 |
| 1110 2224 4040 5485 6887 8690 | 1743 2623 4576 5931 6999 8472 |
| 1214 2647 4190 5581 6951 8709 | 1889 2719 4651 5993 7043 8674 |
| 1349 2665 4193 5587 6974 8746 | 1933 2735 4939 6111 7047 8682 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:06/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 431411 | 1st Prize Rs.50000/- 985137 |
| 2nd Prize Rs.7000/- 91370 | 2nd Prize Rs.7000/- 72222 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03045 04303 18518 27948 28150 | 09580 43941 67185 68124 73146 |
| 56984 61156 64723 74927 92976 | 75414 83068 87843 91599 98521 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0713 2087 2560 2802 4203 4952 6575 | 1946 2647 3491 4465 4874 6259 7533 |
| 7947 8227 9611 | 7832 8427 9803 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0069 1249 4973 5159 5668 6145 7361 | 2115 3152 3159 4314 5106 6304 6921 |
| 7667 7687 8038 | 6962 7254 9497 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1018 2426 3689 6429 7491 8979 | 0024 1738 3568 4830 6629 7932 8907 |
| 0120 1051 2444 3731 6466 7496 9069 | 0098 1940 3610 5186 6658 7967 8909 |
| 0123 1306 2731 3866 6470 7810 9138 | 0117 1993 3728 5212 6751 7996 9056 |
| 0175 1330 2762 4181 6567 7878 9341 | 0204 2028 3933 5415 6836 8083 9283 |
| 0239 1386 2808 4349 6594 7907 9356 | 0205 2053 3946 5435 6953 8186 9312 |
| 0242 1450 2834 4387 6597 7945 9363 | 0254 2195 3954 5624 7016 8202 9376 |
| 0244 1522 2874 4407 6701 8011 9448 | 0296 2284 4160 5627 7122 8242 9475 |
| 0266 1598 2974 4448 6745 8059 9569 | 0538 2308 4217 5813 7285 8248 9566 |
| 0283 1636 3069 4985 6779 8157 9698 | 0541 2481 4254 6035 7409 8292 9660 |
| 0485 1671 3100 5422 6944 8221 9744 | 0753 2773 4419 6240 7473 8296 9784 |
| 0603 1775 3322 5528 7091 8328 | 0954 2791 4515 6287 7585 8604 |
| 0664 1794 3364 5733 7156 8395 | 0999 3154 4564 6337 7606 8667 |
| 0791 1915 3410 5750 7175 8567 | 1232 3256 4604 6370 7758 8730 |
| 0949 2229 3416 5816 7437 8623 | 1243 3262 4794 6460 7810 8785 |
| 1017 2376 3466 6077 7444 8942 | 1575 3333 4827 6504 7824 8819 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:06/06/23

| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.50000/- 873373 | 1st Prize Rs.50000/- 737212 |
| 2nd Prize Rs.7000/- 65168 | 2nd Prize Rs.7000/- 35440 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00800 17364 41946 44992 47050 | 03208 09147 18012 33260 40440 |
| 51305 52502 53759 53781 89740 | 44070 46160 49933 59948 60806 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1196 1269 1717 2258 3280 5005 5723 | 0091 0687 1251 1710 1898 3158 4138 |
| 6862 8884 8933 | 4149 4605 5820 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1072 3223 4424 4501 5738 6251 6347 | 0338 0513 1603 2079 2253 4193 5144 |
| 6462 9135 9250 | 6468 8939 9259 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1318 2645 4802 6377 7692 9007 | 0211 2002 3261 4089 5656 8041 9532 |
| 0331 1471 2903 4994 6521 7737 9009 | 0314 2044 3270 4168 5789 8083 9541 |
| 0351 1491 3014 5079 6806 7948 9206 | 0444 2060 3272 4441 6210 8129 9573 |
| 0407 1492 3072 5117 6979 7964 9288 | 0542 2145 3377 4675 6296 8147 9658 |
| 0412 1703 3264 5286 7089 8077 9444 | 0593 2195 3425 4709 6442 8177 9742 |
| 0586 1819 3267 5455 7215 8184 9526 | 0646 2433 3429 4790 6937 8206 9751 |
| 0597 1942 3306 5513 7222 8186 9625 | 0919 2828 3492 4874 6962 8291 9801 |
| 0670 2006 3353 5558 7249 8240 9643 | 0968 2833 3503 4954 6988 8689 9824 |
| 0775 2045 3470 5651 7272 8448 9733 | 1436 2850 3632 5312 7348 8779 9915 |
| 0874 2088 3697 5741 7290 8527 9983 | 1437 3014 3717 5531 7427 8971 9961 |
| 0963 2094 3844 5826 7340 8543 | 1474 3193 3720 5551 7664 9025 |
| 0990 2102 4215 5996 7402 8663 | 1609 3198 3848 5569 7741 9319 |
| 1056 2143 4230 6032 7470 8664 | 1745 3228 3885 5572 7813 9415 |
| 1189 2364 4414 6206 7595 8823 | 1786 3233 3954 5577 7898 9455 |
| 1254 2589 4709 6255 7597 8958 | 1967 3258 3966 5617 8040 9514 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:06/06/23

| SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 258818 | 1st Prize Rs.50000/- 357154 |
| 2nd Prize Rs.7000/- 71135 | 2nd Prize Rs.7000/- 92472 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14104 25214 36303 47636 58402 | 13347 13970 24676 24879 35604 |
| 69502 69739 71981 82822 93602 | 46206 57531 68490 79796 81769 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1469 1775 2032 3502 3732 4633 5031 | 0111 1048 2498 2623 2855 2862 3928 |
| 5191 6563 8942 | 4829 6472 6904 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1022 1370 1708 2242 3293 3853 7796 | 0058 0376 2378 2630 5852 6128 6345 |
| 7918 9485 9844 | 6388 6462 9889 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0170 1108 1984 3906 5779 7655 8985 | 0102 1853 3095 4252 5966 8259 9652 |
| 0249 1148 2047 4040 6408 7720 8993 | 0187 1972 3156 4254 5973 8362 9657 |
| 0264 1152 2060 4128 6530 7877 9346 | 0259 2054 3227 4271 6387 8387 9667 |
| 0274 1156 2141 4508 6533 8121 9549 | 0267 2191 3252 4390 6629 8456 9688 |
| 0451 1305 2609 4618 6554 8150 9564 | 0319 2312 3375 4645 6658 8522 9739 |
| 0524 1324 3265 4902 6610 8301 9587 | 0388 2365 3425 4735 6814 8571 9808 |
| 0559 1351 3304 5043 6692 8314 9693 | 0549 2411 3503 5073 6958 8725 9818 |
| 0676 1467 3323 5276 6700 8414 9734 | 1239 2432 3516 5075 7394 8754 9824 |
| 0689 1495 3549 5379 6737 8597 9763 | 1254 2693 3536 5143 7604 8894 9920 |
| 0743 1539 3597 5381 7334 8603 9983 | 1349 2892 3680 5196 7744 8949 9964 |
| 0783 1653 3669 5385 7356 8687 | 1367 2896 3878 5415 7807 8976 |
| 0891 1666 3671 5426 7571 8697 | 1377 2902 3906 5456 7955 9280 |
| 0970 1758 3679 5478 7630 8736 | 1436 2905 3966 5617 7980 9295 |
| 1059 1808 3720 5536 7631 8763 | 1608 2930 4018 5762 8025 9405 |
| 1099 1820 3886 5766 7637 8968 | 1720 3073 4221 5763 8164 9549 |



మంగళవారం న్యూఢిల్లీలో ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్ సర్వీసెస్ ట్రైనీ అధికారులతో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# త్వరలో తెలంగాణకు ప్రధాని
## 15న అమిత్ షా, 25న నడ్డా రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్6:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిజెపి అగ్రనేతలు వరుస పర్యటనలు చేయనున్నారు. ప్రధాని మోడీ పాలనకు 9 ఏళ్ల పూర్తియిన నేపథ్యంలో చేపట్టిన మహాజన సంపర్క్ అభియాన్ ద్వారా తెలంగాణలో విస్తృతంగా ప్రజల చెంతకు పార్టీని చేర్చేందుకు రాష్ట్ర బిజెపి నాయకత్వం ప్రణాళికను ఖరారు చేసింది. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి వస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో పాల్గొంటారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా నిర్వహించే సభలో పాల్గొని తొమ్మిది సంవత్సరాల మోడి నేతృత్వంలో జరిగిన అభివృద్ధిని వివరించనున్నారు. ఇక ఈనెల 25వ తేదిన నాగర్ కర్నూల్‌లో నిర్వహించే సభలో బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా రానున్నారు. ఇద్దరు నేతల్లో ఒకరు ఉత్తర తెలంగాణ, మరొకరు దక్షిణ తెలంగాణలో పాల్గొననున్నారు. కాగా, త్వరలోనే ప్రధాని మోడీ కూడా తెలంగాణలో పర్యటించనున్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఈనెలలో మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో నిర్వహించే రోడ్ షోలో మోడీ పాల్గొననున్నారు. కర్ణాటక తరహాలో హైదరాబాద్‌లోనూ ప్రధాని రోడ్ షో ఉంటుందని బిజెపి వర్గాలు తెలిపాయి. మల్కాజిగిరి పరిధిలో నిర్వహించే రోడ్‌షోతో పాటు సికింద్రాబాద్ లలేదా హైదరాబాద్ ఎంపీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే భారీ బహిరంగ సభలోనూ ప్రధాని పాల్గొంటారని బిజెపి వర్గాలు చెబుతున్నాయి.




మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ టిడిపి నేతల సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

### మాజీమంత్రి వివేకా హత్య కేసు..
# భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు.. 9న తీర్పు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి సిబిఐ కోర్టులో మంగ ళవారం నాడు వాదనలు ముగిశాయి. భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై సోమవారం నాడు వాదనలు మొదలవడం తెలిసిందే. సిబిఐ తరపున వాదనలు వినిపించిన ఆ విభాగం న్యాయవాది బెయిల్‌ను వ్యతిరేకించగా భాస్కర్ రెడ్డి తరపున వాదించిన డిఫెన్స్ లాయర్ దీనిని తోసిపుచ్చారు. ఇదే సమయంలో ఇదే కేసులో వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్‌ను కూడా సిబిఐ కోర్టు అనుమతించింది. అయితే దీనిపై లిఃత పూర్వకమైన వాదనలు సమర్పించాలని సిబిఐ కోర్టు సునితారెడ్డి తరపు న్యాయ వాదిని ఆదేశించింది. అనంతరం భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై ఈ నెల తొమ్మిదవ తేదీన తీర్పును వెలువరిస్తామని, అదే రోజు దీనిపై తదుపరి విచారణ వుంటుందని కోర్టు పేర్కొంది.

## వారం - వర్జ్యం

7-6-2023 బుధవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె రోహిణి
చవితి రా.01-18; ఉత్తరాషాఢ రా.12-30
వర్జ్యం ఉ.09-31 ల 11-00
తిరిగి వర్జ్యం తె.04-13 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

**వృషభం:** రుణాలు తీరుస్తారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్య ధన లాభం.

**కర్కాటకం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నతాధికారం లభిస్తుంది.

**సింహం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**కన్య:** అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** ప్రయాణం లాభిస్తుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది. ఉద్యోగులకు బాగుంటుంది.

**ధనస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి. ధన యోగం.

**కుంభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ధార్మిక చింతన అలవడుతుంది.

**మీనం:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'ఆదిపురుష్' ప్రీరిలీజ్‌లో గందరగోళం

## అభిమానులను కట్టడిచేయలేక పోలీసులు ప్రేక్షకపాత్ర , పాసులిచ్చినా చొచ్చుకురావడంతో మహిళల అవస్థలు





**తిరుపతి,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్'చిత్రం ప్రీరిలీజ్ వేడుకలు మంగళవారం రాత్రి తిరుపతిలోని ఎస్వీయూ తారకరామాస్టేడియంలో కిక్కిరిసిన అభిమానుల రాకతో గందరగోళంగామారింది. అభిమానులు తెలుగురాష్ట్రాల నుండేగాక తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలనుంచి పెద్దసంఖ్యలో తరలిరావడంతో వారిని కట్టడిచేయలేక ఒ దశలో తిరుపతి జిల్లా పోలీసులు చేతులెత్తేశారు. తొలినుంచి ఆదిపురుష్ చిత్రం ప్రీరిలీజ్ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని చిత్రం బృందం ,సినీ ప్రముఖులు కూడా విపిఐల పేరుతో అయోధ్యగ్యాలరీ(గేట్ 1),పంచవటి గ్యాలరీ(గేట్ 2),గేట్ కిష్కింద గ్యాలరీ(గేట్3),సాధారణ అభిమానులకు గేట్4 అనే విధానంలో పాసులు జారీచేశారు. చిత్రం నిర్మాతలకు ఈ పాసులను మీడియా దరికి కూడా అందజేయలేదు. వీటిని కూడా అధికారపార్టీ ప్రజాప్రతినిధులకు, రాజకీయనేతలకు, పోలీసు అధికారులకు అప్పగించేయడంతో సామాన్యజనం వేడుకలకు హాజరైనా గ్యాలరీలు పూర్తిగా జనాలతో నిండి పోయాయి. ఒ దశలో అభిమానులు బారికేడ్లు దాటుకుని వచ్చేయడంతో విఐపి పాసులున్న వాళ్లు భయభ్రాంతులకు గురయ్యారు. వేడుకలు ప్రారంభమయ్యే సమయానికి ఈ గ్యాలరీలనిండి అభిమానులు గోడలు దూకి జొరబడ్డారు. గ్యాలరీల్లోని వారితో కలిసిపోవడంతో కిక్కిరిసిపోయి పూర్తిగా పరిస్థితి అదుపుతప్పింది. అయోధ్యగ్యాలరీ పాసులు ఉన్న వారిని కూడా లోపలకు పంపడంలో పోలీసులు చేతులెత్తేశారు. రాత్రివేళ జరిగిన ప్రీరిలీజ్ వేడుకలు పూర్తిగా అస్తవ్యస్తంగా తయారవగా మహిళలు అవస్థలు పడ్డారని ఆవేదన చెందారు. సినిమాచరిత్రలోనే తిరుపతిలో ఈ చిత్రం గుర్తుండిపోయేలా జరిపేందుకు చిత్రం నిర్మాతలు తొలినుంచి ఊహించిన చివరకు తిరుపతి జిల్లా ఎస్పీ ,ఇతర అధికారులు కూడా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లుచేసినా చివరిక్షణంలో ఎవరికి వారే అన్నట్లు ఉండిపోవడంతో వేడుకలు గందరగోళంగా మారాయి. అభిమానులను కట్టడిచేయడంలో ఒ దశలో పోలీసులు లాఠీలకు పని చెప్పారనే విమర్శలు లేకపోలేదు. గతంలో తిరుపతిలో పలు చిత్రాల విజయోత్సవాలు, ప్రీరిలీజ్ వేడుకలు ఇదే మైదానంలో జరిపినా ఇంత దారుణంగా ఏర్పాట్లు లేవనేది తిరుపతి జనంలో చర్చనీయాంశంగా మారింది. చిత్రం ప్రీరిలీజ్ తొలినుంచి ఇబ్బందులకుగానే తయారయ్యాయనేది సమాచారం.



## జమ్మూలోని వెంకన్న ఆలయంలో మహాసంప్రోక్షణకు ఏర్పాట్లు

## శాస్త్రోక్తంగా బింబస్థాపన

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మంచుకొండ జమ్మూకాశ్మీర్‌ప్రాంతంలో మజీన్ గ్రామంలో నిర్మాణంపూర్తిచేసుకుని, మహాసంప్రోక్షణ కార్యక్రమాలకు సిద్ధమైన ఆలయంలో శాస్త్రోక్తంగా మంగళవారం వైదిక కార్యక్రమాలు జరిపించారు. మంగళవారం ఉదయం ఆలయంలోని యాగశాలలో కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన(విగ్రహప్రతిష్ఠ) వేదోక్తంగా జరిపించారు. అనంతరం సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహించారు. మహాసంప్రోక్షణ ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణదీక్షితులు, డిప్యూటీ ఇఒలు గుణ భూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ రఘువర్మ, డిప్యూటీ ఎలక్ట్రికల్ వెంగళ్రాయలు, ఎఇఇ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్ సాయిప్రసాద్ అర్చకులు పాల్గొన్నారు. కాగా రేపు 8వతేదీ గురువారం ఉదయం 7.30గంటల నుండి 8.15గంటల వరకు మిథున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. ఉదయం 9.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభమవుతుంది .అదేరోజు సాయంత్రం 5గంటలకు దేవదేవుని కళ్యాణోత్సవం వేడుకగా నిర్వహిస్తారు.

## రాష్ట్రంలో తిరిగే పలు వేసవి రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌ముగింపు దశ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో నడుస్తున్న పలు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-తిరుపతి-కాచిగూడ ప్రత్యేక రైళ్లు:** ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరే నెంబర్07061 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 8 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07062 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 09 తేదీ వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో షాద్‌నగర్,మహబూబ్‌నగర్,వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, డ్రోణాచలం (డోన్),గుత్తి, తాడిపత్రి, కడప, రాజంపేట, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కాచిగూడ-కాకినాడ-కాచిగూడ ప్రత్యేక రైళ్లు:** ప్రతి శనివారం కాచిగూడ నుంచి కాకినాడ టౌన్‌కు బయల్దేరే నెంబర్ 07417 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 10 వరకు పొడిగించగా, ప్రతి ఆదివారం కాకినాడ టౌన్ నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్07418 వీక్లీప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జూన్ 11 వరకు పొడిగించారు. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. వీటితోపాటు కాచిగూడ నుంచి నర్సాపూర్‌కు వెళ్లే నెంబర్ 07653 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8 నుంచి 29 వరకు ప్రతి గురువారం కాచిగూడ నుంచి బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో నర్సాపూర్ నుంచి కాచిగూడకు వెళ్లే నెంబర్ 07654 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9 నుంచి 30 వరకు ప్రతి శుక్రవారం నర్సాపూర్ నుంచి బయల్దేరుతుంది. మార్గ మధ్యంలో మల్కాజ్‌గిరి, నల్గొండ, మిరియాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గూడూరు, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, పాలకొల్లు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# జలజీవన్ మిషన్ కింద రూ.49.25 కోట్లు

## కేంద్ర మంత్రి భారతీ ప్రవీణ్ పవార్

**ఎ కొండూరు, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలానికి కిడ్నీ ప్రభావిత21 గ్రామ పంచాయతీలకు కృష్ణాజలాల సరఫరాకు జలజీవన్ మిషన్ కింద రూ.49.25 కోట్లు మంజూరు చేస్తున్నట్లు దానికి రాష్ట్ర ప్రభుత్వం 20శాతం వాటాను వెంటనే విడుదల చేయాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ కోరారు. ఎ కొండూరు మండలం చైతన్యసాగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణ వద్ద కిడ్నీ బాధితులను కేంద్ర మంత్రి మంగళవారం పరామర్శించి వారిలో ముఖాముఖః చర్చించి ప్రభుత్వపరంగా అందుతున్న వైద్య సేవలు, ఇంకా ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కిడ్నీ డయాలసిస్ పేషెంట్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ప్రస్తుతం తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న కృష్ణావాటర్ ప్రతి రోజు సరఫరా చేయడంలేదని గిరిజన బాధితులు మంత్రి దృష్టికి తీసుకొనివెళ్లగా ఆమె ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన ఎ కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఇటీవల ఏర్పాటు చేస్తున్న డయాలసిస్ కేంద్రాన్ని కేంద్ర మంత్రి భారతీప్రవీణ్ సందర్శించి నిర్వాహణ తీరు అందుతున్న సేవలను పరిశీలించి తెలుసుకున్నారు. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ సౌకర్యం, వైద్య సౌకర్యం తదితర అసౌకర్యాలకు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాధి నిరోధ టీకాల నోడల్ అధికారి డాక్టర్ దేవి, ఎన్‌టిఆర్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో ఎం సుహాసిని, ఎన్‌సిడి, సిడి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాధవి, జిల్లా మలేరియా అధికారి డాక్టర్ మోతీబాబు, మండల పిహెచ్‌సి డాక్టర్ ఆర్ దివిజ, డాక్టర్ స్వాతి పర్యవేక్షకులు ఎం బాలమురళీకృష్ణ, ఎంఎల్‌హెచ్‌పిఎ ఎన్‌ఎమ్‌లు ఆశావర్కర్లు, బిజెపి నాయకులు బబ్బూరి శ్రీరామ్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు బి.గోపిరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన తిరువూరు ఆర్‌డివో ప్రసన్నలక్ష్మి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడివో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కిడ్నీ బాధితులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి భారతీ ప్రవీణ్ పవార్

## ప్రతినెలా ఒకే తేదీల్లో గోవిందుని దర్శన కోటా క్యాలెండర్ విడుదల

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుంచి తిరుమలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం 90రోజులకు ముందుగానే విడుదల చేస్తున్న ఆర్జితసేవల టిక్కెట్లు, ప్రతినెలా ప్రత్యేక ప్రవేశ దర్శనం 300 రూపాయలు టిక్కెట్లు, వృద్ధులు,దివ్యాంగులు, ప్రత్యేక దర్శనాల టోకెన్లు,అంగప్రదక్షిణ టోకెన్లు,శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు విడుదల తేదీలను తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఇకనుంచి భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రతినెలా నిర్ణీతేదీల్లో ఆన్‌లైన్‌లో విడుదల చేసేవిధంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి చర్యలు తీసుకున్నారు. తదనుగుణంగా టిటిడి ఐటి విభాగం సిబ్బందికి సూచనలు చేశారు. ఇందులో భాగంగా ప్రతినెలా 18వతేదీ నుంచి 20వ తేదీ వరకు ఆనందనిలయుడికి జరిపించే ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాలసేవ,అర్చన, అష్టదళపాదప ద్మారాధన వంటి సేవలకు సంబంధించి ఎలక్ట్రానిక్ డిప్ రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్‌లో నమోదవుతుంది. ప్రతినెలా 21వతేదీ ఆలయంలో ప్రత్యక్షంగా పాల్గొనే సేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కారసేవలను 500 రూపాయలు ఆన్‌లైన్‌లో పాల్గొనే సేవకు కనెక్ట్‌చేయబడిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు జారీ అవుతాయి. ప్రతినెలా 23వతేదీ శ్రీవాణి ట్రస్ట్ దాతలకు సంబంధించిన బ్రేక్ దర్శనం టిక్కెట్లు, గోవిందుని అంగప్రదక్షిణం, వయో వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడే ప్రత్యేక భక్తులకు టోకెన్లు, ప్రతినెలా 24వతేదీ 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు, ఇక 25వతేదీ వసతికి సంబంధించి ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఈ వివరాలు, తేదీలను గుర్తుం చుకుని భక్తులు తమకు అనుకూలమైన దర్శన టిక్కెట్లు, గదులను బుక్‌చేసుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది.



## ఆన్‌లైన్ గేమ్‌కి యువకుడు బలి

### డబ్బులు కోల్పోవడంతో ఆత్మహత్య



**కొత్తపేట, జూన్ 6,ప్రభాతవార్త:** ఆన్‌లైన్ గేమ్ ఆడి డబ్బులు పోగొట్టుకున్న ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం గంటిపల్లిపాలెంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు,స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన చికురుమెల్లి సాధ్విక్ (19) ఆన్‌లైన్ గేమ్ ఆడి సుమారు రూ.78వేలు పోగొట్టుకున్నాడు. తాతకు ఆపరేషన్ చేసేందుకు దుబాయ్ నుంచి మేనత్త పంపిన ఈ డబ్బుతో అతను ఆన్ లైన్ గేమ్ ఆడాడు. అయితే డబ్బు మొత్తం కోల్పోవడంతో మనస్థాపానికి గుర య్యాడు. ఇంట్లో తెలిస్తే మందలిస్తారని భయపడి మంగళవారం ఇంట్లో ఉరివేసు కుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అందరితో స్నేహ పూర్వకంగా మెలిగే సాధ్విక్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద చాయలు అలము కున్నాయి. ఈ సంఘటనపై కొత్తపేట ఎస్సై మణికుమార్ కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతే అసలైన శాస్త్రవేత్త: మంత్రి కాకాణి

## టీడీపీ కామెంట్లను పట్టించుకోనవసరం లేదు



**విజయవాడ,జూన్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతే అసలైన శాస్త్రవేత్త అని ఏపీ వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వా ఖ్యానించారు.ఎటువంటి ప్రయోగాలు చేయడానికి రైతే అర్హుడన్నారు.వ వ్యవసాయం, ఉద్యానం, ఆహారశుద్ధి,ఉత్పత్తుల ఎగుమతులలో ఏపీకి అవకాశాలు కల్పించడంపై విజయవాడలో వర్క్‌షాప్ నిర్వహించారు. వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా రైతుకు లాభం చేకూర్చడానికి ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ వర్క్ షాప్‌ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం రైతుకు ఎలా తీసుకుని రావాలనే లక్ష్యంతోనే ఈ వర్క్‌షాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయం రైతుకు లాభసాటిగా మార్చాలని సీఎం జగన్ నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు.భగవంతుడికి ప్రసాదం పెట్టాలన్నా, రైతు పండించే పెట్టాలన్నారు. రైతులకు మరింత వెసులుబాటు కలిగించేలా కార్యక్రమాలను చేయాలని సీఎం జగన్ ఆదేశించారన్నారు. బహుళ ప్రయోజనాల గిడ్డంగులు వస్తున్నాయని చెప్పారు.సహకార సంఘాలు, మార్కెట్ యార్డులు రాజకీయ పునరావాసాలుగా మారిపోకుండా డిజిటల్ విధానం తీసుకొచ్చామన్నారు.వంద దేశాలకు పైగా మన వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసే అవకాశం ఉం దన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన యూనివర్సల్‌గా మారడానికి కారణం మన ఆంధ్ర రాష్ట్రమేనని పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి అను సరణగా మీడియాతో కాకాణి పొలిటికల్ కామెంట్లు కుడా చేసారన్నారు.ఆనం వెంకట రమణారెడ్డిపై ఎవరు దాడి చేసారనేది పోలీసులు తెలుస్తారన్నారు.ఈ లోపే టీడీపీ వాళ్ళే తనతో పాటు సజ్జల పేర్లు ,ఇంకా ఎవరికి తోచిన వాళ్ళు రకరకాల పేర్లు చెప్తున్నారని మండి పడ్డారు.టీడీపీ కామెంట్లును అస్సలు పట్టించుకోవాల్సిన పట్టించుకోవాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారు. కోర్టులో దస్త్రాల చోరీ అంశంలో సీబీఐ విచారణను స్వాగతిస్తున్నామని అన్నారు. కోర్టు చోరీ విషయంలో ఏం జరిగిందో త్వరలో తేలుతుందన్నారు,అప్పుడే తాను కోర్టులో చోరీ అంశంపై వ్యాఖ్యానిస్తానన్నారు.

## రూ. వందకోట్లతో గోవిందుని ఆలయం నేడు నవీముంబైలో భూమిపూజకు సిద్ధం





**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మహారాష్ట్రలోని నవీముంబై ప్రాంత భక్తులకు చేరువగా తీసుకెళ్ళడంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమిపూజ జరగనుంది. సుమారు 600కోట్ల రూపాయలు విలువైన 10 ఎకరాల భూమిని మహారాష్ట్ర ప్రభుత్వం టిటిడికి అప్పగించింది. ఈ స్థలంలో దాదాపు ఆరునెలలక్రిందటే టిటిడి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నవీముంబైలోని ఉల్వే ప్రాంతంలో కేటాయించిన స్థలానికి అనుమతులు రాలేదు. దీంతో ఎట్టకేలకు నవీముంబైలోని ఉల్వేప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణానికి బుధవారం(నేడు) ముహూర్తం నిర్ణయించారు. నేటి ఉదయం 6.30గంటల నుండి 7.30గంటల మధ్య జరిగే భూమిపూజకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి హాజరవుతున్నారు. వేదమంత్రోచ్చరణల మధ్య ఆలయ అర్చకులు భూమిపూజ నిర్వహించనున్నారు. సుమారు 100కోట్ల రూపాయలతో రేమాండ్స్ కంపెనీ అధినేత గౌతమ్‌సింఘానియా ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చారు. బుధవారం ఉదయం భూమిపూజ అనంతరం వీలైనంత త్వరగా మహారాష్ట్ర భక్తులకు గోవిందుని ఆలయం నిర్మించి నిత్యసేవలు, పూజలను నిర్వహించేందుకు చూడనున్నారు.

## కర్ణాటకలో త్వరలోనే ఎమర్జెన్సీ: బొమ్మై షాకింగ్ కామెంట్స్

**బెంగళూరు, జూన్6:** ఇటీవల జరిగిన కర్ణాకట ఎన్నికల్లో విజయం సాధించి, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి, బిజెపి నేత బస్వరాజ్ బొమ్మైదాడి తీవ్రతరం చేశారు. త్వరలోనే రాష్ట్ర ప్రజలు ఎమర్జెన్సీ పరిస్థితులను ఎదుర్కొంటారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయంపై జిల్లా స్థాయిలో బిజెపి నాయకులు, ఎమ్మెల్యేలతో జరిగిన అంతర్మథన సమావేశం అనంతరం బొమ్మై మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే గోహత్య నిరోధక చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, పాఠ్యపుస్తకాలను సవరించాలని, హిందూకార్యకర్తలనుజైలు పంపాలని కాంగ్రెస్‌వారు మాట్లాడటం మొదలుపెట్టారు. వారిని వ్యతిరేకించే ప్రతి గొంతును అణచివేసేందుకు ప్రయత్నిస్తూ వాక్ స్వేచ్ఛపై దాడి చేస్తున్నారు. నేను చెబుతున్నాను ప్రజలు త్వరలో ఎమర్జెన్సీ వంటి పరిస్థితిని చూస్తారు అని బొమ్మై జోస్యం చెప్పారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు.

## మీరు ఢిల్లీ వెళ్లి చూడండి.. భారత్ చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం: అమెరికా

**వాషింగ్టన్, జూన్ 6:** భారత్‌లోని ప్రజాస్వామ్యానికి అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం నుంచి అద్భుతమైన ప్రశంస లభించింది. భారత్ చైతన్యవంతమైప్రజాస్వామ్య దేశమని, ఎవరైనా సరే న్యూఢిల్లీ వెళ్లి ఈ విషయాన్ని స్వయంగా తెలుసుకోవచ్చని శ్వేతసౌధం జాతీయ భద్రతా సలహామండలి సమన్వయకర్త జాన్ కెర్బీ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన చర్చలోనే ప్రజాస్వామ్య సంస్థల బలం ఉంటుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. కెర్బీ మాట్లాడుతూ, చూడండి..ప్రపంచంలోనే ఎవరితోనైనా సరే ఆందోళనకరమైన విషయాలు ఉంటే వెల్లడించడానికి మేము ఎప్పుడూ సిగ్గుపడం. త్వరలో జరగబోయే పర్యటన ఇరు దేశాల సంబంధాలను మరింత లోతుగా, బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించింది. మీరు చూశారుగా..ఆస్టిన్ ఇప్పటికే షంగ్రిలా సదస్సులో భారత్‌తో అమెరికా అదనపు రక్షణ సహకారానికి సంబంధించిన పలు అంశాలను ప్రకటించారు. ఇరుదేశాల వాణిజ్యంలో చాలా ఇబ్బందులున్నాయి. కానీ భారత్ క్వాడ్‌లో సభ్య దేశం.ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ చాలా కీలకమైన భాగస్వామి. భారత్ ఎందుకు చాలాముఖ్యమేన నేను ఇలా చాలా ఉదాహరణలు చెప్పుకొంటూ పోగలను.ఈ సంబంధాలు మా ఇరు దేశాలకు మాత్రమే ముఖ్యమైనవి కాదు, బహుముఖంగా చాలా దశల్లో కీలకమైనవి. అందుకే ప్రధాని మోడీతో ఈ అంశాలు మొత్తం చర్చించి, బంధాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అధ్యక్షుడు బైడెన్ ఎదురుచూస్తున్నారు అని వివరించారు. మరోవైపు రక్షణ రంగంలో పారిశ్రామిక సహకారాన్ని మరింత పెంపొందించుకునే దిశగా భారత్, అమెరికా తాజాగా ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకున్నాయి.

ఈ ప్రణాళికలో భాగంగా పలు మిలిటరీ ప్లాట్ ఫాంలు, హార్డ్‌వేర్‌లను సంయుక్తంగా అభివృద్ధి చేసే ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నాయి.

## సీమ జిల్లాల్లో పలురైళ్లకు స్టాపింగ్‌ల పునరుద్ధరణ

**గుంతకల్లు రైల్వే, జూన్ 6 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాలోని పలు రైల్వే స్టేషన్ల మీదుగా తిరిగే వివిధ ప్రత్యేక పాసింజర్ రైళ్లకు సంబధించిన స్టాపింగ్‌లను ఈ నెల 09 నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07655 ప్రత్యేకపాసింజర్ రైలు సర్వీసుకు ప్రసన్నాయనపల్లి, చిగిచెర్ల, తాటిచెర్ల, మలకవేముల, నల్లచెరువు, మంగళంపేట రైల్వేస్టేషన్లలో స్టాంపింగ్‌లను పునరుద్ధరించారు. అలాగే గుంతకల్లు నుంచి చిక్‌జాజూరు వెళ్లే నెంబర్07586 ప్రత్యేక పాసింజర్ రైలుకు శంకర గుమ్మనూరు లోను, గుంతకల్లు-రాయచూరు-గుంతకల్లుమధ్య తిరిగే నెంబర్ 07799/07800 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు నగరూరు రైల్వే స్టేషన్ లోను, రేణిగుంట-గూడూరు-రేణిగుంటల మధ్య తిరిగే నెంబర్ 07667/66 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు యల్లకారు రైల్వే స్టేషన్‌లోనూ, బిజాపూర్-రాయచూరు-బిజాపూర్‌ల మధ్య తిరిగే నెంబర్07663/64 ప్రత్యేక పాసింజర్ రైళ్లకు లింగేరీ, యడ్లాపూర్ రైల్వే స్టేషన్లలో ఉన్న స్టాంపింగ్‌లను పునరుద్ధరించారు.



## దేవదేవుని చెంత ఆదిపురుష్


### 16న చిత్రం విడుదలై విజయవంతంకావాలని వేడుకున్నా: నటుడు ప్రభాస్

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** సినీనటుడు ప్రభాస్ తొలిసారి రాముడి పాత్రలో నటించిన ఆదిపురుష్ చిత్రం 3డి మోషన్ టెక్నాలజీతో తెరకెక్కించడంతో ఈ చిత్రం ఈనెల 16వతేదీ ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుందని దర్శకుడు ఓంరౌత్, నటుడు ప్రభాస్ తెలిపారు. తెలుగు, తమిళం,కన్నడ, హిందీ భాషల్లో చిత్రం విడుదలవుతోంది. ఈ చిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్ షో మంగళవారం సాయంత్రం తిరుపతిలో జరిగింది. తిరుపతిలోని తారకరామ స్టేడియంలో అంగరంగ వైభవంగా ఆదిపురుష్ ప్రీరిలీజ్‌ఈవెంట్ లో పాల్గొనేందుకు చిత్ర బృందం తొలుత తిరుమలకు చేరుకున్నారు. వేకువజామున వెంకన్న సుప్రభాతసేవలో చిత్రబృందం మొత్తం పాల్గొన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ దర్శకుడు ప్రశాంతవర్మ, చిత్ర బృందం తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 200మంది డ్యాన్సర్స్, సింగర్‌ఈ చిత్రంలో జైశ్రీరామ్ పాటను ఫెర్ఫామ్ చేస్తారన్నారు. ఆలయం వెలుపలకు వచ్చిన ప్రభాస్‌ను చూసేందుకు భక్తులు,అభిమానులు పెద్దసంఖ్యలో ఆలయం ముందుకు వచ్చారు. నటుడుని చుట్టుముట్టి చూసేందుకు ఎగబడ్డారు. భద్రత సిబ్బంది, పోలీసులు అభిమానులను అదుపుచేయలేకపోయారు.చివరకు భద్రత నడుమ ప్రభాస్‌ను వాహనంలో పంపారు.

# సుబ్రమణ్యం స్వామికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక నిలయంగా విరాలజిల్లుతున్న శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో భక్తి భావం వెల్లి విరుస్తుంది.పట్టణంలోని పలు ప్రాంతాల్లో సుబ్రమణ్యం స్వామి ఆలయాలు వెలిసాయి.అలాగే కుమార స్వామి కొండను విజ్ఞానగిరి అని పిలుస్తారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి,ఆలయంలోని వల్లిదేవసేన సమేత చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడశాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు,తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు,సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు.చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరిణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.తేరువీధిలోని ఆలయంలో పూజలనుపూజారులు ప్రసాద్,మురళిలు నిర్వహిస్తున్నారు.




**MUNICIPAL CORPORATION::TIRUAPTI**

TheCommissioner,MunicipalCorporation,TirupatiinvitesTenderon e-Procurement platform from the "eligible contractors" for the following Works,

| IFB No | Name of the work | No of Works | ECV amount In Rupees in lakhs |
|---|---|---|---|
| IFB No.IFB.No 135 to 145/GGMP/GEN/ 23-24/To, Date:-05-2023 | Replacement of Damaged CC Drain CC Road, Providing GI Line and Replacement of Existing damaged UGD Sewer Pipeline,Drilling of Bore well | 11 Works | 101.93 |
| Total | | 11 Works | 101.93 |

* For particulars please contact Municipal Engineer during office working hours(or) see e-Procurement market place : https : // tender.apeprocurement.gov.in

Sd/-
Commissioner
Municipal Corporation, Tirupati.

వార్త

మనిషి తన చిత్తంలోని ప్రవృత్తులను నియంత్రించుకొని, తన వశంలో ఉంచుకోవడమే యోగం.

-పతంజలి

# చట్టం చుట్టమైతే అరాచకమే!

కుల, మత,వర్గ,లింగ విభేదాల్లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన పెద్దలు.ఎంతో వ్యయప్రయాసాలకు ఓర్చిసుదీర్ఘ చర్చలు, అధ్యయనాల అనంతరం రూపొందించిన మన రాజ్యాంగాన్ని నిష్పక్షపాతంగా అమలుచేస్తారనిఆశించారు. కానీ దురదృష్టవశాత్తు వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేయాల్సిన కొందరు అధికారులు,రాజకీయనేతలు ఒత్తిడికి లొంగో, దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని ఆనాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమో. ఫలితంగా వందలాది మంది కరుడుగట్టిన నేరస్తులు,ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్ కాలర్ నేరస్తులు మద్యం సేవించి పగలురాత్రి అనకుండా రోడ్లపైకి వచ్చి ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతూ అమాయకులను బలి తీసుకుంటున్న కిరాతకులు ఎందరో శిక్షలనుండి తప్పించుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తుజరిపి పటిష్టంగా రికార్డులు తయారుచేసి తిరుగులేని సాక్ష్యాలతో న్యాయస్థానాల్లో నేరాలను రుజువుచేయడంలో ఘోరంగా విఫలమవుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినతర్వాత కొంతమేరకుశిక్షల శాతం పెరిగినా ఇంకా ఆశించిన స్థాయిలో నేరస్తులకు శిక్షలు పడడంలేదు. ఎందరో కరుడుగట్టిన నేరస్తులు సైతం స్వేచ్ఛగా బయటకు రాగలుగుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో కొందరు అధికారులు కేసులు వీగిపోయేలా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇంకొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలుపడి కోర్టులముందు నేరాన్నిరుజువు చేసేందుకు సర్వం సిద్ధం చేసినప్పుడు పాలకులే ఏకంగా కేసులను ఉపసంహరిస్తున్నారు.న్యాయస్థానాల వరకుపోకుండా మోకాలొడ్డుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ప్రభుత్వ చర్యలు సమర్థవంతంగా దర్యాప్తుచేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారులవాదన కూడా సమంజసమే. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత చట్టాలకు ఎన్నోసవరణలు చేశాం, చేసుకుంటూనే ఉన్నాం. కానీ ఐపిసి,సిఆర్‌పిసి చట్టాల విషయంలో సమగ్రంగా అధ్యయనం చేసి నేటి పరిస్థితులకు అనుగుణంగా తీర్చిదిద్దలేకపోతున్నారు. అప్పుడప్పుడు సమీక్షలు,చర్యలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఉన్న చట్టాలను, నిబంధనలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద అని తేడాలేకుండా ఎంతవరకు చిత్తశుద్ధితో వ్యవహరించ గలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆర్థిక, అంగ,రాజకీయ బలం ఉంటే ఎలాంటి నేరాల నుంచి అయినా తప్పించుకోవచ్చనే నమ్మకం రానురాను పెరిగిపోతుండడం దురదృష్టకరం.అందుకే పట్టపగలు వందలాది మంది ప్రజలు చూస్తుండగా హత్యలు చేయడానికి వెనుకాడడంలేదు. దేశవ్యాప్తంగా ఇలాంటి నేరాలకు అదుపు లేకుండాపోతున్నది.మరోకపక్క మాదకద్రవ్యాల వ్యాపారం ఊహించని విధంగా విస్తరించిపోతున్నది. ఈ మాదకద్రవ్యాల వినియోగంలో ముఖ్యంగా యువతలో నేరస్వభావం పెరిగిపోతున్నది. హత్యలకు,అత్యాచారాలకు అంతే లేకుండాపోతున్నది. అసలు ఆ మత్తులోవారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. అలాని ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. కేసులు పెడుతున్నారు.అరెస్టులు చేస్తున్నారు. జైళ్లకు పంపుతున్నారు. ఇవి ఆగడం లేదు. జైళ్లకు వెళ్లినవారు తిరిగి వచ్చి రెట్టింపు స్థాయిలో అదే వ్యాపారం చేస్తున్నారు. కోట్లాది రూపాయల విలువ చేసే ఈ మాదకద్రవ్యాలు, గంజాయి పట్టుబడుతున్నదంటే ఏస్థాయిలో జరుగుతున్నదో అర్థంచేసుకోవచ్చు.ఇక గంజాయి సాగు యేడాదియేడాదికి విస్తరించిపోతున్నది.అసలు గంజాయి సాగుచేయకూడదనే విషయం తమకు తెలియదని,ఈ ఒక్కసారి తాముచేసిన గంజాయి పంటను ధ్వంసం చేయవద్దని ఎక్సైజ్ అధికారులపై గిరిజనులు తిరగబడుతున్న సంఘటనలు విస్మయం కలిగిస్తున్నాయి. ఆ అమాయకగిరిజనులు పాత్రధారులే. వారి వెనుక ఉన్న సూత్రధారులను బయటకు లాగలేకపోతున్నారు.చట్టంలో ఉన్న లోపాలే ఉపయోగ పడుతున్నాయనే వాదనను కొట్టివేయలేం.ఇక దేశంలో అనేక భోగస్ ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్‌లుపెట్టి కోట్లాది రూపాయలు అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయంచేసేవారు లేక బాధితులవేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడాఉన్నాయి. దేశవ్యాప్తంగా గతపదేళ్లలో ఎన్నివేలకోట్లరూపాయలు ఫైనాన్స్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నాయో లెక్కకు అందదు.ఇందులో రికవరీమాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతంమందిపై కూడా చర్యలుతీసుకున్న దాఖలాలు లేవు.ఇరవైఐదు లక్షలరూపాయల నుండి ఐదారు వందల కోట్లరూపాయలవరకు మోసంచేసిన ఫైనాన్స్ కంపెనీల యాజమాన్యాలపై చర్యలుతీసుకోవడంలో, నిందితులను పట్టుకొని న్యాయస్థానాలముందు నిలబెట్టి నేరాన్ని రుజువుచేసి బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారు.నేరాలు పెరుగుతున్నా ఆస్థాయిలో నేరస్తులకు శిక్షలుపడడం లేదనే విషయం రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. నేరాలకు పాల్పడితే ఎంతటిపెద్దవారైనా శిక్షలనుంచి తప్పించుకోలేని పరిస్థితులను కల్పించాలి.అటు డబ్బుకానీ, ఇటు పలుకుబడికానీ, రాజకీయ అండకానీ తమను రక్షించలేవనే భయం కలిగిన నాడే నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే, పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.



హెర్బర్ట్ హూవర్

అణుయుద్ధంలో విజయం సాధించాలంటే ఒక్కటే మార్గం. అసలు యుద్ధమే ఆరంభం కాకుండా చూడాలి.



బ్రాడ్లీ ఓమర్ నెల్సన్

## ప్రజావాక్కు



### ఆర్‌టిసి పరిస్థితి ఆగమేనా?

తెలంగాణ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ మనుగడ ప్రశ్నార్థకమేనా. పదేళ్ల సొంత రాష్ట్రంలో సంస్థకి ఒరిగింది ఏమిటి? ఆర్‌టిసి కార్మికుల పాత్ర లేనిదే తెలంగాణ కల సాకారం అయ్యేదా అంటే ఉద్యమంలో పాల్గొన్న గడ్డిపోసని అడిగినా నిజం నిప్పులా చెప్పుంది. ఆర్‌టిసి కార్మికుల సమ్మెతోనే కదా ప్రజాజీవనం స్తంభించింది, కేంద్రానికి కనువిప్పు కలిగింది. ఉద్యమం తారాస్థాయికి చేరుకుంది. మరి ప్రభుత్వానికి ఎందుకు కనువిప్పు కలగడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇస్తాఅన్నమాట మర్చిపోయినట్టున్నారు అధికారులు. 2015లో ఇచ్చిన 44 శాతం ఫిట్మెంట్‌ను ఇంకెన్ని రోజులు సాకుగా చూపిస్తారు. నాలుగేళ్లకు ఒకసారి జరగాల్సిన వేతన సవరణ ఎందుకు అమల్లోకి రావట్లేదు. రెండు పిఆర్‌సిలు బాకీపడి ఉన్నాయి. వాటి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న కార్మికులగోడుప్రభుత్వాలకు అర్థమయ్యేదెలా? యూనియన్లను నిర్వీర్యం చేసి వెల్ఫేర్ కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేసిందన్నది వాస్తవమనే చెప్పాలి.

-శ్రీకాంత్ చెర్వుగట్టు, తిరుపతి

### బిజెపితో ప్యాకేజీ అనగలరా?

ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని తెలుగుదేశం పార్టీతో పొత్తుకు సిద్ధపడుతున్న జనసేనఅధినేత చంద్రబాబుకు అమ్ముడుపోయారని, ప్యాకేజీ స్టార్ అని వైకాపా నేతలు వెకిలి వ్యాఖ్యలు చేస్తున్నారు.మరి జనసేన ఇప్పటికే బిజెపితో కలిసి ప్రయాణం చేస్తున్నవైనం అందరికీతెలుసు. ఈ వైకాపా నేతలు పవన్‌కళ్యాణ్ బిజెపికి అమ్ముడుపోయాడని వ్యాఖ్యానించగలరా? ముఖ్యమంత్రి గారు తరచూ కేంద్రహోంమంత్రిగారిని కలవడం ఎందుకో ప్రజలకు తెలియదా? విపక్షాలు ఏకమైతే తమకు ఓటమి తప్పదన్న భయంతో వైకాపా దిగజారుడు విమర్శలకు తెరతీసింది. ప్రజాబలం లేనప్పుడు సర్దుబాట్లు తప్పవు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### మహా విషాదం మళ్లీ జరగరాదు

ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొనడం పెను ప్రమాదంలో 275 మందిమృతి చెందడం, 900మంది గాయాలపాలవ్వడం తీవ్ర విషాదకరం. ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉన్న పెద్ద వ్యవస్థలో ఇలాంటిఘోరం చోటు చేసుకోవడం అనూహ్యం. ఈ దశాబ్దకాలంలో జరిగిన రైలు ప్రమాదాల్లో ఇదే తీవ్రమైనది. ఈ దుర్ఘటన వెనుక మానవ తప్పిదమా, కుట్రఫలితమా అన్నది తేల్చడానికి ప్రభుత్వం ఎంక్వయిరీ వేసింది. కారణమేదైనా ఒక భద్రతా వైఫల్యం ఖరీదు 275 మంది ప్రాణాలు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### టోల్ పన్నుల పెంపు!

దేశంలో రోడ్లు నిర్మించినందుకు తిరిగి రావలసిన పెట్టుబడిని లాభంతో సహా రాబట్టుకోవడానికి టోల్ పన్నులను వసూలు చేసే విధానంలో భాగంగా వాహనాల నుండి టోల్ పన్ను వసూలు చేస్తున్నాయి. అయితే ఈ జులై నుండి దేశంలో అన్ని టోల్‌ప్లాజాలరుసుము 20శాతం పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయం అసమంజసంగా వుంది. ఇందువలన అన్ని వాహన సర్వీసుల ధరలుపెరిగి పేద,మధ్య తరగతిప్రజలపై ఆర్థికభారం పడుతుంది. వాస్తవానికి రోడ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సెస్ పేరుతో ప్రతిలీటర్ పెట్రోల్‌పైన రూ.5, ప్రతి లీటరు డీజిల్‌పైన రూ.2 అదనంగా వసూలు చేస్తున్నారు. మౌలిక వసతుల అభివృద్ధి సెస్ వసూలు చేసిన తర్వాత మరలా టోల్‌పన్ను వసూలు చేయడం ఏ విధంగా న్యాయమో అర్థంకావడం లేదు. ఎన్ని సంవత్సరాలు లాభంతో కూడిన పెట్టుబడిని టోల్ పన్ను ద్వారా తిరిగి వసూలు చేసుకోవాలి అన్న అంచనా వేసి టోల్ ఛార్జీలు నిర్ణయించాలి. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత టోల్‌పన్ను వసూళ్లను నిలిపివేయాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు.అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం.ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### ఎన్నికల హడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం ప్రజల అభిప్రాయం కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు అధిష్టానం ఆశీర్వాదం కోసం పేర్లుపంపడం జరుగుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పోషకాహారలోపం వ్యాధులకు మూలం!

**పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి,మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.**



రామ కిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని మొట్టమొదటి సారిగా 2019లో ఘనంగా జరుపుకున్నారు. 'ది ఫ్యూచర్ ఆఫ్ ఫుడ్ సెఫ్టీ' అనే నినాదంతో జెనీవాలో అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహార భద్రతపై మరింత అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ యేడాది కూడా ఈ దినోత్సవాన్ని సరికొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది. ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలివరకు ప్రతిఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కొనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది. ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక్క నిమిషంచాలు. కానీ ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృథా చేస్తారు. దీనికి సంబంధించే అంటే ఆహార భద్రతను దృష్టిలో పెట్టుకొని ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం జరుపుకుంటారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బుసంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసి గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికి కోటి విద్యలు కూటి కొరకే అని మనపెద్దలు ఎప్పుడో చెప్పారు.ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటిస్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు కాబట్టి. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయిపోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండిలేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురుకుంటున్న వారు చాలా మంది ఉన్నారు. అలాగే వ్యాధులబారిన పడకుండా ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ఆహారం కలుషితమయ్యేందుకు, తద్వారా అనారోగ్యం కలిగేందుకు బ్యాక్టీరియా, వైరస్, పరాన్నజీవులు కారణం. అధిక మోతాదులో వాడే రసాయనిక ఎరువులు, నిల్వ చేసేందుకు, రుచి కల్పించేందుకు ఉపయోగించే రసాయనాలు కూడా చేటు చేసేవే.



ఎలాంటి జబ్బుల బారినపడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి.పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాలతో పాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతిరోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది.రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు,చెక్కర, ఉప్పు, వాడకాన్ని చాలా తక్కువ వాడటం ఉత్తమం. 50 శాతం కేలరీలు అందిస్తున్న పంటలు ఎనిమిది రకాలు ఉన్నాయి.బార్లీ,బీన్స్, వేరుశనగ, మొక్కజొన్న, వరి, జొన్న ,గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బాపాలను అలవాటు చేస్తే అప్పటి నుంచే వారిలో పోషకాహారం లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం. ఇలా ఎన్నోకారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 70 శాతం దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోనే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది.భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంటభూములలో పప్పు ధాన్యాలు, తదితర ఆహారధాన్యాలతో విలసిల్లింది.ఆహార ధాన్యాల ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన మనదేశం స్వాతంత్య్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, పాలకుల పేదరిక నిర్మూలనా పథకాలు, ఎన్నో పంచవర్షప్రణాళికలు ప్రవేశపెట్టినా ఈ ఏడు దశాబ్దాల్లో పేదరికం ఆకలి తీర్చలేదు. పేదలు దరిద్రులుగా, ధనికులు బిలియనీర్లు, ట్రిలియనర్లు కావడానికి ఉపయోగపడ్డాయి తప్ప సగటు మనిషి ఆకలి తీర్చడంలో విఫలమయ్యాయి. దేశస్థూల జాతీయాదాయం చూపించకలు గుద్దుకుంటున్న పాలకులు జాతీయాదాయంతోపాటు జాతులకు ఆహార భద్రత కల్పించడంలోవిఫలమయ్యారు. దీనికి ఉదాహరణ పనికి ఆహార పథకంలో అవినీతి, పేదలకిచ్చే సబ్సిడీ ఆహారభద్రత కార్డుల్లో అవినీతి, ఆహార అవసరాలు తీర్చుట గురించి అవకాశం కల్పించినా రైస్‌మిల్లర్ల మాయాజాలం వెరసి అవినీతి ఎందెందు వెతికినా అందందు కలదన్నట్టు అవినీతి బీజాలు మహావృక్షాలై పాలకుల ప్రజా స్వామ్యవ్యవస్థను వెక్కిరిస్తున్నాయి. వ్యవసాయ రంగానికి ఒక సమగ్ర విధానమంటూ లేకపోవడంతో వ్యవసాయాన్ని సమాధిచేసి, ఉన్న వ్యవసాయంలోవాణిజ్య పంటలను ప్రోత్సహించింది.ప్రపంచవేదికల్లో గొప్పలకుపోయే మన పాలకుల ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి,మాటల్లోకాకుండా ఆచరణతో కూడిన ఆహారభద్రత పరిష్కారానికి పూనుకోవాలి. అదే జాతీయ ప్రయోజనాలకు, జాతి ప్రయోజనాలకు శ్రేయస్కారం.●

# రైల్వేలో టెక్నాలజీ సరే.. భద్రత కూడా ముఖ్యమే

డి.రాంబాబు

రోడ్డు, రైలు, ఆకాశమార్గం ఈ మూడింటిలో ఏది సేఫ్ జర్నీ అంటే అందరూ రైలు ప్రయాణమే సురక్షితమని చెబుతారు. బొగ్గుతో నడిచే స్థాయి నుంచి బుల్లెట్ వేగంతో దూసుకుపోయే వేగంతో మన దేశ రైల్వేరంగం సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంది. టెక్నాలజీలో ఇతర దేశాలతోపాటు సమానంగా ఎదిగినా, ఇదే సమయంలో ప్రయాణికుల భద్రత (సేఫ్టీ)కి ఉన్న ప్రాధాన్యతపై ఇప్పుడు సర్వత్రా సందేహాలు, అనుమానాలు, ఆందోళనలు మొదలవుతున్నాయి. ఎందుకంటే జూన్ 2 శుక్రవారం సాయంత్రం ఒడిశాలో (బాలాసోర్)లో జరిగిన రైలు ప్రమాదం మనదేశ చరిత్రలోనే అత్యంత ప్రమాదకరమని, తీవ్ర విషాద సంఘటనని తెలుస్తోంది. చిన్న ప్రమాదం జరిగితేనే దాని వెనుక ఉన్న కోణాల గురించి ఆలోచనలు, అభిప్రాయాలు రేకెత్తుతాయి.కానీ ఒడిశా రైలు దుర్ఘటనలో మృతుల సంఖ్య 300పైనే ఉండటం కలవరపాటుకు గురిచేస్తోంది.సంఘటనపై రైల్వేశాఖ సమగ్ర దర్యాప్తుజరిపి నివేదికలు తప్పక అందచేస్తోంది. కానీ ఎవరూ తీర్చలేని, పూడ్చలేని భారీ ప్రమాదమనే చెప్పాలి. ఏదేమైనా ఒక చిన్న తప్పిదంవల్లే భారీ ప్రమాదం జరిగిందని చెప్పాలి. టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందిన తరుణంలో ఇటువంటి భారీ నష్టం సంభవించడం ఎవరికీ మింగుడుపడడం లేదు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ మెయిన్ లైన్‌లో సిగ్నల్ ఉండగా, లూప్‌లైన్‌లోకి దూసుకుపోయి ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ సమయంలో గూడ్స్ రైలు అక్కడ ఎందుకు ఉంది? గతంలో రైల్వేశాఖ చేసిన ప్రకటనకు ఈ ప్రమాదానికి పొంతనలేదనే చెప్పాలి. ఎందుకంటే ఒకే లైన్‌లో కొంత పరిధిలో పొరపాటును రెండు రైళ్లువస్తే వాటికవే ఆగిపోతాయని గతంలో రైల్వేశాఖా మంత్రి కూడా ప్రకటించారు. కానీ గూడ్స్



ట్రైన్ ఆగివున్న లూప్ లైన్‌లోకి అతివేగంగా వెళ్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఎందుకు వెళ్లింది? ఈ ప్రమాదంలో పక్క ట్రాక్‌పై కోరమండల్ రైలు భోగీలు పడినప్పుడు ఆ ట్రాక్‌పై వస్తున్న బెంగళూరు, హౌరా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురికావడం వల్ల మరింత నష్టం చేకూరింది. కనీసం హౌరా ఎక్స్‌ప్రెస్ ట్రైన్ రాకుండా నిరోధించడంలో కూడా వ్యవస్థ విఫలమైందా? అనే సందేహాలు వినబడుతున్నాయి. రూ.వందల కోట్ల వ్యయంతో టెక్నాలజీని అభివృద్ధి చేస్తే ఈ ప్రమాదంలో కూడా మృతులు, గాయపడిన వారి సంఖ్య వందల్లోనే ఉండడం విచారకరం. ఏదేమైనా టెక్నాలజీకి ప్రాధాన్యత ఇచ్చినప్పుడు ప్రయాణీకుల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పాలి. రైలు ప్రయాణీకుల్లో మరింత ఆత్మస్థైర్యం పెరిగేలా, భవిష్యత్‌లో ఇటువంటి దురదృష్టకమైన సంఘటనలు జరగకుండా టెక్నాలజీని వినియోగించుకోవాలని విజ్ఞులు సూచిస్తున్నారు. ఒడిశా ప్రమాదం మానవ తప్పిదమా? కాదా అనేది విచారణలో తేలుతుంది. ఘటన జరిగిన 24 గంటల్లో ప్రధాని మోడీ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించడం వల్ల క్షతగాత్రులకు మరింత మేలైన వైద్యసేవలు జరుగుతాయనే చెప్పాలి. ఇందులో ప్రభుత్వాలు ఎంత పరిహారం బాధిత కుటుంబాలకు ఇచ్చినా పోయిన ప్రాణాలను వెల కట్ట లేం. కాకపోతే రైలు ప్రయాణం సురక్షితమే అనే నమ్మకాన్ని తీసుకువచ్చే టెక్నాలజీ వినియోగంలో ఉండాల న్నది ప్రయాణికుడి అభిప్రాయం. భారతదేశాన్నే కాదు యావత్ ప్రపంచాన్ని కూడా కదిలించిన ఈ సంఘటనలో గాయపడిన బాధితులను ఆదుకోవాలి. ఈ ప్రమాదానికి రాష్ట్ర ప్రభుత్వాలే కాదు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. అదే విధంగా ప్రమాదంలో గాయపడిన వారందరికి వైద్యఖర్చులను ప్రభుత్వమే భరించి వారి కుటుంబాలకు భరోసా కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రాల మృతుల బాధితుల కుటుంబాలను ఆదుకోవాలి. ●

# రాజకీయాల్లో చేనేతవర్గాలకు చోటులేదా?



శిరందాసు నాగార్జున రావు

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత వర్గాల ఐక్యతకు తోడు రాజకీయ మార్పుల నేపథ్యంలో ఆ వర్గాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు లక్షల మంది ప్రత్యక్షంగా, 8 లక్షల మంది పరోక్షంగా చేనేత రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. రాష్ట్రంలో పద్మశాలీయులతోపాటు 19 చేనేత కులాలకు చెందిన వారు 75 లక్షలకుపైగా ఉన్నారు. వ్యవసాయం తరువాత అతి ఎక్కువ మందికి ఉపాధి కల్పించేది చేనేత రంగం. అయినా వారికి చట్టసభలలో తగిన స్థానం కరువైంది. జనాభా ప్రాతిపదికన వారికి కనీసం 20 శాసన సభస్థానాలు దక్కాలి. రాష్ట్రంలోని 175 మంది శాసన సభ్యుల్లో చేనేత కులాల నుంచి ఒక్కరు కూడా లేరు. రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన కులాలవారే పోటీపడడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. శతాబ్దాలుగా చేనేతకు, చేనేత కులాలకు ప్రసిద్ధి చెందిన మంగళగిరి శాసనసభా స్థానం నుంచి కూడా గత ఎన్నికల్లో ఆ రెండు కులాలవారే పోటీపడ్డారు. కర్నూలు నుంచి డాక్టర్ శింగరి సంజీవ్‌కుమార్ ఒక్కరే లోక్‌సభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అంటే చేనేత వర్గాలకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. దానికి ప్రధాన కారణం చేనేత కులాల మధ్య ఐక్యత లేకపోవడం, నాయకత్వం లోపం. ఈ కులాల నుంచి ముఖ్యంగా చేనేత వృత్తికి చెందినవారు ఎమ్మెల్యేలుగా లేకపోవడంతో చేనేతపై అవగాహనలేని ఇతర కులాల వారు చేనేతశాఖా మంత్రులు అవుతున్నారు. అందువల్ల చేనేత రంగం అభివృద్ధి కుంటుపడుతోంది. చేనేత కులాల వారు, చేనేత కార్మికులు ఆర్థికంగా, వృత్తిపరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం లేకుండాపోయింది. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టేవారులేరు. వారి సమస్యలను ఇతర కులాలు, వృత్తులకు చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల ద్వారా పరిష్కరించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. వీరి సమస్యల పరిష్కారం పట్ల వారు ఆసక్తి చూపించే అవకాశాలు చాలా తక్కువ. చేనేత వృత్తికి సంబంధించిన నూలు, సిల్క్ రంగులు, రసాయనాలు ముడిసరుకులు వంటి వాటి ధరలు, చేనేత ఉత్పత్తులు, అమ్మకాలు ఎగుమతులు, పన్నులు సబ్సిడీలు, సౌకర్యాలు, వంటి సమస్యలు తెలుసుకోవడానికి వారికి సమయం ఉండదు. ఈకారణంగా కూడా చేనేత సమస్యలు రోజురోజుకు పేరుకుపోతున్నాయి. ఈ రంగం నుంచి రాజకీయంగా నాయకత్వం లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అతి కొద్దిమంది మాత్రమే ఈ రంగం నుంచి రాజకీయంగా ఎదిగారు. రాజకీయ, అధికార భాగస్వామ్యం కోసం చేనేత వర్గాల బలం ఇంకా పెరగవలసి ఉంది. ఆ విషయాన్ని చేనేత కులాలు గుర్తించాయి. అందరినీ ఏకం చేసి ఒక్కతాటిపైకి తీసుకురావడానికి చేనేత సంఘాలు ప్రయత్నిస్తున్నాయి. రాష్ట్రంలో పద్మశాలి, దేవాంగ, జాండ్ర, పట్టుశాలి, సాలి, స్వకులశాలి, కురిమిసెట్టిశాలి, సేనాపతులు, కైకాల, కర్ణభక్తులు, తొగలశలీలు,



తొగుల వీరక్షత్రియ, కరికాల భక్తులు, సాధనాసూరులు, అచ్చుకట్లవాళ్లు, దూదేకుల , కైనాల, కుర్ని, ఖత్రి, నీలి, నీలకంఠి, కోష్ఠి, నక్కల, పట్కార్, కైకోలన్, సెంగుండం, సెంగుంతర్, సాలివన్, నెస్సి మొదలైన దాదాపు 19కులాల వారు ఉన్నారు. ఈ కులాల్లో అధిక కులాలు అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో ఉన్నాయి. కొన్నికులాల వారి పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. రాజకీయ నాయకులు పెద్దగా వారిపట్ల దయచూపరు. కొంత మంది ఉన్నతాధికారులు వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంటారు. చేనేత నేతలు ప్రగడ కోటయ్య, దామర్ల రమాకాంతరావు, కొండాలక్ష్మణ్ బాపూజీ, పుచ్చల సత్యనారాయణ, గోలి వీరాంజనేయులు వంట వారి తర్వాత ఈ రంగం కోసం పోరాడే నేతలు తగ్గిపోయారు. ఎపిలో ప్రస్తుతం ఉన్న నేతలలో కొందరికి చేనేత రంగంతో నేరుగా సంబంధం లేదు. ముఖ్యంగా చేనేత వృత్తి, కార్మికుల సమస్యల పట్ల అవగాహన కలిగిన, పోరాట సామర్థ్యం కలిగినవారు తక్కువ మంది ఉన్నారు. చేనేత వర్గాల తరపున బలంగా పోరాడే వారిసంఖ్య ఇంకా పెరగవలసి అవసరం ఉంది. చేనేత వర్గాల నుంచి ఒక్కరు కూడా ప్రజాప్రతినిధిగా గెలవకపోతే ఏ ప్రభుత్వంలో కూడా మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా చేయగలిగింది ఏమీలేదు. చేనేత కులాల వారికి పరిస్థితి పూర్తిగా అర్థమైంది. తమ కులాల నుంచి శాసనసభ్యులను గెలిపించుకోకపోతే పరిస్థితి ఇంకా దిగజారుతుందని వారు గ్రహించారు. ఈ నేపథ్యంలో చేనేత కుల సంఘాలు పునరేకీకరణ అవసరాన్ని గుర్తించాయి. గతంలో క్రియాశీలకంగా ఉన్న వీవర్స్ యునైటెడ్ ఫ్రంట్‌తోపాటు ఇతర చేనేత కుల సంఘాలను బలోపేతం చేయడం ద్వారా రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. రాజకీయాలకు అతీతంగా కలసి పనిచేయాలని తీర్మానించారు. అన్నిచేనేత కులాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాజకీయ అధికారంలో భాగం చేజిక్కించుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలోని దాదాపు 35 చేనేత సంఘాలను కలిపే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దానికి తోడు రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపార్టీలు వైసీపీ, టిడిపి కూడా చేనేత వర్గాలను, వారి ఓట్ల శాతాన్ని గుర్తించాయి. దాంతో గత ఎన్నికల్లో వైసిపి టికెట్ కేటాయించడంతో డాక్టర్ శింగరి సంజీవ్ కుమార్ కర్నూలు నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. మురుగుడు హనుమంతరావు, పోతుల సునీతలను వైసీపీ శాసనమండలి సభ్యులుగా చేసింది. అలాగే చిల్లపల్లి మోహనరావుని, ఆ తర్వాత గంజి చిరంజీవిని ఆప్కో చైర్మన్లుగా చేసింది.మరోపక్క పంచుమర్తి అనురాధను శాసనమండలి సభ్యురాలిగా టిడిపి గెలిపించుకుంది. రాష్ట్రంలో 45 శాసనసభ నియోజకవర్గాల్లో గెలుపు, ఓటములు నిర్ణయించగల స్థితిలో చేనేత కులాల వారు ఉన్నారు. ఈ పరిస్థితులను గమనించి 2024 ఎన్నికల్లో ఇరుపార్టీలు పోటీపడి మరీ చేనేత వర్గాలకు టికెట్లు ఇచ్చే అవకాశంఉంది. ఎవరికి వారు చేనేత వర్గాలను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దీనిని సద్వినియోగం చేసుకొని రాజకీయంగా ఎదగాలన్న ప్రయత్నంలో చేనేత కులాలవారు ఉన్నారు. కాగా 15 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాలను కేటాయించాలని వారు రాజకీయపార్టీలను డిమాండ్ చేయాలని నిర్ణయించుకుంటున్నట్లు తెలుస్తోంది. చేనేత వర్గాలు, కులాలు, సంఘాల ఐక్యతను కొనసాగిస్తూ, ఎన్నికలలో పోటీ చేసే చేనేత కులాల వారికి పార్టీలతో సంబంధం లేకుండా సంపూర్ణ మద్దతు పలకడానికి, ఆర్థికసహాయం అందించడానికి కూడా ఆయా సంఘాలు సిద్ధంగా ఉన్నాయి. ●

# భారత్ నేవీ మరో ఘనత

## నీటిలోని లక్ష్యాన్ని ఛేదించిన స్వదేశీ టార్పెడో



**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత నౌకాదళం అమ్ములపొదిలోకి మరో కొత్త అస్త్రం చేరబోతోంది. స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన భారీ టార్పిడోనే నేవీ మంగళవారం పరీక్షించింది. నీటిలోపల ఉన్న లక్ష్యాన్ని ఈ టార్పిడో విజయవంతంగా ఛేదించింది. ఇందుకు సంబంధించిన వీడియోను నేవీ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. 'నీటి అడుగున ఉండే లక్ష్యాలను కచ్చితంగా ఛేదించగల ఆయుధాల కోసం నేవీ, డీఆర్‌డీవో సాగిస్తున్న అన్వేషణలో ఇదో కీలక మైలురాయి. స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన 'హెవీ వెయిట్ టార్పిడో'తో నీటిలోని లక్ష్యాన్ని ధ్వంసం చేశాం. ఆత్మనిర్భరతలో భాగంగా భవిష్యత్తులో మా పోరాట సంసిద్ధతకు ఇది నిదర్శనం' అని నేవీ రాసుకొచ్చింది. అయితే ఈ టార్పిడో పేరును గానీ, ఇతర ఫీచర్లను గానీ నౌకాదళం ఇప్పుడే బయటపెట్టలేదు. హిందూ మహా సముద్రంలో చైనా కారణంగా ముప్పు పెరుగుతున్న వేళ, నేవీ ఈ ప్రయోగం చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఇప్పటికే భారత నౌకాదళానికి వరుణాస్త్ర అనే అధిక బరువు గల టార్పిడో ఉంది. ఇది స్వయం చోదిత, నీటి అడుగు నుంచి ప్రయోగించే క్షిపణి. 30 కిలోమీటర్ల దూరంలో ఉండే లక్ష్యాలను ఛేదించేందుకు జలాంతర్గామి నుంచి శత్రునౌకల పైకి దీన్ని ప్రయోగిస్తారు.

# కాంగ్రెస్‌కు షాకివ్వబోతున్న సచిన్ పైలట్

## 11న కొత్త పార్టీ?



**జైపూర్, జూన్6:** మరో నాలుగైదు నెలల్లో ఎన్నికలుజరగనుండగా రాజస్థాన్ కాంగ్రెస్‌లో అసమ్మతి సెగలు రగులుతూనే ఉన్నాయి. ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్, మాజీ డిప్యూటీ సిఎం సచిన్‌పైలట్ మధ్య గత నాలుగేళ్లుగా జరుగుతున్న ఆధిపత్యపోరు చల్లార్చడానికి అధిష్ఠానం చేస్తున్న ప్రయత్నాలు అంతగా ఫలించడంలేదు. ఈ నేపథ్యంలో సచిన్‌పైలట్ సొంత కుంపటి పెట్టుకోవడానికి సిద్ధమైనట్లు ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఆయన కాంగ్రెస్‌తో తెగదెంపులు చేసుకుని, కొత్త పార్టీని ప్రకటించబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ముహూర్తం జూన్11గా నిర్ణయించినట్లు సమాచారం. గత ఎన్నికల సమయంలో రాజస్థాన్ కాంగ్రెస్ పిసిసి చీఫ్‌గా ఉన్న సచిన్‌పైలట్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించారు. తనకు సిఎం పదవి దక్కుతుందని భారీగా ఆశలు పెట్టుకున్న సచిన్‌కు హైకమాండ్ మొండిచేయి చూపించింది. అశోక్ గెహ్లాట్‌కు కట్టబెట్టడంతో అప్పటి నుంచి అసంతృప్తితో రగిలిపోతున్నారు. 2020లో తిరుగుబావుటా ఎగరవేసిన తన వర్గం ఎమ్మెల్యేలు 17 మందితో క్యాంపు రాజకీయాలకు తెరతీశారు. కానీ, అధిష్ఠానం నచ్చచెప్పడంతో అలక వీడారు. అప్పటి నుంచి అశోక్ గెహ్లాట్, సచిన్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతోంది. వీలుచిక్కినప్పుడల్లా సిఎంను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. ఇద్దరి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవల సొంత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాదయాత్ర సైతం చేసి వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో అధిష్ఠానం ఇద్దరిని పిలిచి సయోధ్య చేసింది. అంతా సర్దుకుంటుందని కాంగ్రెస్ ఊపిరి పీల్చుకునే లోపు సచిన్‌పైలట్ బాంబు పేల్చేందుకు సిద్ధమయ్యారు. ఈ యేడాది డిసెంబర్‌లో రాజస్థాన్ శాసనసభకు ఎన్నికలు జరుగనుండగా సచిన్‌పైలట్ వ్యవహారం చర్చనీయాంశమయింది. సిఎం పదవి కోసం ఇప్పటిదాకా ఆయన ప్రయత్నిలు ఫలించక పోవడంతో చివరకు కొత్త పార్టీ పెట్టుకోవాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆయన పెట్టబోయే పార్టీ పేర్లు ప్రచారం ఊపందుకున్నాయి. 'ప్రోగ్రెసివ్ కాంగ్రెస్', లేదా రాజ్‌జనసంఘర్ష్ పార్టీ అనే పేర్లను పరిశీలిస్తున్నారని ఇప్పటికే ఇసి వద్ద రిజిస్టర్ చేయించారని సమాచారం. జూన్ 11న తన తండ్రి రాజేశ్‌పైలట్ వర్ధంతి కావడంతో ఆ రోజునే పార్టీ పేరు ప్రకటించడం ఏ కారణం అని అంటున్నారు. యేటా ఆ రోజు తన అభిమానులతో భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు సచిన్‌పైలట్ నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగానే కొత్త పార్టీ ప్రకటించబోతున్నట్లు సచిన్ మద్దతుదారులు సమాచారం వస్తోంది.

## కుక్క మాంసం ఎగుమతుల నిషేధం కొట్టివేసిన హైకోర్టు

**గువాహతి, జూన్ 6:** కుక్క మాంసం ఎగుమతులు విక్రయాలపై నిషేధం విధిస్తూ నాగాలాండ్ సర్కారు తీసుకున్న నిర్ణయాన్ని గువాహతి హైకోర్టుచెందిన కోహిమా బెంచ్ కొట్టివేసింది. వాణిజ్య అవసరాలకోసం కుక్కల దిగుమతి వాటితో వర్తకం, రెస్టారెంట్లలో వాణిజ్య ప్రతి పదికన అమ్మకాలు, వాటి మాంసం విక్రయాలను నిషేధిస్తూ నాగాలాండ్‌కేబినెట్ నిర్ణయించింది. నిషేధ ఉత్తర్వులు జారీచేసేందుకు ప్రధాన కార్యదర్శి తగిన వ్యక్తి కాదని హైకోర్టు వెల్లడించింది. నిజానికి ఈనిషేధం 2020 నవంబరులోనే సింగిల్‌బెంచ్ ధర్మాసనం తాత్కాలికంగా నిలిపివేసింది. దీనిపై ఇపుడు హైకోర్టు కోహిమా బెంచ్ జస్టిస్ మర్లివంకున్ ఆధ్వర్యంలోని ధర్మాసనం తీర్పుచెప్పింది. కోహిమా మున్సిపల్ కౌన్సిల్‌పరిధిలో శునకాలతో వ్యాపారం నిర్వహించే లైసెన్స్‌డ్ వర్తకులు ఈ పిటిషన్‌దాఖలుచేసి రాష్ట్రప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్‌చేసారు. ఆహారభద్రత చట్టాన్ని తప్పుగా అన్వయిస్తూ రాష్ట్రప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలచేసిందని ఆరోపించారు. జంతు వులు అనే నిర్వచనం కింద శునకాలను పేర్కొనని విషయాన్ని జడ్జి లేవనెత్తారు. శునకాల వర్తకంతో పిటిషనర్లు ఆదాయం ఆర్జిస్తున్న విషయాన్ని గుర్తుచేస్తూ వారికి అనుకూలంగా ఆదేశాలు జారీచేసారు.



## అఫ్ఘానిస్థాన్‌లో బాంబుపేలుడు

### డిప్యూటీ గవర్నర్ మృతి

**కాబూల్, జూన్6:** అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్లకు గట్టి దెబ్బ తగిలింది. ఆ దేశంలోని బదాక్షన్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్ నాసిర్ అహ్మద్ అహ్మది కారుబాంబు పేలుడులో మృతి చెందారు. ఈ ఘటన విషయాన్ని ప్రావిన్షియల్ అధికారి వెల్లడించారు. ప్రావిన్షియల్ ఇన్ఫర్మేషన్ ఆఫీస్ అధిపతి ముజాహిదీన్ అహ్మది మాట్లాడుతూ కారు బాంబు పేలుడులో నాసిర్ అహ్మద్ అహ్మది, ఆయన డ్రైవర్ సహా మరణించగా మరో ఆరుగురు పౌరులు ఈ దాడిలో గాయపడ్డారు అని తెలిపారు. ఈ బాంబుపేలుడు వెనుక ఎవరున్నారన్న విషయం మాత్రం ఇప్పటి వరకు స్పష్టంగా తెలియరాలేదు. చాలా వారాల తర్వాత తాలిబన్ పాలనలో చోటు చేసుకున్న అతిపెద్ద పేలుడు ఇదే. ఆత్మాహుతి దాడికి పాల్పడిన వ్యక్తి ఓ కారులో పేలుడు పదార్థాలను నింపుకుని అహ్మది ప్రయాణిస్తున్న వాహనం సమీపంలోకి దూసుకొచ్చి పేల్చేసుకున్నాడు. ఈ ప్రావిన్స్‌లో సాంస్కృతిక, సమాచార విభాగానికి అహ్మది అధిపతిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఐసిస్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా తాలిబన్ ప్రభుత్వం ఇప్పటికే దాడులు మొదలుపెట్టింది. మరోవైపు ఐసిస్ ఉగ్రవాదులు పలునగరాల్లో తీవ్రమైన దాడులు చేశారు. మార్చిలో బల్ఖ ప్రావిన్స్ గవర్నర్‌ను చంపినట్లు ప్రకటించుకొంది. గనులశాఖ అధిపతిని కూడా బాంబు పేలుడులో హత్య చేసింది.

## ఒడిశా ఘటనలో విద్యుత్ షాక్‌తోనే 40 మంది మృతి!



**భువనేశ్వర్, జూన్ 6:** ఒడిశాలో గతవారం మూడు రైళ్లు ఢీకొన్న ఘోర ప్రమాదంలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలో ఇప్పటి వరకు 278 మంది దుర్మరణం చెందిన విషయం విదితమే. అయితే ఇందులో కనీసం 40 మంది విద్యుత్ షాక్ వల్లే ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించిన ఓ పోలీసు అధికారి వెల్లడించారు. ప్రమాదం తర్వాత ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది పట్టాలు తప్పిన బోగీల నుంచి మృతదేహాలను బయటకు తీశారు. అయితే ఇందులో కనీసం 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలైన ఆనవాళ్లు కనిపించలేదని సదరు పోలీసు అధికారి తెలిపారు. ఇదే విషయాన్ని ప్రభుత్వ రైల్వే పోలీసులు కూడా తమ ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో లైవ్ ఓవర్‌హెడ్ కేబుల్ తెగి బోగీలపై పడిందని, దీంతో విద్యుత్ షాక్ జరిగిందని రైల్వే పోలీసులు తెలిపారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ గూడ్స్ రైలును ఢీకొట్టిన తర్వాత ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు పట్టాలు తప్పాయి. ఇందులో కొన్ని పక్కనున్న ట్రాక్‌పై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో బెంగళూరు- హౌవ్‌డా ఎక్స్‌ప్రెస్ రావడంతో, ఆ రైలు పట్టాలు తప్పిన కోరమాండల్ బోగీలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు ఓవర్‌హెడ్ లోటెన్షన్ లైన్ విద్యుత్ తీగలు తెగి బోగీలపై పడ్డాయి. దీంతో విద్యుదాఘాతం కూడా చోటు చేసుకుంది. బోగీల మధ్య నలిగిపోవడంతో చాలా మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా ఛిద్రమయ్యాయి. అయితే దాదాపు 40 మృతదేహాలపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. రక్తస్రావం జరిగిన ఆనవాళ్లూ లేవు. బోగీలపై లోటెన్షన్ వైర్ పడి విద్యుత్ ప్రసరించడంతో వీరు కరెంట్ షాక్‌కు గురై చనిపోయి ఉండొచ్చని భావిస్తున్నాం అని ఆ పోలీసు అధికారి వెల్లడించారు. ఈ ప్రమాదంపై ఒడిశా పోలీసులు కేసు నమోదు చేశారు. నిర్లక్ష్యంతో ప్రాణాలకు హాని కలిగించడం, మరణాలకు కారణమవ్వడం వంటి అభియోగాలతో ఈ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం ఉందన్న ఆరోపణలు రావడంతో సిబిఐ రంగంలోకి దిగింది.

## బ్రిజ్ భూషణ్ ఇంటికి ఢిల్లీ పోలీసులు



**లక్నో, జూన్ 6:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటోన్న బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ ఇంటికి మంగళవారం ఢిల్లీ పోలీసులు చేరుకున్నారు. విచారణ నిమిత్తం ఉత్తర ప్రదేశ్‌లోని ఆయన ఇంటివద్దకు వెళ్లారని తెలిసింది. రెజ్లర్లు చేసిన ఆరోపణలకు సంబంధించి 12 మంది వాంగ్మూలం రికార్డు చేశారు. అంతేకాకుండా బ్రిజ్‌భూషణ్ మద్దతుదారులను కొందరిని ప్రశ్నించారు. ఇందులో భాగంగా ఎంపీని ప్రశ్నించారో లేదో తెలియాల్సి ఉంది. ఇక ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటివరకూ 137 మంది వాంగ్మూలాలను రికార్డు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా పనిచేసిన బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్లు కొద్ది నెలలుగా ఢిల్లీలో నిరసన వ్యక్తం చేశారు.

# ఉక్రెయిన్‌లో నోవా కఖోవ్కా డ్యామ్ పేల్చివేత!

## ముంచుకొచ్చిన వరద



**కీవ్, జూన్ 6:** ఉక్రెయిన్ భయపడినంతా జరిగింది. మంగళవారం తెల్లవారుజామున నీపర్ నదిపై ఉన్న నోవా కఖోవ్కా డ్యామ్‌ను పేల్చివేయడంతో నీటి వరద ముంచుకురావడం మొదలైంది. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖెర్సాన్‌కు 30 కిలోమీటర్ల దూరంలోని ఈ డ్యామ్ వ్యూహాత్మకంగా చాలా కీలకమైంది. గత కొన్ని నెలలుగా ఈ డ్యామ్ సమీపంలో భారీగా దాడులు జరుగుతున్నాయి. తాజాగా దక్షిణ ఉక్రెయిన్ మిలటరీ కమాండ్ ఈ ఘటనపై స్పందిస్తూ రష్యా దళాలే దీనిని పేల్చివేశాయని ఆరోపించింది. మరోవైపు ఆక్రమిత ఉక్రెయిన్‌లోని రష్యా అధికారులు మాత్రం ఇది ఉగ్రదాడి అని చెబుతున్నట్లు పేర్కొంది. దీనిపై స్థానిక రష్యా మేయర్ వ్లాదిమిర్ లియోనేటివ్ మాట్లాడుతూ అర్ధరాత్రి రెండు గంటల నుంచి కఖోవ్కా డ్యామ్‌పై వరుసగా దాడులు జరుగుతున్నాయి. ఆ దాడులకు గేటు వాల్యులు దెబ్బతిన్నాయి. ఫలితంగా నీటి లీకులు మొదలయ్యాయి. కొద్దిసేపటికే నియంత్రించలేని విధంగా నీరు కిందకు ప్రవహించడం మొదలైంది' అని వెల్లడించారు. ఖెర్సాన్‌లో లోతట్టు ప్రాంతాలను ఖాళీ చేయాలని అధికారులు సూచించారు. ఐదున్నర గంటల్లో వరద అక్కడకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఈ డ్యామ్ పేల్చివేతతో స్థానికంగా ఉన్న ప్రజలు ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. వేల మంది ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని రష్యా అధికారిక మీడియా పేర్కొంది. మరోవైపు నీపర్ నదికి తూర్పు తీరాన ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నవారు వెంటనే ఖాళీ చేయాలని ఉక్రెయిన్ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, అత్యవసరమైన పత్రాలు, నిత్యావసరాలు తీసుకొని ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. మైఖోలావిక, ఓల్హివ్క, లివో, టియాంగికా, పోనియాటివ్కా, ఇవానివ్కా, టోకరివ్కా వంటి గ్రామాలను ఖాళీచేయాలని సూచించారు. డ్యామ్ పేల్చివేతను ఉక్రెయిన్ అధికారులు పర్యావరణ విధ్వంసంగా అభివర్ణించారు. డ్యామ్ విధ్వంసంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అత్యవసర భేటీ నిర్వహించనున్నారు. దీనిలో నేషనల్ సెక్యూరిటీ, డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు పాల్గొననున్నారు. ఈ డ్యామ్ 30 మీటర్ల ఎత్తు, కొన్ని వందల మీటర్ల పొడవు ఉంది. 1956లో కఖోవ్కా జలవిద్యుత్తు కేంద్రంలో భాగంగా నిర్మించారు. ఈ రిజర్వాయర్‌లో 18 క్యూబిక్ కిలోమీటర్ల నీటిని నిల్వ ఉంచే సామర్థ్యం ఉంది. ఇది గ్రేట్ సాల్ట్ లేక్‌లోని నీటికి సమానం. ఈ డ్యామ్ వరద ఖేర్సాన్ వైపు ప్రవహించి నష్టం సృష్టించగలదు. గతేడాది అక్టోబర్‌లో ఈ డ్యామ్‌ను ఉక్రెయిన్ దళాలు తిరిగి స్వాధీనం చేసుకొన్నాయి. నాటి నుంచి ఆనకట్టను పేల్చివేస్తారనే భయాలు నెలకొన్నాయి. తాజాగా ఈ డ్యామ్ పేల్చివేతతో ఉక్రెయిన్ కరెంటు కష్టాలు మరింత పెరగనున్నాయి.

# ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఉగ్రవాదమే

## అంతర్జాతీయ కోర్టులో వాదనలు వినిపించిన ఉక్రెయిన్

**హేగ్(నెదర్లాండ్స్), జూన్ 6:** ఐక్యరాజ్య సమితిపరిధిలోని అత్యున్నత న్యాయస్థానం ఇంటర్నేషనల్‌కోర్టులో ఉక్రెయిన్ తన వాదనలను ప్రారంభించింది. రష్యాను ఉగ్రవాద దేశంగా పోలుస్తూ ఉక్రెయిన్‌లోని ఉన్నతస్థాయి దౌత్య అధికారి తన వాదనలు కోర్టులో వినిపించారు. ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ (ఐసిజె)లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు సంబంధించి నమోదుచేసిన కేసులో తన దేశం తరపున న్యాయ మూర్తుల ముందు తన వాదనలు వినిపించారు. 2014లో రష్యా క్రిమియాపై దండయాత్రను



కూడా ఈ కేసుకు లింక్ చేసారు. తూర్పు ఉక్రెయిన్‌లోని క్రిమియా ప్రాంతాలని సాయుధ తిరుగుబాటు దారులు ఆక్రమించారని గత ఏడాది ఫిబ్రవరిలో రష్యా దండయాత్రకు ముందే ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యా ఆక్రమించిందని వాదించారు. రష్యా దండ యాత్రలో నష్టపోయిన ప్రాంతాలకు పరిహారం చెల్లించాలని ఆదేశించాలని క్యీవ్ రాయబారి అంతర్జాతీయ కోర్టు న్యాయ మూర్తులకు విజ్ఞప్తిచేసారు. మలేసియా విమానం ఎంఎహెచ్17 నాటి సంఘటనకు సంబంధించి కూడా పరిహారం చెల్లించాలని వాదించింది. 2014లో రష్యా మద్దతున్న తిరుగుబాటుదారులు ఈ విమానాన్ని గాలిలోనే పేల్చివేయడంవల్ల 298 మంది ప్రయాణికులు, క్రూసిబ్బంది మృతి చెందారు. ఉక్రెయిన్ దౌత్యవేత్త కోరోనెవిచ్ మాట్లాడుతూ యుద్ధభూమిలో ఉక్రెయిన్‌ను గెలిచే స్థితిలో రష్యాలేదని పౌరుల మౌలిక వనరులను లక్ష్యంగాచేసుకుని దాడులు చేస్తోందని, ప్రజల్లో అలజడిని రేకెత్తించే లక్ష్యంతో యుద్ధ నిబంధనలు సైతం విస్మరిస్తోందని తెలిపారు. రష్యా నోవాకకోవ్‌కాలోని భారీ డ్యామ్‌ను పేల్చివేయడంద్వారా పౌరులను అక్కడినుంచి ఖాళీచేయించే కుట్రలు చేసిందని, అలాగే పర్యావరణాన్ని కూడా రష్యా దెబ్బతీస్తోందని ఝపోరిఝుఝియా అణు విద్యుత్‌ప్లాంట్‌బ ద్రత పేరిట వాతావరణ సమతుల్యతను కూడా దెబ్బతీస్తోందని వాదించారు. రష్యా చర్యలు అన్నీ కూడా ఉగ్రవాద చర్యలుగా ఉన్నాయని వాదించారు. నాలుగురోజుల పాటు అంతర్జాతీయ కోర్టులో ఉక్రెయిన్ తరపున వాదనలు విన్నారు. డ్యామ్ కూల్చివేతకు సంబంధించి రష్యా పరిహారం చెల్లించాలని హైడ్రో ఎలక్ట్రిక్‌స్టేషన్‌ను కూడా పేల్చివేసిందని, మాస్కో ఆక్రమించుకున్న ప్రాంతంలోనే ఈ ప్లాంట్లు ఉన్నాయని వాదించింది. ఉక్రెయిన్ తరపున హేగ్ కోర్టులోని న్యాయవాదులు తమప్రభుత్వ తరపున వాదనలు వినిపించారు. ఇక రష్యా వంతుగా గురువారం నుంచి వాదనలు ఉంటాయి. ఇరువైపులా మరో వారం రోజులపాటు సాక్ష్యాధారాలు చూపించేందుకు అవకాశం ఇస్తారు. తర్వాత ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం నెలలపరిధిలోనే తీర్పు వెలువరిస్తుంది. అంతర్జాతీయ చట్టాలను రష్యాసమాఖ్య ఉల్లంఘించిందని రకోనినేవిచ్ తెలిపారు. గడచిన 16 నెలల్లో ప్రపంచం ఈ అంధకారంలో ఉన్న నిజాలపై మేలుకొందని, ఉక్రెయిన్‌తో లింక్ ఉన్న అనేక కేసులతో ఈ కేసు విచారణ కూడా ముడిపడి ఉందని క్యీవ్‌దౌత్యవేత్త తెలిపారు

## ప్రపంచదేశాల్లో 68.99 కోట్లకు చేరిన వైరస్ కేసులు

### 68.87 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, జూన్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు మరింతగా నమోదవుతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈ వైరస్ తాకిడి మరింతగా ఉంది. మంగళవారం నాటిక ఇప్రపంచ దేశాల్లో మొత్తం 68.99 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.87 లక్షలమందిచనిపోయారు. మరో 37,749 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.24కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.94 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5708 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.24 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 6025 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.47 లక్షలమంది చనిపోయారు. మరో 15,261 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.13 కోట్లకుపైగా ఉంటే మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,05,668 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,778 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,79,469 మందిపరిస్థితి మరింతగా ఆందోళనకరంగా మారిందని తెలుస్తోంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో 1.44కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,314 మంది చనిపోయారు. రికవరీలు 1.42 కోట్లకుపైగా ఉంటే మరో 1,43,709 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు ప్రకటించాయి.

## ఖలిస్థాన్ 'టైగర్ ఫోర్స్'పై ఎన్‌ఐఎ దృష్టి

### ఏకకాలంలో10 చోట్ల దాడులు

**ఖలిస్థాన్, జూన్ 6:** ఉగ్ర గ్రూప్ ఖలీస్థాన్ టైగర్‌ఫోర్స్ (కెటిఎఫ్)కు చెందిన 10 స్థావరాలపై మంగళవారం ఉదయం నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) దాడులు చేస్తోంది. పంజాబ్‌లోని తొమ్మిది చోట్ల, హరియాణాలో ఒక చోట ఈ దాడులు జరుగుతున్నాయి. ఉగ్ర సంస్థలకు నిధుల సేకరణ, పాక్ నుంచి ఆయుధాలు, పేలుడు పదార్థాలను రప్పించడం వంటి తీవ్రమైన ఆరోపణలపై ఈ తనిఖీలు జరుగుతున్నాయి. గతేడాది ఆగస్టు 20వ తేదీన పలువురిపై సుమోటోగా కేసులు నమోదు చేసింది. మే 19న కెనడాకు చెందిన ఉగ్రవాది అర్ష్ దల్లా సన్నిహితులు అమృత్‌పాల్‌సింగ్, అమ్రిత్క్ సింగ్‌లను అరెస్టు చేసింది. వీరు మనీలా నుంచి భారత్‌లో అడుగు పెట్టగానే అదుపులోకి తీసుకొంది. వీనిపై అప్పటికే ఢిల్లీ కోర్టు జారీచేసిన నాన్‌బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీరిద్దరూ అర్ష్ దల్లా తరపున ఖలిస్థాన్ టైగర్ ఫోర్స్ కార్యకలాపాలను భారత్‌లో విస్తరించేందుకు పనిచేస్తున్నట్లు తేలింది. ఈ క్రమంలో మరో మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది మన్‌ప్రీత్‌సింగ్‌తో కలిసి పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఈ ఇద్దరు నిందితులు పాక్ నుంచి ఆయుధ స్మగ్లింగ్, ఉగ్రసంస్థల్లోకి యువతను ఆకర్షించడం వంటివి చేస్తున్నట్లు తెలిసింది.

## ఆపరేషన్ బ్లూ స్టార్ చర్యకు 39 యేళ్లు !

**న్యూఢిల్లీ, జూన్6:** పంజాబ్‌లోని స్వర్ణదేవాలయంలో 1984లో జరిపిన సైనికచర్యకు నేటితో 39 యేళ్లు పూర్తయ్యాయి. ఆలయంలో దాక్కున్న మిలిటెంట్లను పట్టుకునేందుకు భారత సైన్యం చేపట్టిన చర్య అది. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు చేపట్టిన సైనిక చర్యలో 83 మంది భారత సైనికులు అమరులయ్యారు. అందులో వేర్పాటువాద నేతలు హతమయ్యారు. అనంతరం చోటుచేసుకున్న పరిణామాలు దేశచరిత్రలో ఓ మారణహోమానికి దారితీశాయి. పంజాబ్‌లో కొందరు స్వతంత్ర దేశం కావాలంటూ చేపట్టిన ఆందోళన ఖలిస్తాన్ ఉద్యమానికి దారి తీసింది. ఈ ఉద్యమం వివాదాస్పద నేత జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే సారథ్యంలో నడిచింది. ఇదే సమయంలో సిక్కుల పవిత్ర స్థలమైన అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని భింద్రన్‌వాలే స్థావరంగా మార్చుకోవడం ఆందోళనకు కారణమయింది. తన అనుచరుల సహాయంతో అక్కడి నుండే పోలీసులపై దాడులు చేయిస్తుండటంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. దేవాలయం వద్ద డిఐజి స్థాయి అధికారిని దుండగులు కాల్చి చంపడంతో పరిస్థితులు చేయిజారిపోయాయి. దీంతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ భారత సైన్యంతో సంప్రదించి ఖలిస్తాన్ వేర్పాటువాదులను నిర్బంధించాలని ఆదేశించారు. వారు చేపట్టిన ఆపరేషన్ బ్లూ స్టార్ అతిపెద్ద సైనిక చర్యల్లో ఒకటిగా నిలిచింది. భారత సైన్యం భింద్రన్‌వాలేతో పాటు ఇతర ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ ఆపరేషన్‌లో 83 మంది భారత సైనికులు అమరులు కాగా, 236 మంది గాయపడ్డారు. 493 మంది వేర్పాటువాదులు, పౌరులు మరణించగా, 500 మందిని సైన్యం అదుపులోకి తీసుకుంది. అయితే ఈ ఆపరేషన్ జరిగిన నాలుగు నెలకే సిక్కు బాడీగార్డుల చేతిలో ప్రధాని ఇందిరాగాంధీ హత్యకు గురయ్యారు. ఈ ఘటన జరిగి 39 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇటీవల అమృతపాల్‌సింగ్ నేతృత్వంలో జరిగిన ఆందోళన దృష్ట్యా అక్కడ భారీ స్థాయిలో పోలీసులు భద్రతను ఏర్పాటు చేశారు.



## హోంమంత్రి అమిత్‌షాతో డీల్ అన్నది అవాస్తవం

### చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి హామీ బజరంగ్‌పూనియా వెల్లడి



**న్యూఢిల్లీ, జూన్ 6:** కేంద్రహోంమంత్రితో తాము జరిపిన చర్చల సారాంశాన్ని బయటికిలీక్‌చేయవద్దని చెప్పిన ప్రభుత్వ ప్రతినిధులవైపునుంచే ఇపుడు సమాచారం లీక్ అవుతోందని నిరసన శిబిరంలోని రెజ్లర్ భజరంగ్‌పూనియా ఆరోపించారు. రెజ్లింగ్‌సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగిక వేధింపులపై ఆయన్ను అరెస్టుచేయాలని, చీఫ్ పదవినుంచి తొలగించి మళ్లీ ఎన్నికలు నిర్వహించి కొత్త కార్యవర్గం ఎన్నికచేయాలని డిమాండ్‌చేస్తూ నిరసన చేస్తున్న రెజ్లర్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపిన సంగతి తెలిసిందే. హోంమంత్రితో ఒక డీల్‌కుదిరిందన్న వార్తలను భజరంగ్ పూనియా ఖండించారు. అయితే అమిత్‌షా తమకు ప్రస్తుతం దర్యాప్తుజరుగుతున్నందున పూర్తికానీయండి, చట్టం అందరికీ సమానమేనని హామీ ఇచ్చారని చెప్పారు. అయితే అమిత్‌షాహామీలతో తాము నిరసనను విరమించలేమని, వ్యూహాత్మక విధానంలో నిరసన దీక్షలు కొనసాగుతాయని అన్నారు. అమిత్‌షాతో కలిసి చర్చలుజరిపినందున ఒక నిర్ణయానికివచ్చారని, ఇక నిరసన దీక్షలవల్ల ఫలితంలేదన్న పుకార్లను పూనియా కొట్టివేసారు. అథ్లెట్లుప్రభుత్వ స్పందనపై ఎంతమాత్రం సంతోషంగా లేరని, ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించినట్లు ఎక్కడ స్పష్టతలేదని పూనియా అన్నారు. రాత్రి 11 గంటలకు సమావేశం ప్రారంభం అయిందని, పూనియాతోపాటే సాక్షిమాలిక్, సంగీతా ఫొగట్, సత్యవర్త్ కాడియన్‌లు ఈ చర్చల్లో పాల్గొన్నారు. నిష్పాక్షిక దర్యాప్తుజరిపి రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏడుగురు మహిళా రెజ్లర్లు తమపై జరిపిన లైంగిక వేధింపులను వివరించారని వారిలో ఒక మైనర్‌కూడా ఉందన్నారు. చట్టం అందరికీ సమానమేనని, చట్టాన్ని తన పని తాను చేయనీయాలని కోరారని పూనియా అన్నారు. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మాత్రం మామీ ఇచ్చారని పూనియా చెప్పాడు.

## రూ.58.6 లక్షలకోట్ల రుణభారంతో పాకిస్థాన్

**ఇస్లామాబాద్, జూన్ 6:** పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకునిపోయింది. ఆదేశం రుణభారం వచ్చే మూడేళ్లకు 77.5 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా. షెహబాజ్‌షరీఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం వచ్చే మూడేళ్లలో విదేశీ రుణాలు 77.5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. 2026 నాటికి ఈమొత్తాలను పాకిస్థాన్ షరీఫ్‌ప్రభుత్వం చెల్లించాలి. ఈ మొత్తంలో మూడొంతులభాగం చైనాకే చెల్లించాల్సి ఉంటుంది. జూన్‌నెలలోనే వందకోట్ల డాలర్లు చైనాసేఫ్ డిపాజిట్‌లకు చెల్లించాలి. అలాగే చైనా ఇచ్చిన 1.4 బిలియన్ డాలర్ల రుణం కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఏటికేడాది పాకిస్థాన్ రుణాలు 34.1శాతం చొప్పున పెరుగుతున్నాయి. గత ఏప్రిల్ చివరినాటికి 58.6 లక్షలకోట్ల పాకిస్థానీ రూపాయలు రుణభారంతో ఉన్నట్లు తేలింది. నెలవారీగాచూస్తే 2.6శాతంచొప్పున రుణభారం పెరుగుతోంది. దేశీయ రుణాలు 36.5 లక్షలకోట్లుగా ఉన్నాయి. విదేశీ రుణాలు కూడా 37.6శాతంపెరిగి 22 లక్షలకోట్ల పాకిస్థానీ రూపాయలుగా ఉన్నట్లు తేలింది. వార్షిక పద్ధతిలోచూస్తే విదేశీ రుణాలు 49.1శాతం చొప్పున వృద్ధిచెందాయి. పాకిస్థాన్ స్టేట్‌బ్యాంకు గణాంకాలే ఈ రుణభారం పెరుగుదలను సూచిస్తున్నట్లు తేలింది. దేశీయ రుణభారంలో ఫెడరల్ ప్రభుత్వం జారీచేసిన బాండ్లే అధికంగా ఉన్నాయి. ఇవన్నీ కాలపరిమితి ముగియడంతో చెల్లించాల్సి ఉంటుంది. ఈ బాండ్లు సుమారు 25 లక్షలకోట్ల పాక్‌రూపాయల విలువైన రుణాలతో సమానం.



దేశీ రుణాల్లో స్వల్పకాలిక రుణాలు 7.2 లక్షలకోట్లు ఉంటే అరక్షిత రుణాలు 2.9 లక్షలకోట్లు రూపాయలుగా ఉన్నట్లు తేలింది. నేషనల్ సేవింగ్స్ స్కీంలద్వారా పొందిన మొత్తాలని పాక్ ఆర్థిక గణాంకాలే చెపుతున్నాయి. పాక్‌ప్రభుత్వం గడచిన కొంతకాలంగా చెల్లింపుల్లో సమతుల్యత లేని స్థితిలో ఉంది. ఒక్కనెలరోజులకు మాత్రమే దిగుమతి బిల్లుల చెల్లింపులకు సరిపోతుందని విదేశీ కరెన్సీ ఖజానా మొత్తం కరిగిపోతున్నట్లు వెల్లడి అవుతోంది. ఇక రుణాలపై తీసుకున్న వడ్డీలు రానున్న రెండేళ్లలో రెట్టింపు అయ్యే ప్రమాదం ఉందని ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఇకద్రవ్యోల్బణం అయితే 36.4శాతానికి చేరింది. దక్షిణాసియాలోనే అత్యంత గరిష్టస్థాయిలో పాక్‌ద్రవ్యోల్బణం ఉంది. మార్చినెలలో 35.4శాతం ఉంటే ఏప్రిల్‌నాటికి 36.4శాతానికి పెరిగిందని అర్థగణాంక బ్యూరో స్వయంగాప్రకటించింది. ఇక విదేశీ జమలపరంగా కూడా 13శాతం తగ్గాయి. ఇంటర్‌బ్యాంక్, ఓపెన్, గ్రేమార్కెట్లనుంచి డాలర్‌రేట్లు పెరగడంవల్లకూడా పాక్‌రూపాయి భారీ క్షీణతను ఎదుర్కొంది. డాలరుతో పాక్‌రూపాయి చెలామణి 285నుంచి 286 రూపాయలుగా చెలామణీ అవుతోంది. ఓపెన్ మార్కెట్‌లో అయితే 310 నుంచి 314 రూపాయలవరకూ డాలర్ కరెన్సీతో పాక్‌రూపాయి చెలామణి ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్థికరంగ సంస్థలు, పెట్టుబడుల కంపెనీలు ఇతర విదేశీ సంస్థలు పాక్ పెట్టుబడులపరంగా కేవలం 253 మిలియన్ డాలర్లుగా మాత్రమే లాభాలతో ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 1.3 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.

# ఈ మండపం ఎంత కాలానికి పూర్తి చేస్తారు?

## యేళ్లుగా సాగుతూనే ఉన్న నిర్మాణం

**శ్రీకాళహస్తి, జూన్ 6 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ విభాగం పనుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వారి నిర్లక్ష్యానికి నిదర్శనం రాజగోపురం,బిక్షాల గాలిగోపురం మధ్య ఏళ్ళ తరబడి సాగుతూనే ఉన్న 'వాహనాల మండపం' నిర్మాణం.రూ.కోటి అంచనాలతో నిర్మిస్తున్న వాహనాల మండపం నిర్మాణాన్ని అధికారులు స్థపతి ఆదేశాలంటూ కుడివైపు 30 అడుగులు మార్చారు. మొదట ఈ మండపం నిర్మాణాన్ని తాము తీసుకుంటామని సంఘం పట్టుబట్టి పనులు తీసుకున్నారు.కానీ పునాదులు పూర్తి చేయలేక తమ వల్లకాదని చేతులెత్తేశారు.దాంతో రాతికట్టడాల్లో అనుభవం ఉన్న శ్రీధర్‌రెడ్డికి పనులు అప్పగించారు. ఆయన పనులు తీసుకొని రెండేళ్ళు



గడిచినా శ్లాబ్ స్థాయికి వచ్చింది. ఏళ్ళు గడిచిపోతున్నాయి.కానీ నిర్మాణాలు మాత్రం పెరగలేదు.ఇంకెంతకాలం సాగుతుందో ఏమో.. శ్రీకాళహస్తి పట్టణ నిర్మాణం సందర్భంగా ఆ నాటి రాజులు నిర్ణయాత్మకంగా వ్యవహారించారు.ఇక్కడ దేవాంగుల మండపం ఉండేది. అక్కడ స్వామి అమ్మవార్లను ఉత్సవాలకు తెచ్చినపుడు రాజగోపురం నుంచి మండపం వద్దకు తెచ్చి ప్రతిష్టించి అక్కడ నుంచి వాహనాల మండపంలో ఉంచి వాహనాలపై అధిష్టించి గ్రామోత్సవానికి పంపటం ఆనవాయితి. ఇందుకు నాడు పరిపాలించిన రాజులు వాహనాల మండపాన్ని దానికి పక్కనే విడిది గృహం, నిర్వహణకు ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఏర్పాట్లు చేసారు. దానిని దేవాంగుల సంఘం నిర్వాహాకులు సత్రం ఎదురుగా దుకాణాలు ఏర్పాటు చేసుకొని నిర్వహించే వారు.

**గోపుర నిర్మాణానికి తొలగింపు తరువాత నిర్లక్ష్యం:**

శ్రీకాళహస్తిలో శ్రీకృష్ణదేవరాయలు విజయ యాత్రలో భాగంగా ఇక్కడ సుమారు140అడుగుల ఎత్తు గల రాజగోపురాన్ని నిర్మించారు. ఇది సుమారు 400 సంవత్సరాల పాటు మనుగడ సాధించింది. తరువాత శిధిలావస్థకు చేరుకుంది. 1988 తరువాత రోజు రోజుకు గోపురం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. 2010లో రాజగోపురం కుప్పకూలింది. ఈ గోపురం పునర్నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య నవయుగ కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించారు. వారు 2017 నాటికి పూర్తి చేసి మహాకుంభాభిషేకం నిర్వహించారు. గోపురనిర్మాణానికి దేవాంగుల మండపం అడ్డంగా ఉందని తొలగించారు. తరువాత అదేస్థాయిలో మండపం నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. 2017లో అప్పటి ధర్మకర్తల మండలి,స్థానిక నాయకుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కొత్త మండపం నిర్మాణానికి భారీ ఎత్తున శంకుస్థాపన చేసారు. అయితే వారిప్రయత్నం ఫలించలేదు. శిలాఫలకానికే పరిమితం అయ్యారు. వారు రెండేళ్ళు పరిపాలించినా దేవాంగుల మండపం నిర్మాణానికి రాయిపడలేదు. తరువాత 2019లో వచ్చిన ప్రభుత్వం తరువాత గత ఏడాది ధర్మకర్తల మండలిని నియమించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టుబట్టి నిర్మాణానికి సంబంధించిన ఫైల్ కదిలించారు.కానీ పనులు మాత్రం మరో శివరాత్రి గడచిపోయింది.కానీ స్వామి అమ్మవార్లను పందిళ్ళలోనే గడిపారు.ఇక మండపం నిర్మాణానికి గతంలో వాస్తుప్రకారం నిర్మాణాలు జరిపితే ప్రస్తుతం ఈ నిర్మాణానికి 30 అడుగులు దక్షిణం వైపుకు జరిపారు.

**మరో నెలలో పూర్తి చేస్తాం:ఇఇ** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో నిర్వహిస్తున్న వాహనాల మండపం నిర్మాణానికి సంబంధించి ప్రభాతవార్త ఇంజనీరింగ్ విబాగాన్ని వివరణ కోరగా వాహనాల మండపం రూ.కోటితో చేపట్టామన్నారు. అయితే మొదట పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు వదలిపెట్టారని అయితే శ్రీధర్‌రెడ్డిని ఒప్పించి అప్పగించామన్నారు. స్థపతి పరిశీలనలతోనే మండపంను దక్షిణం వైపుకు మార్చామన్నారు.

ఇక దేవస్థానం రాళ్ళతోనే పనులు చేపట్టారు. కొత్త రాళ్ళు వచ్చాయని వాటిని భరద్వాజతీర్థంలో నిల్వచేసామన్నారు. మరో నెలలో నిర్మాణం పూర్తి చేస్తామని వివరించారు.

# కనకదుర్గమ్మ హుండీ లెక్కింపులు



కేంద్రమంత్రి మరియు విజయవాడ సబ్ కలెక్టర్లతో ఈవో

**ఇంద్రకీలాద్రి, జూన్ 6, ప్రభాతవార్త :**

ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో మంగళవారం రక్షక సిబ్బంది, బ్యాంకు అధికారులు, పాలక మండలి సభ్యులు, ఎస్‌పిఎఫ్ మరియు వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, ఆడిట్ అధికారులు డిఏవో కె.ఎన్ వెంకటేశ్వరరావు, బి.ధనలక్ష్మి, ఏఏవో ఎంవివిఎస్ శర్మ, సిహెచ్ నాంచారయ్య'ల సమక్షములో స్వీయ పర్యవేక్షణలో 15 రోజులకు గాను రూ.2,70,67,270/-లు నగదుగాను, 586 గ్రాములు బంగారం రూపకంగాను, 5 కేజీల 856 గ్రాములు వెండిరూపకం గాను, ఆన్‌లైన్ హుండీ ద్వారా రూ.1,03,537/-లు లభించిందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

- దుర్గమ్మ సన్నిధిలో ప్రముఖులు :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం కేంద్ర త్రాగునీరు మరియు పారిశుధ్య శాఖ కార్యదర్శి విని మహాజన్, విజయవాడ సబ్ కలెక్టర్ అదితి సింగ్, ఆలయానికి రాగా, శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వీరికి ఆశీర్వచనం చేయగా ఈవో ప్రసాదము, శేషవస్త్రములు అందచేశారు.

# రైల్వే కౌంటర్ తొలగింపుపై అధికారులకు వినతి

## - వారం రోజులు గడువు ఇచ్చిన రైల్వే అధికారులు

## - జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభాకర్

**అమలాపురం బ్యూరో, జూన్ 6,(ప్రభాతవార్త):** అమలాపురంలో రైల్వే కౌంటర్ తొలగింపు విషయమై విజయవాడ రైల్వే ఆఫీసులో సీనియర్ డిసిఎం వి.రాంబాబు, డిఆర్ఎం ఎస్ మోహన్‌ని కలిసి వినతిపత్రం అందించగా తక్షణం స్పందించి వారం రోజులు గడువు ఇచ్చినట్లు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడారు. గత రెండు సంవత్సరాలు క్రితం మున్సిపల్ రెంటు బాగా తక్కువగా ఉండేదని ఇప్పుడు ఆ రెంటు మూడు ఇంతలు పెరిగిందన్నారు. గత మూడు నాలుగు సార్లు మేము రెంటు తగ్గించమని రిక్వెస్ట్ చేశామని కానీ మున్సిపల్ అధికారులు స్పందించలేదని దానివల్ల మార్పు చేయాల్సి వస్తుందన్నారు. దగ్గరలో ఉన్న యానం రైల్వే కౌంటర్‌కి అక్కడ రెండు జీరో మెయింటెనెన్స్ ఉందని అందువల్ల అక్కడ కొనసాగుతుందని రైల్వే అధికారులు తెలిపారన్నారు. ఇక్కడ కూడా అలాగే మాకు జీరో మెయింటినెన్స్ ఏర్పాటు చేస్తే ఆఫీస్ కంటిన్యూ చేస్తామని అధికారులు చెప్పారని ప్రభాకర్ అన్నారు. అధికారులతో మాట్లాడుతూ ప్రధానంగా అమలాపురం జిల్లా హెడ్ క్వార్టర్ అని ఇక్కడ 22 మండలాలు 315 గ్రామాలు ఆధారపడి ఉన్నాయని రైల్వే బుకింగ్‌కి ఇక్కడ ప్రజలు రాజమహేంద్రవరం వెళ్లాల్సి వస్తుందన్నారు. అది దృష్టిలో ఉంచుకుని స్వర్గీయ మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసి బాలయోగి ప్రజల సౌకర్యార్థం ఇక్కడ రైల్వే కౌంటర్ వచ్చేలాగా కృషి చేశారని దానిని మీరు తొలగిస్తే ప్రయాణికులు చాలా



ఇబ్బందులకు గురవుతారని , పైగా తపాలా ఆఫీస్‌కి శనివారం, ఆదివారం సెలవు దినాలని దానివల్ల చాలా ఇబ్బందులకు గురి అవుతారని మీరు చెప్పే ఈ సమస్యను నేను మున్సిపల్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లి మీరు కోరే విధంగా జరిగే విధంగా కృషిచేస్తానని తాత్కాలికంగా ఈ నిర్ణయాన్ని వాయిదా వేసుకుని ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని ప్రభాకర్ అధికారులను కోరానని తెలిపారు. ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తక్షణం స్పందిస్తుందని ప్రభాకర్ అన్నారు.

# అనుమానాస్పద స్థితిలో కెమికల్ కంపెనీ

## అసిస్టెంట్ మేనేజర్ ప్రకాష్ కుమార్ నాయక్ మృతి

**జగ్గయ్యపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని ఆటోనగర్‌లో గల వివిఎస్‌ఎన్ ల్యాబరెటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రకాష్ కుమార్ నాయక్ (42) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. చిల్లకల్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ బివి రామారావు తెలిపిన వివరాల ప్రకారం వివిఎస్‌ఎన్ కెమికల్ కంపెనీ జనరల్ మేనేజర్ కొండ శశికాంత్ ఇచ్చిన ఫిర్యాదుతో సిఆర్‌పిసి సెక్షన్ 174 ప్రకారం కేసు నమోదు చేశారు. కంపెనీ లో గత 8 నెలలుగా అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న ప్రకాష్ కుమార్ నాయక్ ఒరిస్సాలోని కొటక్ జిల్లాకు చెందిన వ్యక్తి. గత మూడు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న నాయక్ సోమవారం



ఉదయం డ్యూటీకి వచ్చి తన ఆరోగ్యం సరిగా లేదని రూముకు వెళ్ళినట్లు, అక్కడ మద్యం సేవిస్తూ మంగళవారం ఉదయం తన రూములో మృతి చెందినట్లు కంపెనీలో పనిచేస్తున్న సాయి దుల్ ఇస్లాం అనే వ్యక్తి ఫోన్ చేయటంతో జిఎం శశికాంత్ వెళ్ళి పరిశీలించి మృతి చెందివున్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు ఎస్ఐ వివరించారు. అసలు ఏమి జరిగింది అనే విషయాలపై కేసు దర్యాప్తులోవుంది.

# డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తూ నిర్మాణ పనులకు శ్రీకారం

**జగ్గయ్యపేట, జూన్ 6, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని మాంసం, చేపల మార్కెట్ ప్రాంతం, పలు ఇతర వార్డుల్లో దాదాపు రెండు దశాబ్ధాలుగా నిర్మాణానికి నోచుకోని డ్రైనేజీ పనులకు



**మాంసం, చేపల మార్కెట్ ప్రాంతాలు, ఇతర వార్డుల్లో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు.**

మంగళవారం శ్రీకారం చుడుతూ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపనచేసి వెంటనే పనులు ప్రారంభింపజేశారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ పట్టణంలోని 1వ వార్డు, 6వ వార్డులను అనుసంధానంచేస్తూ, 8, 9, 28 వార్డులలో కూడా డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టినట్లు వెల్లడించారు. ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాదుల దృష్టికి డ్రైనేజీ సమస్యలను తీసుకువెళ్ళగా వారు స్పందించి సచివాలయ ప్రత్యేక నిధులతో డ్రైనేజ్ నిర్మాణాలకు తోడ్పడ్డారన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ షేక్ సిరాజూన్ సత్తార్ మాట్లాడుతూ మాంసం, చేపల మార్కెట్ వద్ద డ్రైనేజీ గోడ కూలిపోయి 20 సంవత్సరాలు అవుతుందని, నిర్మించాలని చేసిన కృషితో రూ.5 లక్షల నిధులతో పనులు ప్రారంభింపజేయటం జరిగిందన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు సిరాజూన్ సత్తార్, వట్టెం మనోహర్, సామినేని మనోహర్, షేక్ ఖాదర్‌బాబు, కమిషనర్ మల్లేశ్వరరావు, వైసిపి నాయకులు కె శామ్యూల్, పి పుల్లారావు, కాశీ కిషోర్, కాసర్ల బాలస్వామి, పి రంగారావు, జి సుభాష్, వీ శ్రీను, కె శ్రీను, భాను ప్రకాష్, టిడిపి ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణంలో నాలుగు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం

జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలోని హెడ్ వాటర్ వర్క్స్ యూనిట్ వద్ద మంచినీటి సరఫరా పైపులు పగిలిపోవటం వలన నాలుగు రోజులపాటు నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లు తుందని, సాధ్యమైనంత వరకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామని మంగళవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. మూడు దశాబ్ధాలుగా వాడుతున్న వాల్వులు పాడైపోవటంతో యుద్ధప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టినా ఈనెల 10వ తేదీ వరకు నీటి సరఫరాను పైపులైన్ల ద్వారా చెయ్యటం సాధ్యం కాదని, అప్పటి వరకు పట్టణ పౌరులు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవానలని ఆయన సూచించారు. కాగా మున్సిపల్ కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం జగనన్న అందించే సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను చైర్మన్ రాఘవేంద్ర ఆవిష్కరించారు.

# బల్క్‌డ్రగ్ పరిశ్రమతో మత్స్యకారుల బతుకులు ఛిద్రం

## - నిర్బంధ ప్రజాభిప్రాయ సేకరణ దారుణం

## - రాజశేఖర్‌రెడ్డి హామీ బల్క్ డ్రగ్ పరిశ్రమలో పట్టించుకోరా?

## - హౌస్ అరెస్టు చేయడంపై మాజీ ఎమ్మెల్సీ వర్మ మండిపాటు

**కాకినాడ బ్యూరో, జూన్ 6,(ప్రభాతవార్త):** బల్క్ డ్రగ్ పరిశ్రమతో వేల మత్స్యకారుల కుటుంబాల జీవితాలు చిద్రం అయిపోతాయని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్‌ఎన్ వర్మ అన్నారు. తొండంగి మండలం కె.పెరుమళ్ళపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన బల్క్ డ్రగ్ పరిశ్రమపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న టిడిపి నాయకులనున పోలీసులు మూలపేటలో అడ్డుకున్నారు. పోలీసులు అడ్డుకోవడం, నిర్బంధించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాలుష్య పరిశ్రమ కారణంగా మత్స్యకార జీవితాలతో పాటు తీర ప్రాంత ప్రజల జీవితాలు కూడా సర్వనాశనం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమకు సంబంధించి డ్యూ ప్రోసిజర్, ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి టామ్ టామ్ అనుమతులు, డిపిఆర్ అని రహస్యంగా ఉంచడంపై ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నాయకులతో పాటు అధికారులు కూడా గూడుపుఠాణిగా వ్యవహరించడం దారుణమన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి తొండంగి, కొత్తపల్లి మండలాలకు సంబంధించి కాలుష్య రహిత పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేశారని ఆ అనుమతులను కాదని కాలుష్య పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏంటని అన్నారు. అరబిందో ఫార్మా కంపెనీలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి 40శాతం వాటాలు ఉండటం వలన కాలుష్య పరిశ్రమలకు అనుమతినిస్తున్నారని, మీరు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు ఇవే పరిస్థితులు వద్దని నేడు అదే పరిశ్రమలు స్థాపించడం ఆంతర్యం ఏమిటన్నారు. పరిశ్రమలు విడుదల చేసిన కాలుష్యాలు కారణంగా తుని, పిఠాపురం నియోజకవర్గాలలోని తొండంగి, కొత్తపల్లి మండలాలు కనుమరుగయ్యే పరిస్థితి వస్తుందన్నారు. తీర ప్రాంతంలో ఉన్న ఈ హ్యాచరీలలో సుమారు 30వేల మంది కార్మికులు



పనిచేస్తున్నారని అవి కూడా సర్వనాశనం అయిపోయే పరిస్థితి వస్తుందన్నారు. నిర్మిస్తున్న హార్బర్ దేనికి పనికి రాకుండా పోతుందన్నారు. ఇప్పటికైనా ఈ పరిశ్రమను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిర్బంధించిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానందరెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వితన సంస్థ ఇచ్చిన జీలుగ విత్తనాలు నకిలీ కాదు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రైతులకు విక్రయించిన జీలుగ విత్తనాలు నకిలీవి కావని వైరా మండల వ్యవసాయ అధికారి శ్రీరామోజి పవన్‌కుమార్ అన్నారు. రైతులు అభ్యంతరం తెలిపిన జీలుగ విత్తనాలను ఆయన మంగళవారం పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేసిన జీలుగ విత్తనాలు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సరఫరా చేసిందన్నారు. అయితే ఈ విత్తనాల్లో నలుపు రంగు, పుచ్చువి ఉండటంతో రైతులు నకిలీగా అపోహ పడ్డారని చెప్పారు. రైతుల ఫిర్యాదు మేరకు విత్తనాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ విత్తనాలు తమకు వద్దని రైతులు స్పష్టం చేయడంతో వైరా సొసైటీకి వాటిని వెనక్కి ఇచ్చినట్లు వెల్లడించారు. అనంతరం మరల వేరే జీలుగ విత్తనాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. రైతులు వ్యతిరేకించిన విత్తనాలను వ్యవసాయ శాఖ మొలక శాతం పరిశీలించిన తర్వాతే వాటిని పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ సబ్సిడీపై పంపిణీ చేసిన జీలుగ విత్తనాల గురించి రైతులు ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు.

**వైరా మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్**

రంగుల్లో జీలుగ విత్తనాల విక్రయం

వెనక్కి ఇచ్చి ఆందోళన చేసిన రైతులు

ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు, దళారులు రాష్ట్రంలో నకిలీ విత్తనాలను విక్రయించి రైతులను మోసం చేయడం సర్వసాధారణం. నకిలీ విత్తనా విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం, అధికారులు హెచ్చరిస్తుంటారు. అయితే వ్యవసాయ అధికారులు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నకిలీ విత్తనాలను రైతులకు విక్రయించడం తీవ్ర సంచలనం అయింది. నకిలీ విత్తనాలను అరికట్టాల్సిన వ్యవసాయ శాఖ వాటిని రైతులకు అంటగట్టింది. తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నుండి సొసైటీ గోదాములకు నకిలీ విత్తనాలను సరఫరా చేయడం చర్చనీయాంశమైంది. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 3వ తేదీన ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన రైతు దినోత్సవం సభలో ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులకు జీలుగ విత్తనాల కూపన్లు పంపిణీ చేశారు. అనంతరం సోమవారం తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నుండి వచ్చిన జీలుగ విత్తనాలను రైతులకు అందచేశారు. విత్తనాభివృద్ధి సంస్థ నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి 1495/పి568, 569 నెంబరు కలిగిన రెండు లాట్లలో 830 బస్తాల జీలుగ విత్తనాలు వచ్చాయి. వైరా మండలంలోని సోమ వారం గ్రామానికి చెందిన 72 మంది రైతులకు 310 జీలుగ బ్యాగులను అధికారులు పంపిణీ చేశారు. ప్రభుత్వ సబ్సిడీ పోను 30 కేజీల జీలు బ్యాగ్‌కు 842.70 రూపాయలను రైతులు చెల్లించారు. అయితే రైతులు ఇంటికి తీసుకెళ్లిన విత్తనాలను పరిశీలించగా, నకిలీవిగా తేలాయి. ఈ విత్తనాలు పలు రంగుల్లో ఉండటంతో ఆగ్రహించిన రైతులు మంగళవారం తీసుకవచ్చి సొసైటీ సిబ్బందికి వెనుక్కి ఇచ్చారు. తమకు నకిలీ విత్తనాలు ఎందుకు విక్రయించారని రైతులు ఆందోళనకు దిగారు. విత్తనాభివృద్ధి సంస్థ పేరున ముద్రించిన బ్యాగుల్లో నకిలీ విత్తనాలను విక్రయించడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఇంజిన్ లోపంతో రష్యాలో దిగిన ఎయిర్ ఇండియా విమానం

**న్యూఢిల్లీ, జూన్ 6:** న్యూఢిల్లీనుంచి శాన్‌ఫ్రాన్సిస్కోవెళుతున్న ఎయిర్ఇండియా విమానం సాంకేతిక లోపంతో వెంటనే రష్యాకు మార్గాన్ని బదలీచేసుకుని అత్యవసర ల్యాండింగ్‌చేసింది. రష్యాలోని మగదాన్ ఎయిర్‌పోర్టులో సురక్షితంగా దిగిందని అధికారులు తెలిపారు. విమానంలో మొత్తం 216 మంది ప్రయాణీకులు 16 మందిక్రూ సిబ్బంది ఉన్నారు. ఎయిర్ ఇంవడియాకు చెందిన ఎఐ173 విమానం ఢిల్లీనుంచి శాన్‌ఫ్రాన్సిస్కోవెళ్లేందుకు బయలుదేరింది. మార్గమధ్యంలో తన ఇంజన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీనితో పైలట్లు అప్రమత్తం అయి విమానాన్ని సురక్షితంగా దారిమళ్లించి రష్యాలోని మగదాన్ ఎయిర్‌పోర్టులో దించారని ఎయిర్ఇండియా ప్రతినిధి తెలిపారు. ప్రయాణీకులకు అన్నిరకాల సౌకర్యాలను కల్పించామని ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లుకూడాచేసామని సత్వరమే వారిని వారివారి గమ్యస్థానాలకు పంపిస్తామని ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. విమానానికి ప్రస్తుతం అత్యవసర తనిఖీలు జరుగుతున్నట్లు వివరించింది. రష్యా ఏవియేషన్ అధికార సంస్థ రోసావియాట్సియా ఇందుకు సంబంధించి ఎయిర్ఇండియానుంచి రిజర్వు ఎయిర్‌క్రాఫ్ట్ ల్యాండింగ్ అయ్యేందుకు అనుమతినిచ్చింది.

# రెడ్డి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు

## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కడప వైద్యవిభాగం, జూన్ 6, ప్రభాతవార్త:** రెడ్ల సామాజిక వర్గానికి సంబంధించి వారిలో ఉన్న పేదలు అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయిస్తామని, రెడ్డి సామాజిక వర్గానికి పెద్ద పీట వేస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మంగళవారం స్థానిక పుత్తా ఎస్టేట్‌లో రెడ్ల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రెడ్డి సామాజిక వర్గంలో చాలా మంది హత్యలకు గురయ్యారని సీఎం జగన్ పదవి చేపట్టిన 12 రోజులకే లింగాల మండలంలో హత్య జరిగిందని రెడ్డి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. రాయలసీమలో రెడ్ల పౌరుషం కలవారని ఆత్మాభిమానం ఉన్న వారని రెడ్లలో పేదలకు న్యాయం జరిగే విధంగా ఆదుకుంటామని సూచించారు. చక్రాయపేట జడ్పీటీసీ నాగభూషణరెడ్డి ఇళ్ల వైసీపీ నాయకులు పగలగొట్టారని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారన్నారు. అదే విధంగా టీడీపీ నాయకులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుడు నాగభూషణంరెడ్డి, సిద్ధంరెడ్డి వెంకట శివారెడ్డి, పార్థసారధిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు ఎస్సీ, ఎస్టీ, బీసీల మాదిరిగానే తమకు కార్పొరేషన్ నిధులు ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి 90% సబ్సిడీ ఇచ్చేవారని అది అమలు చేసి పొలానికి కంచె కూడా ఏర్పాటు చేసేలా అవకాశాలు కల్పించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు ఇచ్చిన విధంగా ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వాలని సింగల్



పేమెంట్‌తో పాత బకాయిలు చెల్లించాలని కోరడం జరిగింది. రాజంపేట, రైల్వేకోడూరుకు చెందిన రెడ్డినాయకులు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అరటి, మామిడి, బొప్పాయి తదితర పంటలకు గిట్టుబాటు ధర కల్పించి దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా రైతుకే లాభం చేకూరేలా చూడాలని కోరారు. స్పందించిన నారా లోకేష్ మన ప్రభుత్వం వచ్చిన వెంటనే అన్ని విధాలా రెడ్లకు సాయం చేస్తామని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# సైక్లోన్ బైపర్ జోయ్ తుఫానుగా మారనున్న అల్పపీడనం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడిన ఆవర్తనం అల్పపీడనంగా మారింది. మంగళవారం ఉదయం అల్పపీడనంగా మారి ఉత్తరం వైపునకు వెళ్లి తూర్పు, మధ్య అరేబియా సముద్రం, ఆగ్నేయం దిశగా కదులుతూ రానున్న 12 గంటల్లో తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) వెల్లడించింది. దీనికి సైక్లోన్ బైపర్ జోయ్‌గా పేరు పెట్టారు. దీని ప్రభావంతో ఈ నెల 10వ తేదీ వరకూ కేరళ, కర్నాటక, మణిపుర్, అరుణాచల్ ప్రదేశ్‌తో సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వచ్చే ఐదు రోజుల్లో కేరళ, లక్షద్వీప్, దక్షిణ కర్నాటకలలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

ఈ నెల 7,10 తేదీల్లో అండమాన్, నికోబార్ దీవులలో, ఈ నెల 10వ తేదీ వరకూ కేరళ, 9, 10 తేదీలలో దక్షిణ కర్నాటకలో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. వచ్చే ఐదు రోజుల్లో బీహార్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వేడి గాలులు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలియచేసింది.

**తెలంగాణలో ఈదురు గాలుల బీభత్సం**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులు భీబత్సాన్ని సృష్టించాయి. మంగళవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. అకస్మాత్తుగా భారీ గాలులు వీయడంతో చెట్లు విరిగి పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు కరెంటు స్తంభాలు విరిగిపడి విద్యుత్ సరఫరా నిలిచింది. జగిత్యాల జిల్లాలో ఈదురు గాలులు, వర్షానికి కోరుట్ల, మెట్‌పల్లి జాతీయ రహదారిపై భారీ వృక్షాలు కూలిపోయాయి.



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య

# సిద్దిపేట జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు భేష్

## కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో నీటి సంరక్షణ చర్యలు సమర్థవంతంగా ఉన్నాయని కేంద్ర జలశక్తి అభియాన్ అధికారి వేద్‌వీర్ ఆర్య అన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలో నీటి సంరక్షణపై కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ అండ్ అడిషనల్ ఫైనాన్స్ సలహాదారు వేద్‌వీర్ ఆర్య నేతృత్వంలోని కేంద్ర జలశక్తి అభియాన్ బృందం సభ్యులు సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో నీటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. కేంద్ర జలశక్తి అధికారి వేద్‌వీర్ ఆర్యా మాట్లాడుతూ జిల్లాలో వర్షం నీటిని ఒడిసి పట్టడం, నీటి సంరక్షణకు జిల్లాలో చేపట్టిన పనులు చాలా బాగా ఉన్నాయని అభినందించారు. భూగర్భ జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు చేపట్టిన ఫలితాలు కనబడుతున్నాయన్నారు. నీరు అనేది మానవ జీవితంలో అతి ముఖ్యమైందన్నారు. మానవ శరీరంలో సైతం 75 శాతం నీరు ఉంటుందన్నారు. నీటి సంరక్షణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు నీటి సంరక్షణ కోసం నీటి సంరక్షణ, వర్షం నీరును ఒడిసి పట్టేందుకు చెక్ డ్యాములు, ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్ల నిర్మాణం, అటవీ ప్రాంతాల్లో రాక్ ఫీల్ డ్యామ్స్, చెక్ డ్యాములు, వాటర్ సాసర్ల నిర్మాణం, స్ట్రంచుల నిర్మాణం, వ్యవసాయ రంగంలో వరికి బదులు తక్కువ సాగునీటితో సాగయ్యే అయిల్‌ఫామ్ తదితర ప్రత్యామ్నాయ పంటల సాగు,బిందు సేద్యం, గ్రామలు, మున్సిపాలిటీలలోనీటి సంరక్షణ కార్యక్రమాలపై సంబంధితశాఖ అధికారులు ప్రాజెక్టర్ ద్వారా వివరించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజా మిల్‌ఖాన్, అటవీశాఖ అధికారి శ్రీనివాస్, డిఆర్డీఓ చంద్రమోహన్‌రెడ్డి, ఎడిఓ శివ ప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి కవిత, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్ అధికారులు తదిరతులు పాల్గొన్నారు.

# హోంలో ఉంటున్న బాలికపై అత్యాచారం

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 6, ప్రభాతవార్త:** సంరక్షకుడే రాక్షసుడ య్యాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికపై అత్యాచారానికి పాల్పడిన చిన్నాన్న ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన ఇది. తల్లిదండ్రులు లేని బాలికను సంరక్షించాల్సిన వాడే రాక్షసుడిగా ప్రవర్తించాడు. హోంలో ఆశ్రయం పొందుతున్న బాలికను తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. తల్లిదండ్రులులేని 15 యేళ్ల బాలికను ఏప్రిల్‌లో అమ్మమ్మతోపాటు చిన్నాన్న(28) వరుసయ్యే ఓ వ్యక్తి హోంలో చేర్పించారు. ఇటీవల పరీక్షలు ఉండటంతో వాటికి హాజరయ్యేందుకు ఆ బాలికను నిందితుడు తీసుకువెళ్లాడు. ఉన్నత చదువులు చదివిస్తానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాధిత బాలికకు ఓ సెల్‌ఫోన్ ఇచ్చి తిరిగి హోంలో దించి వెళ్లాడు. ఆ తర్వాత బాలిక సెల్‌ఫోన్‌ను రహస్యంగా భద్రపరుచుకుని అప్పుడపుడు నిందితుడితో మాట్లాడింది. ఇది గమనించిన హోంలోని ఇతర బాలికలు విషయాన్ని నిర్వా హకులకు తెలిపారు. బాలిక వద్ద నుంచి సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్న నిర్వా హకులు ఆమెను ప్రశ్నించారు. దీనితో బాధిత బాలిక అసలు విషయం చెప్పింది. నిర్వాహకులు మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం స్వాధీనం

## ఇద్దరు నిందితుల అరెస్టు



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్ జూన్ 6, ప్రభాతవార్త :** ఇద్దరు స్మగ్లర్లు శరీర అంతర్భాగంలో బంగారాన్ని దాచుకొని తీసుకువస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కస్టమ్స్ అధికారులు పసికట్టి పట్టుకున్నారు.ఈ సంఘటన మంగళవారం తెల్లవారుజామున రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటు చేసుకున్నది.దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికులు అనుమానాస్పదంగా తిరుగుతుండగా కస్టమ్స్ అధికారులు వారిని అనుమానించి తనిఖీలు నిర్వహించారు.ఇద్దరు వ్యక్తులు పేస్టు రూపంలో తయారు చేసిన బంగారాన్ని తమ శరీర అంతర్భాగంలో దాచుకొని తీసుకువస్తున్నట్లు గుర్తించారు.వారి వద్ద నుండి ఒక్క వెయ్యి 705 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ కోటి రూపాయలకు పైగా ఉంటుందని కస్టమ్స్ అధికారులు తెలియజేశారు.స్మగ్లర్లు అనేక పద్ధతుల ద్వారా బంగారాన్ని స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నప్పటికి ఎప్పటికప్పుడు కస్టమ్స్ అధికారులు వారి ఆట కట్టిస్తున్నారు.అయినప్పటికి నిందితులు బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చి పోలీసులకు పట్టుబడుతున్నారు.

# ఆంధ్ర వారికే చేపపిల్లల కాంట్రాక్టులు!

- మత్స్యకారులను నిండా ముంచిన బిఆర్ఎస్ పార్టీ
- టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎవరూ కాంట్రాక్టర్లు లేరని, ఆంధ్రకు చెందిన కాంట్రాక్టర్లకే చేప పిల్లల కాంట్రాక్టులు ఇస్తున్నారని టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో అధికార పార్టీ కొత్త డ్రామాకు తెరలేపిందన్నారు. అధికార పార్టీ మత్స్యకారులను నిండా ముం చిందన్నారు. చేప పిల్లల పంపిణీలో 30శాతం కమిషన్‌లు తీసుకున్నారన్నారు. కమీషన్ తీసుకోకుండా ఏ పనిచేయడం లేదన్నారు. జూన్ 8న ప్రభుత్వ నిర్వహించే చెరువుల పండగను బహిష్కరిద్దాం అని పిలుపునిచ్చారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 8న చెరువుల పండగ చేయాలని అని ప్రజలను మరో విధంగా మభ్యపెట్టాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా మత్స్యకారులను మోసం చేస్తూ ఇప్పుడు ఇప్పుడు చెరువుల పండగ అని ఎట్లా నిర్వహిస్తారన్నారు. నాసి రకమైన చేప పిల్లలను పంపిణీ చేయటంతోటి 60శాతం ఉత్పత్తి అవ్వకుండానే చనిపోతున్నాయన్నారు. నాసిరకమైన ఎదిగిన చేపలను తింటున్న ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. ఆంధ్రా కంపెనీ పేర్లు మారుతాయి,కానీ సేమ్ కాంట్రాక్టర్లకు కాంట్రాక్టులు ఇస్తున్నారన్నారు. పరోక్షంగా, ప్రత్యక్షంగా బిఆర్ఎస్ నేతలు వారి లబ్ది కోసం దళారీ దారులను దోచి పెడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలనుమోసం చేస్తున్నారన్నారు. మత్యకారులు అందరు చెరువుల పండా చేయాలి, లేకపోతే సభ్యత్వం కాదని ప్రభుత్వం అంటుని, నాసిరకం చేప పిల్లలను పంపిణీచేస్తూ ప్రజల జీవితాల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న వీళ్లకు సభ్యత, సంస్కారం ఉందా అంటూ ప్రశ్నించారు.రాష్ట్రంలో ఉన్న మత్యకారులు తమ హక్కులను కాపాడుకోవాలి అంటేప్రభుత్వం చేపడుతున్న జూన్ 8న చేపడుతున్న చెరువుల పండగను బహిష్కరిద్దామని పిలుపునిద్దామన్నారు. మత్యకారులందరూ ఒక్క తాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

# హోమిబాబా ఒలింపియాడ్స్ క్యాంప్ సెలక్షన్స్‌లో నారాయణ విద్యాసంస్థల జైత్రయాత్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 6:** హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన ఒలింపియాడ్స్‌లో నారాయణ విద్యార్థులు అదరగొట్టారు. ఓరియంటేషన్ కమ్ సెలక్షన్ క్యాపర్‌లో కఠినమైన ఎంపిక ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత, 6 మంది సభ్యుల బృందంలో ఇద్దరు నారాయణ విద్యార్థులు సోహం పెడ్నేకర్, కనిష్క జైన్‌లు ఎంపికయ్యారు. ఫైనల్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తారు. 2023 డిసెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు థాయ్‌లాండ్‌లో జరగనున్న 20వ ఐజెఎస్ఓ ఫైనల్స్‌లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే జట్టులో 6 స్థానాలకు 2 స్థానాలను కైవసం చేసుకోవడం




ద్వారా నారాయణ స్కూల్స్‌కి చెందిన విద్యార్థులు అర్హత సాధించి తమదైన ముద్ర వేశారు. ఐజెఎస్ఓ అనేది సైన్స్ పట్ల మక్కువతో పాటు 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న విద్యార్థుల కోసం ఒక అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే పోటీ. ఐజెఎస్ఓ ప్రధాన లక్ష్యం యువ విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానం,అవగాహనను ప్రోత్సహించటం,సైన్స్ పట్ల వారి ఆసక్తని పెంపొందించటం. ఈ ప్లాట్‌ఫారమ్ వివిధ దేశాల నుంచి ప్రతిభావంతులైన యువకులను సవాలు చేసే శాస్త్రీయ పరీక్షల్లో పోటీ పడేలా చేస్తుంది.

పోటీలో పాల్గొనేవారు వారి సైద్ధాంతిక పరిజ్ఞానం, సమస్క పరిష్కార నైపుణ్యాలు,శాస్త్రీయ భావనలపై ఆచరనాత్మక అవగాహనపై పరీక్షించబడతారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి. శరణి నారాయణ మీడియాతో మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా నారాయణ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. సబ్జెక్టు బేసిక్స్‌పై స్ట్రాంగ్ ఫౌండేషన్‌తో పాటు ఫండమెంటల్స్‌లో కూడా సమగ్ర అవగాహన కలిగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్కూల్ విద్యకు ఆధునిక విద్యావిధానాలు జోడించి విద్యనందిస్తున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచం విసిరే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ నిరంతరం విజేతగా నిలిచేలా ఆత్మవిశ్వాసాన్ని విద్యార్థుల్లో నింపుతున్నామన్నారు. ఘన విజయం సాధించిన విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కె.పునీత్ ప్రత్యేకంగా అభినందించారు.

**ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో పిజిక్స్ ఒలింపియాడ్‌లో అపూర్వ ప్రతిభ చూపిన నారాయణ విద్యార్థులు**

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్,భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ అస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ జూనియర్ విభాగంలో అద్భుత ప్రతిభతో నారాయణ విద్యార్థులు అకట్టుకున్నారు. 2023 సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రీస్‌లో జరగనున్న ఐఓఏఏ జూనియర్ విభాగంలో భారత దేశానికి ప్రాతనిధ్యం వహించే జట్టులో 3 స్థానాల్లో 2 స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుతమైన విజయాన్ని సాధించారు. ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ ఆన్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ ఒలింపియాడ్‌లో భారత దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి ముగ్గురు విద్యార్థుల్ని కౌన్సిల్ ఎంపిక చేసింది.

ఇది ఇండియన్ నేషనల్ ఆస్ట్రానమీ(జూనియర్) ఒలింపియాడ్(ఐఎన్ఏఓ జూనియర్) ఆధ్వర్యంలో కార్యక్రమం ద్వారా నిర్వహించబడినది. కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా పదో తరగతి విద్యార్థి నారాయణ సిద్దార్థ్ గోపాల్ ఓరియంటేషన్-కమ్-సెలక్షన్ క్యాంప్(ఓసిఎస్‌సి)లో థియరీ,ప్రాక్టికల్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న మరో నారాయణుడు సాత్విక్ పట్నాయక్, అతనితో ఎంపికైన జట్టులో సభ్యునిగా చేరాడు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు సింధూర, పి.శరాణిమ మాట్లాడుతూ ఈ గర్వించదగ్గ క్షణాన్ని పంచుకుంటూ, విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అవిశ్రాంతగా మద్దతు ఇచ్చిన అధ్యాపకులు, మార్గదర్శలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

## బాధిత కుటుంబాలకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పరామర్శ

**మహబూబ్‌నగరన్ ప్రతినిధి, జూన్ 6, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని రేగడిగడ్డ తండా శివారులో సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. వివరాల్లోకి వెళ్తే.. అభంగపట్నం, మల్కాపూర్ గ్రామాలకు చెందిన వడ్డె పెద్దరాజు, కుమారస్వామిలు ఇద్దరు బైక్, టీవీఎస్ చాంప్‌పై బయలుదేరారు. రేగడిగడ్డ తండా వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. అభంగపట్నం గ్రామానికి చెందిన వ్యక్తి హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. మరోవ్యక్తి మల్కాపూర్‌కు చెందిన రోజూకూలీ. బైక్‌పై అతని భార్య కూడా ఉండడంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో మహబూబ్‌నగర్ జిల్లా జనరల్ దవాఖానకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం రాత్రి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని బాధితులకు భరోసానిచ్చారు.



మంత్రి గంగుల కమలాకర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

# 130 బిసి కులాలకు రూ. లక్ష రుణానికి చర్యలు తీసుకోండి

## మంత్రి గంగుల కమలాకర్‌కు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్,జూన్ 6,ప్రభాతవార్త:** గతంలో సిఎం కెసిఆర్ ప్రకటించిన విధంగా బిసిబంధు పథకం ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని అలాగే ఇటీవల ప్రకటించిన లక్ష రూపాయల రుణం పథకాన్ని బిసి జాబితాలోని 130కులాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఎంపి. ఆర్.కృష్ణయ్య బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను కోరారు. ఈమేరకు మంగళవారం సెక్రటేరియట్‌లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రం వ్యాప్తంగా బిసిలలో ఉన్న 16 ప్రధాన డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిబంధు, లక్షరుణంతోపాటు పెండింగ్‌లో ఉన్న 5లక్షల 47వేల దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు పూర్తి ఫీజులు చెల్లించాలని కోరామన్నారు. మంత్రి స్పందిస్తూ తమ డిమాండ్లను ముఖ్యమంత్రితో చర్చించి బిసిలలోని అన్నికులాలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కృష్ణయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ, అల్లంపల్లి రాంకోటి తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1పేపర్ లీకేజీపై రాష్ట్రపతి, ప్రధానికి లేఖ రాశాం

## ఎన్ఎస్‌యుఐ రాష్ట అధ్యక్షుడు బల్మూరి వెంకట్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** గ్రూప్-1 పేపర్ లీకేజీపై రాష్ట్రపతి, ప్రధానికి లేఖ రాసినట్లు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నేరస్థులతో మళ్లీ పరీక్షలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గ్రూప్ 1 పేపర్ లీకేజీలో ఎ1లో ఉన్న ప్రవీణ్‌కి గ్రూప్ 1 పరీక్ష రాయడానికి బోర్డు సెక్రటరీ అనితా రామచంద్రరణన అనుమతి ఎలా ఇస్తారనిప్రశ్నించారు. గత సంవత్సరం ఆగస్టు 26న జూనియర్ లైన్‌మెన్ పరీక్షల్లో మాస్ కాపియింగ్ జరిగిందని పోరాటం చేస్తే దాని రద్దు చేస్తామన్నారు. మళ్లీ ఫిబ్రవరి 2న జూనియర్ లైన్‌మెన్ పరీక్ష నిర్వహించారన్నారు. అసిస్టెంట్ ఇంజనీరింగ్ పరీక్ష రెండు బోర్డులు నిర్వహించాయి.

అందులో రమేష్ లీక్ చేసిన పేపర్ ఏంటో బయటపెట్టాలి. రమేష్‌పేరు బయటకు రాగానే రిజల్డ్ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కీసరలో గీతాంజలి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మాస్ కాపియింగ్ జరిగిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని బోర్డుల పేపర్లు లీక్ చేసిందన్నారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లు కూడా ప్రభుత్వ తప్పుని కప్పి పుచ్చుతున్నారన్నారు.

# రైతులపై సర్కారు కక్ష పూరితచర్యలు

## కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఒక వైపు దశాబ్ది ఉత్సవాలు ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని, మరోవైపు రైతుల పట్ల కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళ వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి ఫిషర్‌మెన్ చైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రకు వెళ్లి కిసాన్ సర్కార్ అని ప్రగల్భాలు పలకడం కాదు, రాష్ట్రంలో బాధ పడుతున్న రైతుల కన్నీళ్లు తుడవాలి. రూ.2లక్షల తీసుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వలేదా? రూ.3లక్షల కమిషన్ తీసుకుని దళిత బంధు ఇవ్వలేదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ నెంబర్ వన్ అంటున్నావు, నేను చేప్పున్న ఆరోపణలపై స్పెషల్ సిట్ వేయాలని డిమాండ్ చేయాలన్నారు. దళిత బంధులో కమిషన్ తీసుకోవటం లేదని నిరూపిస్తే, నేను రాజకీయ సన్యాసం తీసుకోవటానికి కూడా రెడీ అన్నారు. నూతన సచివాలయం వద్దకు సాధారణ ప్రజలకు కాదు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కూడా ఆంక్షలు అన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి వస్తాయని అనుకుంటున్నాయి, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ కాదు అన్నారు. సూర్యాపేటలో పెద్ద ఎత్తున బిసి గర్జన సభ పెట్టాలని అని యోచిస్తున్నామన్నారు.



మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు

# సామ్రాజ్యవాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధాని మోడీ

- ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్‌పట్నాయక్



ప్రసంగిస్తున్న ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకుడు ప్రొ. ప్రభాత్ పట్నాయక్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 6, ప్రభాతవార్త:** అంతర్జాతీయ సామ్రాజ్య వాదులకు తలొగ్గుతున్న నయా ఫాసిస్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని ప్రముఖ ఆర్థిక, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ అన్నారు. వ్యవసాయాన్ని సరుకుగా మార్చడమే లక్ష్యంగా సామ్రాజ్యవాదులు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ అందుకు అనుగుణంగా మూడు వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరిబండి ఫౌండేషన్, తెలంగాణ రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మారుతున్న సంబంధాలు, వాతావరణం, వ్యవసాయ జాతీయ విధానం-వానాకాలం పంటల సాగుపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అరిబండి లక్ష్మినారాయణ స్మారకోపన్యాసంలో ప్రభాత్ పట్నాయక్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదులు వ్యవసాయ రంగంలోకి చొచ్చుకొస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుపండిస్తున్న పంటల్లో వాణిజ్యం లేదని, మొఘల్ సామ్రాజ్యంలోనూ ఆ పరిస్థితులు లేవని అన్నారు. పెట్టుబడిదారల మార్కెట్‌కకు వ్యవసాయ ఉత్పత్తులను సరుకుగా మార్చేందుకు పెట్టుబడిదారులు అన్నిరకాలుగా ప్రయత్నాలు చేసిందని, అందుకు రైతుల భూములను తమ ఆధీనంలోకి తెచ్చుకోవాలనేది వారి కుట్రగా ఉందన్నారు.

సాగు విస్తీర్ణంతో పాటు ఉత్పాదకత పెరిగింది కానీ, పెట్టుబడిదారి విధానానికి అనుకూలంగా మారలేదని, అందుకనే వ్యవసాయంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమయ్యారని అన్నారు. దేశ ప్రజల అవసరాలు తీర్చుకుంటూనే విదేశాలకు వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి చేసేస్థాయికి చేరుకున్నాయని అన్నారు. ఈ క్రమంలో నయా ఉదారవాద విధానాలు అమల్లోకి వచ్చాయని అన్నారు. భిన్నమైన పద్ధతులతో పేద దేశాలను దోచుకునేందుకు సామ్రాజ్యవాదులు ఉదారవదా విధానాలను ప్రారంభించారని విమర్శించారు. వేతనాలు కత్తిరించడం, వడ్డీరేట్లు పెంచడం, సబ్సిడీలు తగ్గించడం, అంతర్జాతీయ మారకం రేటులో మార్పులు చేయడం వంటి చర్యలకు పాల్పడుతుందన్నారు. అఃలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణణ్ మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తాయని, వ్యవసాయ ఉత్పత్తులకు 50శాతం కలిపి మద్దతు ధర నిర్ణయిస్తామంటూ మోడీ హామీ ఇచ్చారని అన్నారు. వ్యవసాయరంగం సంక్షోభ ఫలితంగా దేశంలో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యవసాయం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్తే వారిచే పెత్తనం అవుతుందన్నారు. వ్యవసాయ రంగ నిపుణులు డాక్టర్ అల్లఫ్ జానయ్య మాట్లాడుతూ ఆహారభద్రత కల్పించడానికి గత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, రైతు సంఘం నేతలు బొంతల చంద్రారెడ్డి, పి.జంగారెడ్డి, అరబండి ఫౌండేషన్ డాక్టర్ అరిబండి మనోహర్, డాక్టర్ అరిబండి అనీల్‌కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ రాజిరెడ్డి, ఎఐకెఎస్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్, టి.సాగర్, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, ప్రొఫెసర్ జలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించండి

## తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 17,282 మంది రేషన్ డీలర్లు చేస్తున్న సమ్మెకు టిజెఎస్ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు తమ న్యాయమైన 22 డిమాండ్ల సాధన కోసం సమ్మెకు దిగారన్నారు. గత కొన్ని నెలలుగా డీలర్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకునిపోయినా పట్టించుకోలేదన్నారు. గత మూడు నెలల నుంచి రేషన్ డీలర్లకు రావాల్సిన కమిన్‌ను ప్రభుత్వం ఇంత వరకు చెల్లించలేదన్నారు.

వీటిని వెంటనే చెల్లించాలన్నారు. గతంలో రేషన్ షాపుల ద్వారా తొమ్మిది రకాల వస్తువులను పంపిణీ చేసేవారని, దీంతో కొంత ఎక్కువగా కమిషన్ వచ్చేదని తెలిపారు. నేడు ఒక బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారని, దీంతో రూ.8000కు మించి కమిషన్ రావడం లేదన్నారు. ఈ వచ్చే అరకొర కమిషన్‌లోనే డీలర్లు హమాలీల ఖర్చు, గోనె సంచుల ఖర్చులు భరించాల్సి వస్తుందన్నారు. ఇకనైనా డీలర్ల న్యాయపరమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

# పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల అరెస్ట్

## మహిళలను సిపిఎం నేతలను బలవంతంగా తీసుకువెళ్లిన పోలీసులు

ప్రభాతవార్త .పాలకొల్లు ఎలమంచిలి : ఎలవంజిలి మండలం చించినాడు చెందిన పెరుగులంక ప్రాంతంలో గత రెండు రోజులుగా హై డ్రామా నడుస్తున్న విషయం తెలిసిందే పాలకొల్లు ఎమ్మెల్యే సిపిఎం నాయకులు కలిసి దళితుల భూములను రక్షించేందుకు లంక భూముల వద్ద ధర్నాకు దిగి అక్కడే రాత్రి కూడా బస చేశారు ఈ వ్యవహారం ముదిరి ముదిరి మంగళవారం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది పోలీసులు పెద్ద ఎత్తున మోహరించి ఆందోళన చేస్తున్న వారిని మహిళలను సిపిఎం నేతలను తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు అత్యంత బలవంతంగా ఈడ్చుకుని వెళ్లినట్లుగా తీసుకువెళ్లి కార్లలో కుక్కి భీమవరం వైపు తీసుకువెళ్లారని తెలుగుదేశం సిపిఎం దళిత నాయకులు ఆరోపించారు నిర్మల అరెస్టుతో నియోజవర్గం ఒక్కసారిగా భగ్గుమంది. వడగల్పులు నిప్పులు చిమ్మినా తెలుగుదేశం సిపిఎం కార్యకర్తలు ఎవరో కూడా అదరక బెదరక ఉద్యమించారు మండలంలో చించి నాడ గ్రామంలో దళితులకు ఇచ్చిన సాగు చేసుకునే భూమిలో వైసిపి నాయకుల అండతో తవ్వకాలు మొదలు పెట్టడంతో ఆ భూముల యజమానులు దళిత సామాజిక వర్గానికి చెందిన భూముల రక్షణ కొరకై పాలకొల్లు శాసనసభ్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ను ఆశ్రయించుగా రామానాయుడు సోమవారం రాత్రి ఆ భూముల వద్ద నిద్రించారు .దీంతో పోలీసులు రామానాయుడు ను బలవంతంగా అరెస్టు చేసి భీమవరం వైపు తీసుకు వెళ్లారు నరసాపురం డిఎస్పి మనోహరా ఆచారి శ్రీనివాస్ కుమార్ పాలకొల్లు పట్టణ ఎస్సై శ్రీనివాస్ తదితరులు అరెస్టు చేశారు.














పోలవరం
పర్యటన
సీఎం చిత్రమాలిక
ప్రభాతవార్త.....
పోలవరం

## ఈనెల 20వ తేదీ నుండి జగన్నాథ స్వామి రథోత్సవములు



ద్వారక తిరుమల,ప్రభాతవార్త: చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన లక్ష్మీపురం శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి వారి ఆలయంలో ఈనెల 20 తేదీ నుంచి 29వ తేదీ వరకు పదోత్సవములు నిర్వహించినట్లు దేవాలయం ఒక ప్రకటనలో తెలిపారు. పది రోజులపాటు జరుగునున్న ఉత్సవాలు లో స్వామివారు దశావతారాలలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. పెళ్లిరోజు ద్వారకాతిరుమల లో రథోత్సవము అలాగే చివరి రోజు తిమ్మాపురం గ్రామంలో రథోత్సవం జరుగుతుందని భక్తులు పాల్గొనాలని కోరారు.

## అణగారినవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



భీమవరం జూన్ 6 ప్రభాతవార్త : అణగారిన వర్గాలకు సముచిత స్థానాన్ని కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజ్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌక్ నందు ఏర్పాటుచేసిన 10 అడుగుల కాంస్య విగ్రహాన్ని మండల చైర్మన్ కోయ్యే మోషేన్ రాజు చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగింది, అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి, స్థానిక శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ యు. రవి ప్రకాష్, తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఆకట్టుకున్న సహస్ర భారత నాట్యం




.అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి మండలం ఈడూరు వరాలవెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ముగింపు సమయంలో వాడపల్లి సహస్ర భరతనాట్య నృత్య కళా ప్రదర్శన తో ప్రత్యేక ఆకర్షణ కనబరిచి అందరి మన్నలను పొందింది. ఈ బాలిక ఇటీవల వారణాసి లో నిర్వహించిన భారత నాట్య ప్రదర్శన ఇచ్చి ప్రశంసలు పొందింది .రాజమహేంద్రవరం లో ప్రదర్శన ఇచ్చి నంది అవార్డు ను పొందింది. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యులు సోదరుని కుమార్తె .బాలికను పలువురు అభినందించారు .



## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి





జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : మండలంలోని మైసన్నగూడెం గ్రామంలో మంగళవారం విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన జరిగింది. ఇదే గ్రామానికి చెందిన నులకాని యుగంధర్ (28) తన కోళ్ళ ఫారానికి కూలింగ్ రావడం లేదని, తాటాకులు పరిచేందుకు రేకుల పైకి ఎక్కగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా షాక్‌కు గురై అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. దీంతో అతని కుటుంబంలో శోకసంద్రంలో మునిగింది.

# డయాఫ్రమ్ వాల్ మరమ్మత్తులు త్వరగా పూర్తిచేయండి

- అధికారులకు సీఎం ఆదేశం
- పోలవరం ప్రాజక్టు సందర్శించిన జగన్
- పునరావాసంపై దృష్టిపెట్టాలని అధికారులకు ఆదేశం







పోలవరం ప్రభాత వార్త 06 :పోలవరం ప్రాజక్టుకు కీలకమైన డయాఫ్రమ్ వాల్ మరమ్మత్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. భారీ వరదల కారణంగా దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ మరమ్మత్తులు పూర్తయితే ప్రధాన డ్యామ్ నిర్మాణం చురుకుగా కొనసాగే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. ఏలూరు జిల్లాలోని పోలవరం భారీ ఇరిగేషన్ ప్రాజక్టును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఉదయం సందర్శించారు. హెలికాప్టర్‌లో ఉదయం 10.30 గంటలకు పోలవరం ప్రాజక్టు స్థలానికి చేరుకున్న ముఖ్యమంత్రి వెంటనే అక్కడి నుండి ప్రాజక్ట్ నిర్మాణ స్థలంలోకి వెళ్ళారు. ప్రాజక్టు స్పిల్‌వే, స్పిల్ ఛానల్, అప్పర్, లోయర్ కాఫర్ డామ్‌లను పరిశీలించారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్‌కు చేపట్టిన మరమ్మత్తు పనులను కూడా ఆయన చూశారు. ప్రాజక్టు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి తిలకించారు. సుదీర్ఘ విరామం తర్వాత ముఖ్యమంత్రి పోలవరం ప్రాజక్టు సందర్శనకు వచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రాజక్టు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని అంగీకరించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఇక్కడ పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతరం ప్రాజక్ట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రాజక్టు నిర్మాణంపై వివిధ అంశాలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టు పూర్తి చేసేలా శ్రమించాలని ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్ని పూర్తిస్థాయిలో రాబట్టుకోవడంతో పాటు వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను కోరారు. డయాఫ్రమ్ వాల్‌పై ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలపై అధికారులు స్పందిస్తూ డిసెంబర్ నాటికి డయాఫ్రమ్ వాల్ మరమ్మత్తులు పూర్తి చేసే విధంగా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని వివరించారు. నిర్వాసిత కుటుంబాల్లో 12658 కుటుంబాలను ఇప్పటికే తరలించామని అధికారులు సీఎంకు తెలిపారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నిర్వాసిత కుటుంబాలకు ఏర్పాటు చేసిన పునరావాస కాలనీల్లో సామాజిక సౌకర్యాలన్ని కల్పించాలన్నారు. కాలనీలు పూర్తి చేస్తూ, మరోవైపు సామాజిక సౌకర్యాలను ఏకకాలంలో ఏర్పాటు చేయాలన్నారు. షెడ్యూల్ ప్రకారం నిర్వాసిత కుటుంబాలను తరలించేందుకు చర్యలుచేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు . పోలవరాన్ని మంచి టూరిస్ట్ స్పాట్‌గా తీర్చిదిద్దాలని సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని అద్భుతమైన టూరిస్ట్ ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు. పోలవరం వద్ద మంచి బ్రిడ్జిని నిర్మించాలన్నారు. పర్యాటకులు ఉండేందుకు మంచి సదుపాయాలతో ఇక్కడ హెటళ్లను ఏర్పాటుకూడా చర్యలు తీసుకోవాలన్నారు. మరిన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుతో మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.









## మొగల్తూరు ఎంపీడీవో గా వంద్రు బాబ్జి రాజు బాధ్యత స్వీకరణ



మొగల్తూరు , జూన్ 6 ప్రభాతవార్త : మొగల్తూరు మండల అభివృద్ధి అధికారి గా తూర్పు గోదావరి జిల్లా నుండి మలికిపురం ఎం పీ డివో ఉంద్రు బాబ్జి రాజు బదిలీ పై మొగల్తూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు ఆయనకు కార్యాలయం సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేశారు

## మలేరియానిర్మూలన పైఅవగాహన సదస్సు....



లింగపాలెం ప్రభాతవార్త జూన్ 6... మలేరియా నిర్మూలన పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కే గోకవరం వైద్యాధికారి డాక్టర్ ఆర్ కృష్ణ కిషోర్ పిలుపునిచ్చారు మంగళవారం మలేరియా మాసో త్సవంలో భాగంగా పిహెచ్సి నుండి ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని దోమలు కుట్టకుండా దోమతెరలు వాడడం నీటి వనరులు ప్రతివారం శుభ్రపరచుకోవడం ద్వారా మలేరియా వ్యాప్తిని అరకొట్టవచ్చు అన్నారు ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు కెమెరాకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు కార్యక్రమంలో డాక్టర్ ఆబిదా ఆరోగ్య విస్తరణ అధికారి ఉ మామహేశ్వరరావు రాణి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు

### చించినాడలో దళితుల అరెస్ట్ తగదు

.తణుకు - ప్రభాత వార్త : చించినాడ దళితుల భూముల్లో జరుగుతున్న మట్టి తవ్వకాలను అడ్డుకున్న వారిని అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. బళ్ళ చిన వీరభద్ర రావు విమర్శించారు. దళితుల భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న సీపీఎం. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించారు. వీరభద్రరావు మాట్లాడుతూ యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో కొన్ని దశాబ్దాలుగా దళితులు పేదలు సాగుచేసుకుంటున్న గోదావరి పెరుగులంక భూముల్లో అధికారులు జగనన్న కాలనీ స్థలాల పూడిక చేయడం కోసం రెండు నెలలకు పైగా జరుగుతున్న మట్టి తవ్వకాలను నిలుపుదల చేయాలని సిపిఎం. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నప్పటికీ అధికారులు ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తూ పోలీసుల బందోబస్తు మధ్య తవ్వకాలు కొనసాగిస్తూ గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని వీరభద్రరావు విమర్శించారు. తమ భూముల్లో మట్టి తవ్వకండి అని రెండు నెలలకు పైగా మండుటెండలో ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి, అధికారులకు పేదలు దళితులు గోషా వినపడకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదల భూముల్లో మట్టి తవ్వకాలను నిలుపుదల చేసి అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను తక్షణం విడుదల చేయాలని వీరభద్రరావు డిమాండ్ చేశారు.

### సిల్ట్ తొలగింపు పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ



నిడదవోలు జూన్ 6 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలో పురపాలక సంఘ సాధారణ నిధులు 20.22 లక్షలతో చేయనున్న సిల్ట్ తొలగింపు పనులను మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజల అవసరాల మేరకు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గణేష్ చౌక్ నుండి గణపతి సెంటర్ వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయని ఆయన అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మురుగునీటిపారుదల క్రమబద్ధీకరించేందుకు సిల్ట్ తొలగింపు పనులు సకాలంలో చురుకుగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి పద్మావతి వైస్ చైర్మన్లు పలువురు కౌన్సిలర్లు ఇంజనీరింగ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పంగిడిగూడెంలో ఉచిత వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం పంగిడిగూడెం గ్రామంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదిన ఉదయం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు సంస్థ వ్యవస్థాపకులు కురెళ్ళ రాంబాబు శర్మ మంగళవారం విలేఖర్లకు తెలిపారు. పంగిడిగూడెంలో నిర్వహించనున్న ఉచిత వైద్య విబిరంలో విజయవాడ కామినేని ఆసుపత్రి సౌజన్యంతో గుండె సంబంధిత వ్యాధులకు, రామచంద్ర, శంకర నేత్రాలయం వారు ఉచిత కంటి వైద్య పరీక్షలు చేస్తారన్నారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందించనున్నట్టు తెలిపారు. ఈసీజీ, ఈసీహెచ్ఓ పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. శిబిరానికివచ్చే రోగులు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, పాత రిపోర్టులు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

## నిడమర్రులో క్యాండిల్ ర్యాలీ



నిడమర్రు, జూన్ 6, ప్రభాతవార్త : ఒడిశా రాష్ట్రం బాలాసూర్ రైలు ప్రమాదంతో మృతి చెందిన వారికి నివాళిగా మండల కేంద్రమైన నిడమర్రులో సోమవారం సాయంత్రం జనసేన ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ బాలాసూర్ రైలు ప్రమాదం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి గోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి గుండుమోగుల రత్తయ్య, పెదనింద్రకొలను పార్టీ అధ్యక్షుడు కోటి శ్రీను, ఉపాధ్యక్షుడు పంజా భీమన్న, సరిపల్లె లక్ష్మణనడు, తోట శ్రీను, పంది రాంబాబు, వంగా రఘు, బాసి, తానేటి జోగేశ్వరరావు, వడ్డి వెంకట్, తోట పవన్, కలికట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కడగళ్ల రమేష్, లింగంపల్లి రాంబాబు, బుద్దాల కట్లయ్య, అయితం ప్రసాద్, పచ్చాకుల వాసు, నిమ్మల దొరబాబు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## డి.గోపవరం వాసులకు మంచినీటి సరఫరా



నిడమర్రు, జూన్ 6, ప్రభాతవార్త : మండలంలోని దేవరగోపవరం గ్రామస్తులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు దృష్టికి గ్రామ నాయకులు తీసుకెళ్ళారు. దీంతో స్పందించిన ఆయన లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ద్వారా మంచినీటి ట్యాంకర్‌ను పంపించి తాగునీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ అధ్యక్షుడు కాకర్ల వెంకటనరేష్, ఉపాధ్యక్షుడు నరాల సాయి, కందులపాటి చందు, కార్యదర్శులు వినుకొండ ప్రసాద్, లంకలపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 21వ రోజు కొనసాగిన మజ్జిగ పంపిణీ



నిడమర్రు, జూన్ 6, ప్రభాతవార్త : జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు చేపట్టిన మొబైల్ వ్యాన్ ద్వారా మజ్జిగ పంపిణీ కార్యక్రమం 21వ రోజు మంగళవారం కొనసాగింది. ఉంగుటూరు మండలం రావులపర్రు గ్రామంలోని ఉపాధి కూలీలకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబి.స్వామి, ప్రసాద్, పైడి రాజేష్, మణికంఠ, చందు, కళ్యాణ్, స్వామి, జనసైనికులు పాల్గొన్నారు.

### నిమ్మల అరెస్టును ఖండించిన తోట సీతారామలక్ష్మి

భీమవరం జూన్ 6 ప్రభాతవార్త :పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో దళితుల భూములలో అక్రమ మట్టి మాఫియా చర్యలను అడ్డుకున్న పాలకొల్లు శాసనసభ్యుడు నిమ్మల రామానాయుడును పోలీసులు అక్రమ అరెస్టు చేయడాన్ని జిల్లా పార్టీ అధ్యక్షురాలు బీమవరం నియోజకవర్గం ఇంచార్జ్ తోట సీతారామలక్ష్మి ఖండించారు. దళితల ఓట్లతో గద్దెనెక్కిన జగన్ దళితుల ఆస్తులను భూములను కబ్జా చేస్తూ దళితుల సంక్షేమ పథకాలను రద్దు చేసి దళితులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. చించినాడా గోదావరి లంక భూములలో వైసిపి అధికార పార్టీ నాయకులు దళితుల భూములను కొట్టేస్తున్నందున దళితులకు రక్షణగా బాధితులతో కమ్యూనిస్టు పార్టీలతో కలిసి ధర్నా చేస్తున్న డాక్టర్ నిమ్మల రామానాయుడును పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడానికి ఖండిస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా దళితులు త్వరలో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె నింపనున్నారని తెలిపారు.

### ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అక్రమ అరెస్టుకు నిరసన



గణపవరం జూన్ 6 ప్రభాతవార్త: పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడును అక్రమంగా మంగళవారం అరెస్టుచేసి పాలకొల్లు నుంచి గణపవరం స్టేషన్ కు తరలింపు జరిగింది గణపవరం పోలీస్ స్టేషనులో రామానాయుడుకు సంగీబావంగా ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు, ఏలూరు జిల్లా తెదేపా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఉండి శాసనసభ్యులు రామరాజు, తణుకు మాజీ ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ స్టేషనులో రామానాయుడుకు సంఘీభావం తెలిపారు. పాలకొల్లులో దళితులు భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు అడ్డుకోవడంతో ఈ అక్రమ అరెస్టు జరిగిందని తెలుగుదేశం నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల వెంకటేశ్వరరావు (స్వామి) జిల్లా మహిళా టిడిపి కార్యదర్శి ఉన్నమట్ల సునీత, టిడిపి గణపవరం మండల పార్టీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు, గణపవరం పట్టణ అధ్యక్షులు కుసంపూడి సురేంద్ర రాజు, కవల కోసం రాంబాబు, కూనసాని నాగేశ్వరరావు, ఉంగుటూరు నియోజకవర్గంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు గణపవరం పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు.

## భక్తులతో కిటకిటలాడిన మద్దిదేవాలయం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి దేవస్థానం మంగళవారం కావడంతో భక్తులతో కిటకిటలాడింది. అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీస్వామివారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలుచేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తర పూజలు, అన్నప్రాసనలు, వాహన పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంట వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణా లక్షా 70వేల 491 రూపాయలు ఆదాయం సమకూరింది. సుమారు 1200మంది భక్తులకు స్వామివారి నిత్యాన్నదాన సత్రంలో అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రం వద్ద పలువురు భక్తులు దాహార్తిని తీర్చుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ధర్మకర్తలు మల్నీడి మోహన్ కృష్ణ (బాబి), దండు వెంకటకృష్ణంరాజు, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు చేయించామని ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షురాలు కీసరి సరితా విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

### మా భవిష్యత్తుకు గారంట్రీ పై టిడిపినియోజకవర్గ నాయకులతో సమీక్షా సమావేశం



లింగపాలెం (చింతలపూడి ) ప్రభాతవార్త జూన్ 5...తలపూడి మండలం ప్రగడవరం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం రేపు జయప్రదం చేయాలని నియోజకవర్గ మాజీ కన్వీనర్ జగ్గవరపు ముత్తారెడ్డి అన్నారు. సభా వేదిక ఏర్పాట్లను చింతలపూడి మండలం పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, లింగపాలెం మండలం అధ్యక్షులు గరిమెళ్ళ చలపతి, మండల ప్రధాన కార్యదర్శి కోంద్రు దేవా, పట్టణ అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు తాల్లూరి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కనుమతరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సుధీర్ రెడ్డి ,శ్రీనివాస రెడ్డి, కొనకళ్ళ వీర్రాజు తదితరులు పాల్గొని పర్యవేక్షించారు..

### ఏపీని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం... ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం జూన్ 6 ప్రభాతవార్త :ఏపీని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యం గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన మూడు లక్షల చెక్కును లబ్ధిదారుడు బొర్రా రామచంద్ర రావు కుమారుడు వాసు కు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆనాడు ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. నేడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఆరోగ్యశ్రీ పేరిట ఈ పథకాన్ని కొనసాగిస్తూ దాదాపుగా 3 వేలకు పైచిలుకు వ్యాధులకు ఉచిత వైద్యాన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో పేదలకు అందిస్తున్నారని అన్నారు. అంతేకాకుండా ఈ పథకాన్ని మన రాష్ట్రం తో పాటుగా ఇతర రాష్ట్రాల్లో ఎంపిక చేసిన కార్పొరేట్ హాస్పిటల్లో కూడా ఈ పథకం అమలయ్యే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో లేని వ్యాధులకు సైతం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదుకుని వైద్యం చేయిస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పేదలకు పూర్తిస్థాయిలో ఉచితంగా కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందని అన్నారు. అదే మాదిరిగా భీమవరం నియోజకవర్గంలోని ప్రజలతో పాటుగా జిల్లాలోని ప్రజలకు కూడా వైద్యపరంగా మరింత మేలు చేసేందుకు 100 పడకల ఆసుపత్రిని కూడా భీమవరంలో నిర్మించడం జరుగుతుందని అన్నారు.

## ఉపాధి కూలీలు ఓ ఆర్ ఎస్ పై అవగాహన కలిగి ఉండాలి



గణపవరం జూన్ 6 ప్రభాతవార్త: గణపవరం మండలం సిహెచ్ అగ్రహారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కూలీలకు ఓ ఆర్ ఎస్ పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సహాయకుడు నామాలరాజు మాట్లాడుతూ వడ దెబ్బ, కలుషితమైన నీరు త్రాగడం వల్ల శరీరంలోనీ నీటి శాతం తగ్గి ప్రాణాపాయం కలిగే అవకాశం ఎక్కువగా ఉంటుందనీ తెలిపారు. ప్రతిఒక్కరూ ఓ ఆర్ ఎస్ పై అవగాహన కలిగి వుండాలనీ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చుక్కా అప్పారావు, ఏ ఎన్ ఎం ఏసమ్మ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనూకాలమ్మ వారిని దర్శించుకున్న జబర్దస్త్ అప్పారావు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో శ్రీసిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రంలో నటించడానికి జబర్దస్త్ ఫేమ్ అప్పారావు వచ్చారని చిత్ర దర్శకుడు ప్రసాదరాజు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం అమ్మవారి దర్శించుకున్నారు. తొలుత ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణతో కూడిన ఆలయ కమిటి సభ్యులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారిని అప్పారావు, లెక్చరర్ మద్రి వెంకటేశ్వరరావు, అనన్య చిత్ర దర్శక యూనిట్ దర్శించుకున్నారు. జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ ప్రస్తుతం 22 సినిమాల్లో న టిస్తూ బిజీగా ఉన్నానని చెప్పారు. అమ్మగన్నయమ్మ జగజ్జననీ శాంభవి, పిలిస్తే పలికే తల్లి నూకాలమ్మ అని పేర్కొన్నారు. అమ్మవారి శక్తి అపారమని, అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని పేర్కొన్నారు. ఆలయ కమిటి సభ్యులు ఆలయ మర్యాదలతో వేదాశీర్వచనాలతో అమ్మవారి చిత్రపటాన్నిచ్చి దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అమ్మవారి అనుగ్రహంతో అనన్య చిత్రం ఘన విజయం సాధించి, శత దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## విజయదుర్గమ్మ వారి ఆలయంలో చండీహోమం




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీవిజయదుర్గమ్మ వారి ఆలయంలో మూలా నక్షత్రం సందర్భంగా మూడవ చండీహోమం నిర్వహించామని ఆలయ కమిటి అధ్యక్షుడు మారిశెట్టి రాధాకృష్ణ మంగళవారం తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు సుదర్శనం వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంకు చెందిన వేద పండితులు గూడూరి సత్యకిరణ్, శ్రీనివాస్ చండీ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ చండీ హోమంలో కమిటి సభ్యులు గుడివెట్ల యుగంధర్,మారిశశ్రీట్టి అంజన్‌కుమార్, సూరిబాబు దంపతులు ఉభయదారులుగా వ్యవహరించారు. అనంతరం వారిని ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాడా రామ్మోహన్‌రావు, సహాయ కార్యదర్శి రామిశెట్టి శ్రీనివాస్, యర్రం ఉదయకుమార్, జల్లేపల్లి శివకృష్ణ, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌ను కలిసిన సాయిబాలపద్మ




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** పోలవరం ప్రాజెక్టు సందర్శనకు మంగళవారం వచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాక రీజియన్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాలపద్మ మంగళశారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఆమెను ఆప్యాయంగా పలకకరించారు. సీఎం జగన్‌ను కలిసిన వారిలో జంగారెడ్డిగూడెం జెడ్పీటీసీ పోల్నాటిబాబ్జీ, మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి), పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.

## సంచార జాతులకోసం ప్రత్యేకడ్రైవ్



భీమవరం: జూన్ 6 ప్రభాతవార్త :సంచార జాతులు, యానాదుల సంక్షేమం కొరకు ఈ సంవత్సరం ప్రత్యేక డ్రైవ్ ను చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి పి.ప్రశాంతి సంచార జాతుల స్థితిగతులపై రాష్ట్ర సంచారజాతుల చైర్మన్ పెంద్ర వీరన్న, ఇతర అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సంచార జాతులు, యానాదుల సంక్షేమం కొరకు ప్రత్యేక డ్రైవ్ లను ఏర్పాటు చేసి, వారికి విద్య, వైద్యం, వసతి సౌకర్యాల కొరకు కృషి చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో సుమారు 36 ప్రాంతాల్లో వివిధ కులాల సంచార జాతులు, యానాది కులస్తులు ఉన్నారని తెలిపారు. వీరి పిల్లలు విద్యకు దూరమై బడి బయట ఉండడం, లేదా ఏదో ఒక పనిలో ఉండడం జరుగుతుంది అన్నారు. ఇటువంటి పరిస్థితి నుండి సంచార జాతుల కుటుంబాలను జాగృతం చేయడం కొరకు విద్య, వైద్యం, రెవెన్యూ, పోలీస్, కార్మిక శాఖ అధికారులతో టీంలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీరి కొరకు ప్రతినెల క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గర్భిణీ స్త్రీలు, పెద్దలు, పిల్లలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. తాడేపల్లిగూడెం డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న యానాదులను ఇప్పటికే గుర్తించి వారి జీవనశైలిలో మార్పు తీసుకొచ్చేందుకు పలు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వీరి కొరకు ప్రత్యేక మెడికల్, ఆధార్ నమోదుకు క్యాంప్ లను నిర్వహించి వైద్య పరీక్షలు చేయడంతో పాటు, ఆధార్, రేషన్ కార్డుల జారీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. బడి బయట ఉన్న పిల్లలను పాఠశాలల్లో, చేర్పించడం కాని, వసతి గృహాల్లో చేర్పించడం గాని జరుగుతుందన్నారు. బాలికలను కెజిబిఎస్ లో, బాలురను బిసి, ఎస్టి వసతి గృహాల్లో చేర్పించాలన్నారు. జిల్లాలో ప్రధానంగా నరసాపురం మండలం సీతారాంపురంలో యానాదులు, పాలకొల్లు మండలం లంకలకోడేరులో మందుల, యానాదుల కులస్తులు, పాలకొల్లు పట్టణంలో బుడబుక్కలు, వీరవాసరంలో గంగిరెద్దులు, యానాదులు, రాయకుదురులో మందుల, మండపాకలో బుడబుక్కల, తణుకు పట్టణం ఫ్లైఓవర్ పక్కన రాజన్న రాజన్నలు, అత్తిలి గ్రామంలో గంగిరెద్దులు, యానాదులు, మందుల, తాడేపల్లిగూడెంలో దొమ్మర, ఫ్లైఓవర్ సమీపంలో యానాదులు, పెంటపాడు మండలం పత్తిపాడులో మందుల, ఆకవీడులో చెంచుల కులస్తులు ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంతాలు కాకుండా జిల్లాలోని మిగతా ప్రాంతాల్లో కూడా సంచార జాతులు ఉన్నారన్నారు. త్వరలో వీరందరినీ గుర్తించి వీరి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాల కార్మికుల నిర్మూలనకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, తనిఖీలలో ఎవరైనా బాలురు దొరికితే తప్పనిసరిగా వసతి గృహాల్లోనే చేర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంచార జాతుల చైర్మన్ పెంద్ర వీరన్న, డీఈవో ఆర్.వెంకటరమణ, ఎస్.ఎస్.ఎ పిఓ శ్యాంసుందర్, డిఎం%అ%హెచ్వో డి.మహేశ్వరావు పాల్గొన్నారు.

## నేడు కామవరపుకోటలో గడప గడపకు మన ప్రభుత్వం



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : కామవరపు కోటలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ప్రప్రథమంగా ఎమ్మెల్యే ఎలీజా లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 50వ రోజు కార్యక్రమం చింతలపూడిలో నిర్వహించారు. తిరిగి 100వ రోజు కార్యక్రమాన్ని ధర్మాజీగూడెంలో ఆయన నిర్వహించారు. బుధవారం 150వ రోజు కార్యక్రమాన్ని కామవరపుకోటలో ఎమ్మెల్యే ఎలీజా నిర్వహించనున్నారు. అదే విధ:గా త్వరలోనే 200వ రోజు కార్యక్రమాన్ని జంగారెడ్డిగూడెంలో నిర్వహించాలని వైసీపీ కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు. బుధవారంకామవరపుకోటలో జరగనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, రీజనల్ కోఆర్డినేటర్లు మిథున్‌రెడ్డి, సుభాష్ చంద్రబోసులతో పాటు ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్‌లు పాల్గొంటారని ప్రభాతవార్తకు తెలిసింది. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటున్నారు.

## మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని 2024....



లింగపాలెం ప్రభాతవార్త జూన్ 6... ఓడించాలి చంద్ర రాజేశ్వరరావు గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని కేంద్రంలో ఉన్న మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఓడించాలని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య పిలుపునిచ్చారు చంద్ర రాజేశ్వరరావు 109వ జయంతి స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు అధ్యక్షతన అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా గురవయ్య మాట్లాడుతూ చంద్ర రాజేశ్వర రావు భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించారని చల్లపల్లి భూ పోరాటాన్ని నడిపి వేలాది ఎకరాలు పేదలకు దక్కడం లో ఆయన పోరాట స్ఫూర్తి మరువలేని ఆయన సొంత భూమిని కూడా పేదలకు పంచిన ఘనత ఆయనదే అన్నారు విద్యార్థి సంఘంలో నుంచే ఆయన ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మించడంలో దిట్ట అన్నారు ఉత్తరప్రదేశ్ లోని హిందూ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసిస్తూ ఆ విశ్వవిద్యాలయంలో ఉన్న మతోన్మాద ఆర్ఎస్ఎస్ పై ఆలు పెరగని పోరాటం చేసిన వ్యక్తి రాజేశ్వరావు అన్నారు వన సంరక్షణ సమితులు ఏర్పడ్డాయి అంటే ఆయన జాతీయ కార్యదర్శిగా ఉండి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డీఎఫ్ఓ ఆఫీసుని ముట్టడించి నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న సందర్భంలో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ దీనిపై నివేదిక ఇవ్వాలని కోరిన సందర్భంగా ఆరోజు ఆ పోరాట ఫలితంగానే మన సంరక్షణ సమితులు ఏర్పడ్డాయని చింతలపూడి ప్రాంతంలో కూడా ప్రత్యక్షంగా భూపోరాటంలో పాల్గొన్న వ్యక్తి చంద్ర రాజేశ్వరరావు అన్నారు విజయవాడ మహానగరంలో రౌడీ మూకలతో అలజడులు జరుగుతున్న సందర్భంలో విజయవాడ నగరంలో ఉన్న యువతను సమీకరించి వారికి జన సేవాదళ్ శిక్షణ ఇచ్చి విజయవాడ మహానగరంలో చంద్ర రాజేశ్వరరావు ముందుండి రౌడీ మూకలను విజయవాడ నుంచి తరిమికొట్టిన చరిత్ర ఉందన్నారు ఈరోజు దేశంలో ఉన్న మతోన్మాద శక్తులు అన్ని రంగాల్లో ఉన్న మేధావులను కవులను కళాకారులను దళితులను ముస్లింల పై అనేక రకాల మైన దాడులకు పాల్పడుతుందన్నారు చంద్ర రాజేశ్వర రావు ఉద్యమ స్ఫూర్తి తో ఈ మతోన్మాద శక్తులపై పోరాడాలని పిలుపునిచ్చారు ముందుగా ఆయన చిత్రపటానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోడ వజ్రం పూలమాలతో నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పుల్లూరు సోమశేఖర్ ఆచార్యులు మండల కమిటీ సభ్యులు దంతా కృష్ణ మం లాజరు ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి తొర్లపాటి రాజు మెంతిని జోత్స్న మింటిని సౌజన్య తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే నిమ్మల, సిపిఎం నేతలు అరెస్టు

# భగ్గుమన్న టీడీపీ, సిపిఎం నేతలు

నరసాపురం ....(ప్రభాతవార్త) యలమంచిలి మండలం చించినాడలో దళితులకు అండగా నిలచిన పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, సిపిఎం నేతలు అరెస్టుపై టీడీపీ, సిపిఎం శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా నిరసనలకు దిగారు. అందులో భాగంగా నరసాపురం అంబేద్కర్ సెంటర్లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్ చార్జ్ పొత్తూరి రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో రావణ రాజ్యం రాజ్యమేలుతోందని విమర్శించారు. జగన్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు చరమగీతం పాడనున్నారన్నారు. టీడీపీ సీనియర్ నేత కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నెన్నడూ లేని విధంగా నిర్బంధాలు పెరిగాయన్నారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలు క్షమించరన్నారు. సీపీఎం నాయకుడు ముచ్చెర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ... దళితులకు భూములిచ్చి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వ పెద్దలు... వారి భూములు కైంకర్యం చేయడం శోచనీయం అన్నారు. ఆ దళితులకు అండగా నిలచిన పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడుని అరెస్టు చేసి ప్రభుత్వం మరో తప్పు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాలూరి బాబ్జీ, టీడీపీ నేతలు పొన్నాల నాగబాబు, కొల్లు పెద్దిరాజు, తిరుమాని శశిదేవి, పెమ్మాడి శ్రీదేవి, జక్కం శ్రీమన్నారాయణ, ముత్యం, తమ్మా భాస్కర్, సందాల భాస్కర్, సిపిఎం నేతలు తెలగంశెట్టి సత్యనారాయణ, పొగాకు నారాయణ రావు, పొన్నాడ రాము, బూడిద జోగేశ్వరరావు, రామలింగం, బోడకుంగ అప్పారావు, పున్నాని అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలు జరిపించిన మానవత్వ ఖాకీలు...





లింగపాలెం చింతలపూడి ప్రభాతవార్త జూన్ 6..గ్రామంలో హతురాలి అంత్యక్రియలకు నిరాకరించిన స్థానికులు... అన్ని తామై దగ్గరుండి సొంత ఖర్చులతో ఖననం చేయించిన చింతలపూడి పోలీసులు అక్రమ సంబంధం హత్యకు కారణం.కేస్ దర్యాప్తు చేస్తున్న సీఐ మల్లేశ్వరరావు వివరాల్లోకి వెళితే ఒరిస్సా రాష్ట్రం మల్కాన్గిరి జిల్లా ఎం.వి 90 గ్రామం. నకు చెందిన అర్చన ముఖర్జీ కు సుమారు 15 సంవత్సరముల క్రితం శుభ్రత్ ముఖర్జీతో పెళ్లి జరిగింది. వీరికి ఒక అమ్మాయి ఒక అబ్బాయి సంతానం. మృతురాలు తన సొంత మరిది సుశాంత్ ముఖర్జీ తో వివాహేతర సంబంధం పెట్టుకొని సుమారు సంవత్సరం క్రితం వారి గ్రామం నుండి వెళ్లిపోయి, ఆరు నెలల క్రితం చింతలపూడి మండలం సీతానగరం గ్రామం వచ్చి, వైఎస్ఆర్ కాలనీలో ఒక ఇల్లు అద్దెకి తీసుకుని ఉంటున్నారు. సుశాంత్ ముఖర్జీ పామాయిల్ ఫ్యాక్టరీలో రోజువారి కూలీగా పనిచేస్తుండగా మృతురాలు ఇంటిదగ్గర టైలరింగ్ చేయుచున్నది. ఇలా ఉండగా ఈనెల మూడో తారీఖున మధ్యాహ్నం సుమారు రెండు గంటలకు సుశాంత్ ముఖర్జీ భద్రాచలం వెళుతున్నట్టుగా బయట వాళ్లకు చెప్పి వెళ్లిపోయాడు. సాయంత్రం చీకటి పడినప్పటికీ కూడా వాళ్ళ ఇంటిలో లైట్ వెలగకపోవడంతో ఎదురింటి లక్ష్మి అనే ఆవిడ వెళ్లి చూడగా మృతురాలు బాత్రూంలో చనిపోయి పడి ఉన్నది. ఈ విషయం అందరికీ తెలిసిన తర్వాత శుభ్రత ముఖర్జీకి ఫోన్ చేయగా తాను భద్రాచలంలో ఉన్నానని బయలుదేరి వస్తున్నాను అని చెప్పి కొంత సమయం తర్వాత స్విచ్ ఆఫ్ చేసుకోవడం జరిగింది. అతను ఎంతకీ రాకపోవడంతో గ్రామ విఆర్ఓ గారు నాలుగో తారీఖున పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, మర్డర్ కేసుగా చింతలపూడి పోలీస్ స్టేషన్లో నమోదు చేయడం జరిగింది. మృతురాలి శవమును మరియు ఇంటిని పరిశీలించగా, మృతురాలి మెడకు చీర చుట్టి బలంగా లాగడం ద్వారా చంపినట్టుగా కనబడుచున్నది. చంపడానికి వాడిన చీర కూడా ఇంట్లో దొరికింది. కానీ మృతురాలి పూర్తి వివరములు తెలియక పోవడం వల్ల అలాగే ముద్దాయి అయిన సుశాంత్ ముఖర్జీ ఎక్కడ ఉన్నది తెలియకపోవడం వల్ల మృతురాలి కాల్ డేటా ఆధారంగా ఆమె స్వగ్రామం తెలుసుకొని అక్కడికి చింతలపూడి ఎస్సై గారు వెళ్లి వారికి జరిగిన సంగతి వివరించి చెప్పగా వారు శవమును గ్రామమునకు తీసుకొచ్చుకొనుటకు నిరాకరించినారు. అందువల్ల మృతురాలి అసలు భర్త మరియు సొంత అన్నను చింతలపూడి తీసుకుని వచ్చి వారికి శవాన్ని చూపించి గుర్తింపు అయిన తర్వాత పోస్టుమార్టం నిర్వహించి,మంగళవారం పోలీసులు సిఐ ఎం వి ఎస్ మల్లేశ్వరరావు,ఎస్సై డి.హరికృష్ణ లు చింతలపూడి పట్టణంలోని స్మశాన వాటికలో అంతిమ సంస్కారాలు నిర్వహించడం జరిగింది.సీఐ మల్లేశ్వరరావు మాట్లాడుతూ అనైతిక మరియు వివాహేతర సంబంధాల వల్ల తీవ్రమైన పరిణామాలు జరుగుతాయి అనడానికి ఇది మరొక మంచి ఉదాహరణ అని అన్నారు.కేస్ నమోదు చేసినట్లు, పరారీలో ఉన్న ముద్దాయి సుశాంత్ ముఖర్జీ కోసం గాలిస్తున్నా మని. ఆయన తెలిపారు. ఖాకీలకు సైతం గొప్ప మనసు ఉంటుంది అని చింతలపూడి పోలీస్ లు మరోసారి చాటారని పలువురు అభినందించారు

## కొయ్యలగూడెం ఈఓపిఆర్డిగా సతీష్ బాధ్యతల స్వీకరణ



కొయ్యలగూడెం, జూన్-06, ప్రభాతవార్త: కొయ్యలగూడెం మండల పంచాయితీ విస్తరణ అధికారిగా జి సతీష్ మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన కొవ్వూరు ఈవో పి ఆర్ డి గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కొయ్యలగూడెం మండల పరిషత్ అధ్యక్షులు గంజ మాల రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు.

## సీఎం జగన్ ను కలిసిన గంజి మాల దేవి



కొయ్యలగూడెం, జూన్-06, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు లో సీఎం జగన్ ను ఏపీ ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మాల దేవి ఆమె భర్త ఎంపీపీ రామారావు మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారానికి సీఎం జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు వారు తెలిపారు. పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో అభివృద్ధికి కృషి చేస్తానని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు.

## పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి ధోరణిని నిరసిస్తూ వార్డ్ సభ్యులు బాయ్ కట్



పెనుమంట్ర, జూన్-06, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో పంచాయితీ వార్డు సభ్యుల బాయ్ కాట్ చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వార్డు సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం ఇంచార్జ్ గ్రామ పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్య ధోరణికిమాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు శ్రీ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు సోమవారం నెగ్గిపూడి గ్రామం ఇందిరమ్మ కాలనీ సమస్యల పరిష్కారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడానికి విచ్చేసిన సమయంలో వార్డు సభ్యులకు కనీస సమాచారం పంచాయతీ ఇవ్వలేదని అన్నారు. దీంతో తమంత బాయ్ కట్ చేసి నిరసన వ్యక్తం చేసినట్టు తెలిపారు. మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆదేశాల మేరకు మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ కర్రీ వెంకట నారాయణ రెడ్డి రోడ్ల పరిశీలనకు వచ్చినప్పుడు సైతం వార్డు సభ్యులకు సమాచారం లేకపోవడం దారుణమని వార్డు సభ్యులు వాపోయారు. ప్రైవేటుగా నియమించుకున్న గ్రామపంచాయతీ సిబ్బందికి నెలకి వేలాది రూపాయలు చెల్లిస్తూ వ్యక్తిగత అవసరాలకు గ్రామపంచాయతీ కార్యదర్శి తదితరులు వాడుకోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అనధికారం లే- అవుట్లలో భారీగా నిర్మాణాలు సాగుతున్న, పంచాయతీకి నష్టం కలిగించే పనులు చేపడుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శి పంచాయతీ సిబ్బంది ఉదాసీనంగా వ్యవహరించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్య అధికారులు ఎవరైనా వచ్చినప్పుడు పంచాయతీ వార్డు సభ్యులకు తెలియ పరచకుండా బయట వ్యక్తులతో కార్యక్రమాలు నిర్వహించి ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు కొంతమంది వార్డు సభ్యులు వ్యతిరేకంగా ఉన్నారని ఆరోపించారు. సాధారణ సమావేశపు అజెండా తయారు చేసేటప్పుడు గ్రామపంచాయతీ వార్డు సభ్యుల నుండి ఎటువంటి సమాచారం కోరకపోవడం పట్ల, తదితర ఏకపక్షం నిర్ణయాల పట్ల నిరసన వ్యక్తం వ్యక్తం చేస్తున్నట్లు వార్డు సభ్యులు తెలిపారు.

## రెండు ఉప్పు నీటి బోర్లు సీజ్



వీరవాసరం, ప్రభాతవార్త, జూన్ 6: అనుమతులు లేకుండా ఆక్వా సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఫిషరీస్ ఏడి ఎల్ ఎల్ ఎన్ రాజు అన్నారు. మండలంలోని కొణితివాడ గ్రామానికి చెందిన గొట్టుముక్కల సీతామహాలక్ష్మి ఉప్పునీటి బోరుల వలన సరిహద్దు పంటలు నష్టపోతున్నాయని జిల్లా కలెక్టర్ కు అందిన ఫిర్యాదు మేరకు మంగళవారం అధికారులు బోర్లను పరిశీలించారు. అనధికారికంగా రెండు బోర్లు కలిగి ఉండటం ను ధ్రువీకరించి వెంటనే వాటిని తొలగించి సీజ్ చేశారు . అనధికారికంగా బోర్లను కలిగి ఉండి వరి పంట సాగుకు నష్టం కలిగిస్తూ ఆక్వా సాగు చేసే వారిపై కఠిన చర్యలు తప్ప వన్నారు. మండల తాసిల్దార్ ఎం సుందర్ రాజు, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి జి శ్రీనివాస్, ఇరిగేషన్ ఎఈ సత్యనారాయణ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నైతిక విలువలతో కూడిన విద్య నేర్చుకోవాలి

అత్తిలి - ప్రభాత వార్త : విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ఉపాధ్యాయుడు డేవిడ్ రాజు కోరారు. వేసవి శిక్షణలో భాగంగా అత్తిలి శాఖా గ్రంధాలయంలో పుస్తక పఠనం న నీతి కథలు చెప్పటంపై శిక్షణ ఇచ్చారు .ప్రతిరోజూ గ్రంథాలయానికి వెళ్లి బాల సాహిత్యం చదవాలని కోరారు .గ్రంథాలయాలు విజ్ఞాన ఘనులని రిసోర్స్ పర్సన్ జి .బాలకృష్ణ అన్నారు .గ్రంథాలయధికారి డి .కృష్ణారావు , దానకృష్ణారావు దానకృష్ణారావు ఎం .శ్రీదేవి బి .పావని , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 266వ రోజుకు చేరిన అన్న కాంటీన్

అత్తిలి - ప్రభాత వార్త : అత్తిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన అన్న కాంటీన్ 266వ రోజుకు చేరింది .అత్తిలి కి చెందిన షేక్ ఏడుకొండలు పెళ్లి రోజు సందర్భంగా అన్నదానం జరిపారు .మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , పోలిశెట్టి రంగారావు , పోలిశెట్టి చంటి , కేతా సత్యనారాయణ , చేకూరి రవి , వర్రి శ్రీను ,బోడపాటి సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు .

## డాక్టర్ కేఎల్ రావు సాంకేతక పరంగా భారతదేశానికి చేసిన సేవలు ఎనలేనివి



భీమవరం జూన్ 6 ప్రభాతవార్త :ప్రముఖ సివిల్ ఇంజనీర్ డాక్టర్ కేఎల్ రావు సాంకేతక పరంగా భారతదేశానికి సేవలు సేవలు మరిచిపోలేమని, పద్మభూషణ్ గా ఖ్యాతి పొందిన కేఎల్ రావు సాంకేతిక రంగానికే ఆణిముత్యమని డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంజన్ కుమార్ అన్నారు. కళాశాల గ్రంథాలయంలో డాక్టర్ కే ఎల్ రావు జయంతి కార్యక్రమాన్ని శ్రీవిజ్ఞానవేదిక అధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థి ఇంజనీరింగ్ విద్యార్థులు ఇటువంటి మేధావులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ మన నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కు కే ఎల్ రావు ఎనలేని సేవలు అందించారని, కృష్ణ జిల్లాలో జన్మించిన కేఎల్ రావు సాంకేతిక రంగంలో పెనుమార్పులు తీసుకుని వచ్చారని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వర్మ, లైబ్రేరియన్ కే శిరీషలు సాంకేతిక పరంగా భారతదేశంలో డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య, డాక్టర్ కేఎల్ రావు గుర్తుకు వస్తారని అన్నారు. లయన్స్ క్లబ్ కార్యదర్శి నరహరిశెట్టి కృష్ణ, ఎండి సరోజినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదైన ఉపాధ్యాయుల భర్తీ జరుగుతుందా?

### - ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు అగచాట్లు



చాట్రాయి, జూన్6, ప్రభాతవార్త : వెనుకబడిన చాట్రాయి మండలంలో ఉపాధ్యాయుల కొరత పట్టిపీడిస్తోంది. గత ఏడాది సుమారు 60 మంది ఉపాధ్యాయులు లేకుండానే పాఠశాలలు నడిచాయి. రాబోయే విద్యా సంవత్సరానికి అయినా ఉపాధ్యాయుల కొరత తీరుస్తారా లేదా అనేది తల్లిదండ్రులకు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ పాఠశాలకు పంపించాలంటూ ప్రచారం చేయటమే గాని ఉపాధ్యాయులను నియమించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని పలువురు విమర్శిస్తున్నారు. చాట్రాయి మండలంలో మొత్తం 180 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం 118 ఉపాధ్యాయులతోనే కాలక్షేపం చేస్తున్నారు. చాట్రాయి మండలంలో పది పాఠశాలలో అసలు ఉపాధ్యాయులు లేకుండా మూతపడగా మరో 25 పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడుతో నడుస్తున్నాయి. ఈ పాఠశాలలో ఉపాధ్యాయుడు సెలవు పెడితే ఆరోజు ఆ పాఠశాల సెలవే. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తుంటే విద్యార్థులను ఏ విధంగా చేర్పించాలని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. జూలై నెలకైనా ఉపాధ్యాయులను భర్తీ చేస్తే విద్యార్థులకు మేలు జరుగుతుందని పలువురు తెలియజేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధ్యాయులు భర్తీకి సన్నాహాలు ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

## నిమ్మలకు టీడీపీ నేతల సంఘీభావం

అత్తిలి - ప్రభాత వార్త :పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో దళితుల భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలకు వ్యతిరేకంగా, పేదలకు అండగా ప్రభుత్వ వైఖరికి నిరసనగా పోరాడుతున్న పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు ను అరెస్ట్ చేసి గణపవరం పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ విషయం తెలుసుకున్న హౌ తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ గణపవరం స్టేషన్ కి వెళ్లి ఆయనకు సంఘీభావం తెలిపారు. గణపవరం పోలీస్ స్టేషన్ లో నిమ్మల రామానాయుడు అక్రమ నిర్బంధం,సంఘీభావం ,అత్తిలి మండల టిడిపి నాయకులు.అనాల ఆదినారాయణ , కొరిపల్లి ప్రసాద్ , పూతినీడి శ్రీనివాస్ ,కోరిపల్లి హరి ,ఛుక్కా సాయిబాబా తదితరులు సంఘీభావం తెలిపారు

## స్లూయిజ్ లకు మరమ్మతులు చేపట్టండి...

### ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం జూన్ 6 ప్రభాతవార్త : నియోజకవర్గ పరిధిలో ఉన్న స్లూయిజ్ లను పరిశీలించి వాటికి మరమ్మత్తులు అవసరమైతే వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు స్థానిక కాపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా పెదగరువు వద్ద ఉన్న స్లూయిజ్ ను, శృంగ వృక్షం వద్ద ఉన్న స్లూయిజ్ లకు వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఈ కే శ్రీనివాస్, ఏఈ వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## జగనన్న భూ సర్వే డ్రోన్ ప్రారంభం



పోడూరు, జూన్ 06, ప్రభాత వార్త: మండలంలోని ఉన్న గ్రామాల లో జగనన్న భూ సర్వే (ఏరియల్ సర్వే) నిర్వహించారు. మంగళవారం పెనుమదం గ్రామం లో జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు, మండల తాసిల్దార్ ఆర్. వి కృష్ణారావు ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు మాట్లాడుతూ జగనన్న భూ రీ సర్వే ద్వారా రైతులు ఎదుర్కుంటున్నా సరిహద్దుల సమస్యల పరిస్కారం కావడం జరుగుతుందని తెలిపారు.రెవిన్యూ వ్యవస్థలోనే ఎప్పుడు లేని విధంగా కొత్త ఒరవడిని సృష్టించి ప్రతిరైతు సమస్య తీర్చడమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం అహర్నిశలు కృషి చేస్తున్నా ఏకైక నాయకులు సీఎం జగన్ అని స్పష్టం చేశారు.ఇటువంటి భూ రీసర్వే ల ద్వారా ప్రధాన సమస్యలు పరిస్కారం ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రెండు రోజుల లో సర్వే పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తానేటి బాబురావు సొసైటీ అధ్యక్షులు కొర్రపాటి వీరాస్వామి, ఉప సర్పంచ్ పీతాని చిన్నా ,డిప్యూటీ తహసీల్దార్ డి.రాజేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె. రాంబాబు, నర్సాపురం డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ కృష్ణ కిషోర్, వీఆర్వోలు మెహర్ బాబా, శ్రీనివాసవర్మ, మండల సర్వేయర్లు కె.సత్యనారాయణ మూర్తి, చిరంజీవి,మారుతీ,గ్రామ వైస్సార్సీపీ అధ్యక్షులు ఏసు,వార్డ్ మెంబర్లు,నాయకులు,డ్రోన్ టీమ్,తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు ఆంజనేయులు



పెనుమంట్ర, జూన్- 6 ప్రభాతవార్త: క్రమశిక్షణకు, మంచి వ్యక్తిత్వానికి మారుపేరు కుసుమ ఆంజనేయులు అని వక్తలు కొనియాడారు .మండలంలోని నెగ్గిపూడి శివారు వనంపల్లి గ్రామంలో కుసుమ ఆంజనేయులు స్మారక సమావేశము యస్సీసి నాయకులు గుత్తుల సాల్మన్ దొర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో దళితులు ఉన్నత స్థానంలో నిలవాలని, ఆశయాలను తూచా తప్పకుండా పాటించడం ద్వారా మెరుగైన జీవన విధానం సాధించవచ్చునే తపన కలిగిన వారన్నారు. ఆంజనేయులు చిరునవ్వే చిరునామాగా, వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరిని గౌరవిస్తూ తెల్లటి వస్త్రధారణతో సైకిల్ తొక్కడం ద్వారా పర్యావరణ కాలుష్యం అరికట్ట వచ్చుని నమ్మి ఎనభైరెండు సంవత్సరాల వయసు వరకు ఆచరిస్తూ కన్నుమూయడం తీరనిలోటని అన్నారు. ముందుగా కుసుమ ఆంజనేయులు చిత్రపటాన్ని స్థానిక దళిత నాయకులు ఉన్నమట్ల మునిబాబు, కాదెం సింహాచలం, మాజీ సర్పంచ్ వసంతాడ నాగేశ్వరరావు, సోదగిరి నాగేశ్వరరావు తదితరులు ఆవిష్కరించగా, కుమారుడు ఆదర్శ ఫౌండేషన్, కమలరత్నం మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కుసుమ భోగరాజు, వనురత్నం, రమాదేవి, శ్రీదేవి, కుటుంబసభ్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దైవసేవకులు విశ్వాసరావు, వై.డేవిడ్,కొడమంచిలి ఇమ్మానుయేల్, సూరంపూడి సుధీర్, బిషప్ తానేటి ఏసురత్నం, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ కదలి వెంకటేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ : కలెక్టర్ వెంకటేష్



**ప్రభాతవార్త-ఏలూరు :** జల్ జీవన్ మిషన్ పథకం కింద జిల్లాలోని ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే 83 శాతం లక్ష్యసాధన పూర్తి చేసి రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచామని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి విని మహాజన్ కు తెలిపారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలుపై కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి విని మహాజన్ తో కలిసి సిఎస్ కెఎస్. జవహర్ రెడ్డి మంగళవారం సాయంత్రం రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం కింద 2024 నాటికి రాష్ట్రంలోని ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ అందించాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రాన్ని బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి, కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి విని మహాజన్ లకు జిల్లా కలెక్టర్ తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పథకం అమలులో ఏలూరు జిల్లా 83 శాతం లక్ష్యసాధనలో రెండవ స్థానంలో నిలిచిందన్నారు. అదేవిధంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా రూపొందించడంలో కూడా 96 శాతం లక్ష్య సాధనలో ఏలూరు జిల్లా రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిందన్నారు. కేంద్ర జల్ శక్తీ మంత్రిత్వ శాఖకు చెందిన జాయింట్ సెక్రటరీ జితేంద్ర శ్రీవాస్తవ ఆధ్వర్యంలోని పరిశీలన బృందం జిల్లాలో పర్యటించి పలు గ్రామాలలో జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ కార్యక్రమాల అమలును పరిశీలించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.రవికుమార్, డిఆర్డిఏ పీడీ విజయరాజు, డ్వామా పీడీ రాము, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ, డిపీఓ విజయలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

## పాలకోడేరు లో మొక్కలు నాటుతున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు





పాలకోడేరు: ప్రభాత వార్త : పాలకోడేరు వాకర్స్ అసోసియేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ నడకతోనే ఆరోగ్యం అనే సందేశాన్ని ఇస్తూ వాకర్స్ అసోసియేషన్ ద్వారా మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని డిఎన్ఆర్ కళాశాల ప్రొఫెసర్ గాదిరాజు కృష్ణంరాజు అన్నారు మండల కేంద్రమైన పాలకోడేరు లోని గో స్త్రీ నది గట్టును ఉన్న మహాలక్ష్మి హేచరీస్ వద్ద మంగళవారం పాలకోడేరు వాకర్స్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు భీమవరం వాకర్ సభ్యులు ఆరోగ్యమే మహాభాగ్యం అనే కార్యక్రమం పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ నాయకులు కృష్ణంరాజు గుంటూరు రామరాజు, సుబ్బారెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఇబ్బందితో బాధపడుతున్నారన్నారు ఈ అనారోగ్య లక్షణాల నుంచి విముక్తి పొందాలంటే పచ్చని చెట్ల మధ్య ప్రకృతి గాలిని ఆస్వాదిస్తూ నడక నడవడం ద్వారానే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు ఇలా ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉదయం సాయంత్రం నడక ద్వారా నవ్వుతూ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని ఉద్దేశంతోనే వాకర్స్ అసోసియేషన్ నీ ఏర్పాటు చేశామన్నారు ఈ సందర్భంగా గోసరి నది గట్టున మొక్కలు నాటారు ఇంటర్నేషనల్ వాకర్ అసోసియేషన్ అధ్యక్షులైన సుబ్బారెడ్డిని సభ్యులు సత్కరించారు ఈ కార్యక్రమంలో ఓలేటి శ్రీనివాస్ కార్మూరు సత్యనారాయణ బి శ్రీనివాస్ పల్లి వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

## ఒక కుటుంబాన్ని వీధి పాలు చేసిన సర్పంచ్ అరెస్ట్

ఒక కుటుంబాన్ని వీధిపాలు చేసిన కేసులో సోమవరం గ్రామ సర్పంచ్ శోభన్ బాబును మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. చాట్రాయి మండలం సోమవరం గ్రామంలో ఒక పంచాయతీ విషయంలో జరిగిన సంఘటనలో కలవల శ్రీనివాసరావును అతి దారుణంగా కొట్టి అవమానించడంతో అతను పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. కలవల శీను మృతికి కారకులైన 12 మందిపై బాధితురాలు శీను భార్య పుష్పవతి ఫిర్యాదు చేయడంతో ముందుగా తొమ్మిది మందిని అరెస్ట్ చేయగా మంగళవారం సర్పంచ్ శోభనబాబు మరియు తిరునగరి రామాంజనేయులు ను అరెస్ట్ చేసినట్లు నూజివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ అంకబాబు చెప్పారు. అయితే ఈ కేసులో మరో నిందితుడు సర్పంచ్ కుమారుడు ఉండగా అతన్ని ఇంకా అరెస్ట్ చేయలేదు. ప్రతి గ్రామంలో పెద్దల సమక్షంలో పంచాయతీలు జరుగుతూ ఉంటాయి కానీ ఇంత పైసాచికంగా ఎక్కడ పంచాయతీ జరిగిన దాఖలాలు లేవు. రాచరిక రాజ్యంలో కూడా ఈ విధంగా దాడి చేసి వ్యక్తిని అవమానించడంతోపాటు దారుణంగా కొట్టిన సంఘటనలు ఇటీవల కాలంలో చూసిన దాఖలాలు లేవు. కానీ సర్పంచి శోభన్ బాబు మాత్రం తన అధికార బలంతో ఎవరినైనా కొట్టచ్చుని ఆలోచన చేసినట్టు తెలుస్తోంది. తమ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి గ్రామంలో ఎవరు అడ్డం తిరిగిన వైశాచికంగా వేధించవచ్చని భావించినట్టు తెలుస్తోంది. పంచాయతీలో జరిగిన సంఘటనతో అవమానాన్ని భరించలేక శీను మృతిచెందగా నేడు ఆ కుటుంబం వీధిని పడింది. భర్తను కోల్పోయి భార్య, తండ్రిని కోల్పోయి పిల్లలు అరణ్య రోదన చేస్తుంటే చూపరులను సైతం కంటతడి పెట్టిస్తోంది. గ్రామ సర్పంచిగా ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యతగల పదవిలో ఉండి ఈ విధంగా దాడి చేస్తున్న చూస్తూ ఊరుకోవడం పై పలు విమర్శలు వినవస్తున్నాయి.

**కుమారుని తప్పించేందుకు ప్రయత్నాలు!**

ఈ కేసు నుంచి సర్పంచ్ కుమారుడు ఉప్పాల జస్వంత్ ను తప్పించేందుకు పైరవీలు మొదలయ్యాయి. అధికార పార్టీ నాయకులతో తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఉన్నత చదువులు కోసం విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా చదువుకున్న జస్వంత్ కూడా రౌడీ వలె ప్రవర్తించి కలవల శీనును కాలుతో కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్తున్నారు. ఉన్నత చదువులకు ఆటంకం కలుగుతుందని ఉద్దేశంతో జస్వంత్ పేరు తప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలుస్తోంది. అతన్ని కూడా అరెస్ట్ చేయకుండా ఉంటే ఊరుకోబోమని బాధితురాలు పుష్పవతి హెచ్చరిక చేస్తున్నారు.